ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం | కార్తీ వాలకీ మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం, 28 నవంబర్ 2026 | Saturday 28 November 2026 | హైదరాబాద్

సంపుటి: 28 సంచిక: 216 | Vol.No 28 Issue No .216 | Hyderabad

పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

www.visionandhra.in



డీలిమిటేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- లోక్‌సభ సీట్లు 50 శాతం పెంపు,
- 2051 వరకు రాష్ట్రాల వాటా యథాతథం!
- మహిళా రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమం

11

- నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లు, దక్షిణాదికి భరోసా!



బాల్యానికి పెళ్లి బంధం వద్దు..

బాలికల భవిష్యత్తుకు విద్యే బంగారు బాట!

- నవంబర్ 27 - అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవం...
- బాల్య వివాహం అంటే బాలిక ఆరోగ్యంతో ఆడుకోవడమే...
- ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీమతి శ్రీ వాణి హెచ్చరిక...



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

బాల్య వివాహాల నిర్మూలనపై సమాజంలో అవగాహన కల్పించడం, బాలికల హక్కులను పరిరక్షించడం, ప్రతి చిన్నారికి విద్యతో కూడిన ఉజ్వల భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీమతి శ్రీవాణి బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యంపై పడే తీవ్ర ప్రభావాల గురించి వివరించారు. బాల్య వివాహం అనేది కేవలం సామాజిక సమస్య మాత్రమే కాదని, అది ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య అని, బాలికల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని ఆమె స్పష్టం చేశారు.

11

60 కొత్త సీట్లు..

తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఆట!

సిట్టింగ్‌లకు టెన్షన్, ఆశావహులకు బంపర్ ఛాన్స్!

తెలంగాణలో అసెంబ్లీ 179కి, లోక్‌సభ 25కి

దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి రావడంతో తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్‌తో ముడిపడిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఈ బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో, తెలంగాణలో సీట్లు ఎంత పెరుగుతాయి, ఏ జిల్లాలో ఎన్ని సీట్లు వస్తాయి, ఎవరికి అవకాశం వస్తుంది అనే దానిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ప్రస్తుత నియోజకవర్గాల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదన అమలైతే తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, లోక్‌సభ స్థానాలు 17 నుంచి 25కి పెరిగే అవకాశం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. అంటే అసెంబ్లీలో 60 కొత్త స్థానాలు, లోక్‌సభలో 8 కొత్త స్థానాలు వస్తాయి. ఇది తెలంగాణ రాజకీయాల్లో దశాబ్దాలుగా ఉన్న సమీకరణాలను పూర్తిగా మార్చేస్తుంది. కేవలం నియోజకవర్గాల సరిహద్దులు మాత్రమే కాదు, పార్టీల లోపలి వర్గాలు, నాయకుల భవిష్యత్తు, టికెట్ల లెక్కలు అన్నీ మారిపోతాయి.

డీలిమిటేషన్‌తో పార్టీల్లో కొత్త వర్గాలు, కొత్త నాయకులకు బంపర్ అవకాశం!

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌లలోనే 90 సీట్లు

టికెట్ ఆశిస్తున్న నేతల్లో ఉత్సాహం, సిట్టింగ్‌లలో టెన్షన్!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

పార్టీలో ఉన్న నాయకులకు, వర్గాలు ఏర్పడే నాయకులకు బంపర్ అవకాశం

ఈ డీలిమిటేషన్ వల్ల అత్యంత లాభపడేది ఎవరంటే, ఇప్పటివరకు టికెట్ కోసం ఎదురుచూస్తున్న రెండో శ్రేణి నాయకులే అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రతి పార్టీలోనూ ప్రతి నియోజకవర్గంలోనూ ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే ఉంటే, ఆయన వెనుక ఇద్దరు, ముగ్గురు బలమైన ఆశావహులు ఉంటారు. వారు ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తూ, టికెట్ కోసం ఎదురుచూస్తూ ఉంటారు. కానీ

11

ఆయిల్ పామ్ రైతుల ఆశలు

నేడు భేటీ పైనే

- మంత్రి తుమ్మలతో కీలక సమావేశం, 17 జిల్లాల రైతుల చూపు హైదరాబాద్ వైపు!
- ఓఈఆర్ పారదర్శకత, 80:20 ఫార్ములా, నారాయణపేట జోన్, ఏపీ నుంచి అక్రమ గెలలు
- సమావేశంలో తేలనున్న కీలక అంశాలు

11

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 28, విజన్ ఆంధ్ర:

తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు 17 జిల్లాలకు విస్తరించిన నేపథ్యంలో, నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో జరగనున్న కీలక సమావేశంపై సాగుదారులు





వాళ్లు ఇచ్చిన 420 హామీలపై ప్రశ్నించొద్దా?

హోటల్‌లో దాడిపై మన్నె క్రిశాంక్, దానోజు శ్రవణ్ ఫైర్!

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని గుర్తు చేస్తే దాడి చేస్తారా?

రాజ్యసభ ఎంపీ, ఎంపీ తమ్ముడు, యూత్ కాంగ్రెస్ నాయకుల దాడిపై ప్రశ్నలు

11



ఎస్సై ప్రిలిమ్స్‌కు పకడ్బందీ బందోబస్తు!

10,653 మంది అభ్యర్థులు, 25 కేంద్రాలు - సెక్షన్ 163 అమలు

నవంబర్ 29, ఆదివారం ఉదయం 10 గంటలకు పరీక్ష

ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ! మొబైల్, స్మార్ట్ వాచ్ తెస్తే సీజ్!

11



తమ్ముడూ వంశీకృష్ణ..

ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి

ఎంపీకి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కౌంటర్!

ప్రోటోకాల్ పాటించలేదని వీడియోలు, లేఖలు కరెక్ట్ కాదు

శ్రీధర్ బాబు గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఎలా?

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

కాంగ్రెస్ పార్టీలో మరోసారి అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తమ్ముడూ వంశీకృష్ణ.. ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి, అంతే కానీ ప్రోటోకాల్ పాటించలేదని వీడియోలు రిలీజ్ చేసి, లేఖలు రాయడం కరెక్ట్ కాదని మంత్రి స్పష్టం చేశారు. మనకు కష్టకాలంలో అదుకున్న శ్రీధర్ బాబు గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

ఇటీవల పెద్దపల్లి జిల్లాలో జరిగిన పలు కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించలేదని ఎంపీ వంశీకృష్ణ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తనకు సమాచారం ఇవ్వకుండా, తనను పిలవకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, తనను అవమానిస్తున్నారని ఆయన వీడియోల ద్వారా, లేఖల ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబుపై కూడా ఆయన పరోక్షంగా విమర్శలు చేసినట్టు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు. పార్టీలో సమస్య ఉంటే ఇంట్లోనే మాట్లాడుకోవాలని, బయటకు వెళ్లి బహిరంగంగా విమర్శలు చేసుకోవడం వల్ల పార్టీకే నష్టమని ఆయన హితవు పలికారు.

నాలాంటి దళిత నాయకులు ఈరోజు ఈ స్థానంలో ఉన్నారంటే దానికి శ్రీధర్ బాబే కారణమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్

02

కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు కాదు,

తెలంగాణ రైతుల జీవనాడి!

- ప్రాణహిత నీళ్లు ఉండీ రైతుల పొలాలు ఎండబెట్టిన కాంగ్రెస్ సర్కార్
- 90 సీట్ల భ్రమలో ముఖ్యమంత్రి
- ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

కాళేశ్వరం ప్రాజెక్టు ఉండగా ఈ ప్రాంతానికి కరువు రాదని తాను ఎప్పుడో చెప్పానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను బోనులో నిలబెట్టే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగాన్ని బోనులో నిలబెట్టాడని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎండాకాలంలో కూడా నీళ్లు లేకపోతే ప్రాణహిత నుంచి నీళ్లు ఎత్తిపోసుకోవచ్చని తెలిసి కూడా రేవంత్ సర్కార్ రైతులకు నీళ్లు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. రాజకీయ కక్ష సాధింపు కోసం ఒక ప్రాజెక్టును నిర్వీర్యం చేసి, లక్షలాది మంది రైతుల జీవితాలతో ఆడుకున్నారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణ మొత్తం సస్యశ్యామలం అవుతుందని, రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తుందని తాను ముందే చెప్పానని ఈటల గుర్తు చేశారు. కాళేశ్వరం అంటే కేవలం మూడు బ్యారేజీలు మాత్రమే కాదని, అది తెలంగాణ రైతుల జీవనాడి అని, వేలాది చెరువులు, కుంటలు, భూగర్భ జలాలను నింపే

02



ఖాకీలో మెరిసిన బంగారు పతకాలు!

అహ్మదాబాద్‌లో తెలంగాణ మహిళా డీఎస్పీల విజయభేరి

ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్‌లో నేహా పురోహిత్‌కు 3 పతకాలు, లతీఫా ఆశాకు 2 పతకాలు

అకాడమీలో ఘన సన్మానం

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

ఖాకీ యూనిఫాం వేసుకుంటే క్రమశిక్షణ, ధైర్యం మాత్రమే కాదు, క్రీడల్లోనూ సత్తా చాటగలమని నిరూపించారు తెలంగాణ పోలీస్ అకాడమీ ట్రైనీ డీఎస్పీలు. ఆల్ ఇండియా పోలీస్

02

తెలంగాణలో కుప్పకూలిన

రియల్ ఎస్టేట్!

హెచ్ఎండీఏ వేలానికి బిడ్డర్లే లేరు!

మూసాపేట, కోకాపేట నియోపోలీస్ భూములకు ఒక్క బిడ్ కూడా రాలేదు

ఎకరాకు రూ.99 కోట్లు, రూ.120 కోట్లు అంటే ఎవరు కొంటారు?

02



కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు కాదు, తెలంగాణ రైతుల జీవనాడి!



మహా ప్రాజెక్టు అని ఆయన వివరించారు. కానీ రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనే ఆలోచనతో కాళేశ్వరాన్ని నిర్వీర్యం చేయడం వల్ల నష్టపోయింది కేసీఆర్ కాదు, తెలంగాణ రైతులే అని ఆయన అన్నారు. ప్రాజెక్టును సరిగ్గా నడిపి ఉంటే, ఈ రోజు రైతులు నీళ్ల కోసం అల్లాడాల్సిన పరిస్థితి వచ్చేది కాదని ఆయన స్పష్టం చేశారు. పంటలు ఎండిపోయి, రైతులు అప్పుల పాలై, ఆత్మహత్యల వైపు వెళ్తున్న పరిస్థితికి ప్రభుత్వమే కారణమని ఆయన అన్నారు. ఎండాకాలంలో కూడా నీళ్లు లేకపోతే ప్రాణహిత నుంచి నీళ్లు ఎత్తిపోసుకోవచ్చని తెలిసి కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని ఈటల ఆరోపించారు. రైతులు పంటలు ఎండిపోతుంటే, బోర్లు అడుగంటుతుంటే, ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చుందని ఆయన విమర్శించారు. రైతులకు నీళ్లు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించిందని ఆయన అన్నారు. కాళేశ్వరం మీద బురద చల్లడానికే సమయం వెచ్చించారే తప్ప, రైతుల పొలాలకు నీళ్లు ఇవ్వడానికి చిత్తశుద్ధి చూపలేదని ఆయన అన్నారు. కమిషన్లు, విచారణల పేరుతో కాలం గడిపారే తప్ప, క్షేత్రస్థాయిలో రైతును ఆదుకునే చర్యలు తీసుకోలేదని ఆయన మండిపడ్డారు. నాకు 90 సీట్లు వస్తాయి, కోటి ఓట్లు వస్తాయని రేవంత్ రెడ్డి భ్రమల్లో బతుకుతున్నాడని ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు అందరూ కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు నెరవేర్చలేదని, రుణమాఫీ పూర్తి కాలేదని, ఉద్యోగాలు రాలేదని, రైతు భరోసా సరిగా అందడం లేదని ప్రజలు గ్రామ గ్రామానా చెబుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 90 సీట్లు అనడం కేవలం భ్రమ మాత్రమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకో 15 ఏండ్లు అధికారంలోకి రాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అంటున్నారని ఈటల సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వంపై నమ్మకం పోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. కార్యకర్తలకు పనులు కావడం లేదని, నాయకులకు గౌరవం దక్కడం లేదని, ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి లేదని కాంగ్రెస్ శ్రేణులే వాపోతున్నారని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బీజేపీ వైపు చూస్తున్నారని ఈటల అన్నారు. రైతులకు నీళ్లు, యువతకు ఉద్యోగాలు, ప్రజలకు న్యాయం చేయగలిగేది బీజేపీ మాత్రమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాళేశ్వరాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి, రైతుల పొలాలకు నీళ్లు అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు తమ పోరాటం ఆగదని ఈటల హెచ్చరించారు.

తెలంగాణలో కుప్పకూలిన రియల్ ఎస్టేట్!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

ఒకప్పుడు హైదరాబాద్ అంటేనే రియల్ ఎస్టేట్‌కు స్వర్ణయుగం. ప్లాట్ కొంటే చాలు, రేటు రెట్టింపు అవుతుందనే నమ్మకంతో జనం ఎగబడేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలినట్టుగా కనిపిస్తోంది. దీనికి తాజా నిదర్శనమే హెచ్ఎండీఏ నిర్వహించిన భూముల ఈ-వేలం. కోట్లు పెట్టి కొనడానికి ఒక్క బిడ్డర్ కూడా ముందుకు రాకపోవడం రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో నెలకొన్న మాంద్యానికి అద్దం పడుతోంది.

మూసాపేట ట్రక్ పార్క్, కోకాపేట నియోపోలీస్ లేఅవుట్‌లోని భూములను వేలం వేయడానికి హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ఈ-ఆక్షన్ నిర్వహించింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించిన ఈ భూములకు ఇన్వెస్టర్లు, రియల్టర్లు పోటీ పడతారని అధికారులు భావించారు. కానీ వేలం ముగిసే సమయానికి ఒక్క బిడ్ కూడా దాఖలు కాలేదు. ఇది హెచ్ఎండీఏకే కాదు, మొత్తం రియల్ ఎస్టేట్ రంగానికే పెద్ద షాక్‌గా మారింది.

ఏ భూములు వేలానికి పెట్టారు?

మూసాపేటలో 3.15 ఎకరాల భూమి, కోకాపేట నియోపోలీస్ లేఅవుట్‌లో 4.59 ఎకరాల భూమిని వేలానికి పెట్టారు. ఈ రెండు ప్రాంతాలు హైదరాబాద్‌లో అత్యంత డిమాండ్ ఉన్న ప్రాంతాలుగా పేరు పొందాయి. ముఖ్యంగా కోకాపేట నియోపోలీస్ అంటేనే లగ్జరీ, హై-ఎండ్ ప్రాజెక్టులకు కేరాఫ్ అడ్రస్. గతంలో ఇక్కడ జరిగిన వేలాల్లో ఎకరాకు రూ.100 కోట్లకు పైగా ధర పలికింది. అలాంటి చోట ఇప్పుడు బిడ్డర్లు రాకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

అమాంతం పెంచిన కనీస ధరే కారణమా?

హెచ్ఎండీఏ ఈసారి కనీస ధరను భారీగా నిర్ణయించింది. మూసాపేట భూములకు ఎకరాకు కనీస ధర రూ.99 కోట్లు, కోకాపేట నియోపోలీస్ లేఅవుట్ భూములకు ఎకరాకు కనీస ధర రూ.120 కోట్లుగా నిర్ణయించింది. అంటే కోకాపేటలో 4.59 ఎకరాలు కొనాలంటే కనీసం రూ.550 కోట్లకు పైగా చెల్లించాలి. మూసాపేటలో 3.15 ఎకరాలకు రూ.311 కోట్లకు పైగా అవుతుంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో ఇంత భారీ మొత్తం పెట్టి భూములు కొని, ప్రాజెక్టులు కట్టి, అమ్మడం సాధ్యం కాదని బిల్డర్లు భావిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో వేలాది ఫ్లాట్లు అమ్ముడుపోకుండా మిగిలిపోయాయి. కొత్త ప్రాజెక్టులు మొదలుపెడితే కొనేవారు ఉంటారా అనే అనుమానం రియల్టర్లలో ఉంది. అందుకే వేలానికి దూరంగా ఉన్నారని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

హైదరాబాద్‌లో ఎందుకు మందగమనం?

గత రెండేళ్లుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో మందగమనం కనిపిస్తోంది. దీనికి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మొదటిది విపరీతంగా పెరిగిన ధరలు. సామాన్య మధ్యతరగతి ప్రజలకు హైదరాబాద్‌లో ఇల్లు కొనడం కలగానే మిగిలిపోయింది. రెండోది హైడ్రా కూల్చివేతలు, లేఅవుట్ అనుమతుల్లో జాప్యం, కొత్త నిబంధనలతో ఇన్వెస్టర్లలో భయం పెరిగింది. మూడోది బ్యాంకు వడ్డీ రేట్లు పెరగడం, ఐటీ ఉద్యోగాల్లో కోతలు, వేతనాలు పెరగకపోవడం వల్ల కొనుగోలు శక్తి



తగ్గింది. అంతేకాదు, పెద్ద పెద్ద సంస్థలు కూడా ఇప్పుడు భూములు కొనడానికి వెనకడుగు వేస్తున్నాయి. గతంలో ఒక వేలం అంటే రోజుల ముందు నుంచే హడావుడి ఉండేది. ఇప్పుడు ఈ-వేలం ప్రకటించినా స్పందన లేకపోవడం మార్కెట్ ఎంతగా చల్లబడిందో చెబుతోంది.

ప్రభుత్వానికి పెద్ద దెబ్బ

హెచ్ఎండీఏ వేలం ద్వారా వచ్చే ఆదాయంపై ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకుంది. అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కోసం ఈ డబ్బును వాడాలని భావించింది. కానీ ఒక్క బిడ్ కూడా రాకపోవడంతో ఆ ఆశలు అడియాశలయ్యాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో వేలాలకు కనీస ధరను తగ్గించక తప్పదని అధికారులు భావిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగం అంటే కేవలం బిల్డర్లకు మాత్రమే కాదు. దానిపై ఆధారపడి లక్షల మంది కార్మికులు, సిమెంట్, స్టీల్, ఇతర పరిశ్రమలు ఉన్నాయి. మార్కెట్ చల్లబడితే ఆ ప్రభావం అందరిపైనా పడుతుంది. అందుకే ప్రభుత్వం వెంటనే మార్కెట్‌ను గాడిలో పెట్టే చర్యలు తీసుకోవాలని బిల్డర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ముందు ముందు ఏం జరుగుతుంది?

హెచ్ఎండీఏ మళ్లీ వేలం నిర్వహిస్తే కనీస ధర తగ్గిస్తుందా? లేక ఇదే ధరకు మళ్లీ ప్రయత్నిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ధరలు స్థిరంగా, వాస్తవికంగా ఉంటేనే కొనుగోలుదారులు ముందుకు వస్తారు. అత్యాశతో ధరలు పెంచితే ఇలాంటి ఫలితాలే వస్తాయని వారు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా, మూసాపేట, కోకాపేట వేలానికి బిడ్డర్లు రాకపోవడం తెలంగాణ రియల్ ఎస్టేట్‌లో వచ్చిన పెద్ద మార్పుకు సంకేతం. ధరలు ఆకాశాన్ని తాకితే కొనేవారు లేరని మార్కెట్ మరోసారి స్పష్టం చేసింది.

ఖాకీలో మెరిసిన బంగారు పతకాలు!

బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026లో తెలంగాణకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు పతకాల పంట పండించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసు బలగాల నుంచి వచ్చిన అత్యుత్తమ క్రీడాకారుల మధ్య జరిగిన ఈ పోటీల్లో తెలంగాణ అమ్మాయిలు తమ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారు. నవంబర్ 19 నుంచి 24 వరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ ఛాంపియన్‌షిప్ జరిగింది. గెజిటెడ్ అధికారుల విభాగంలో తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ డీఎస్పీలు నేహా పురోహిత్, లతీఫా ఆశా పాల్గొన్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ పట్టుదల, వేగం, వ్యూహంతో ఆడి ఫైనల్ వరకు దూసుకెళ్లారు. చివరికి ఇద్దరూ కలిసి మహిళల డబుల్స్‌లో స్వర్ణ పతకం సాధించి తెలంగాణ పతాకాన్ని దేశవ్యాప్తంగా రెపరెపలాడించారు.

నేహా పురోహిత్ - మూడు పతకాలతో స్టార్

ఈ ఛాంపియన్‌షిప్‌లో అత్యంత ప్రతిభ కనబరిచింది నేహా పురోహిత్. మహిళల డబుల్స్‌లో స్వర్ణ పతకం, మిక్స్‌డ్ డబుల్స్‌లో రజత పతకం, మహిళల సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించి మొత్తం మూడు పతకాలు తన ఖాతాలో వేసుకున్నారు. సింగిల్స్‌లో ఒంటరిగా, డబుల్స్‌లో జట్టుగా, మిక్స్‌డ్ డబుల్స్‌లో సమన్వయంతో ఆడి తన బహుముఖ ప్రతిభను చాటారు. శిక్షణలో ఉన్న సమయంలోనే ఇంత పెద్ద స్థాయి పోటీల్లో మూడు పతకాలు సాధించడం అంటే మామూలు విషయం కాదని అకాడమీ అధికారులు ప్రశంసించారు.

లతీఫా ఆశా - డబుల్స్‌లో బంగారం, సింగిల్స్‌లో కాంస్యం

లతీఫా ఆశా కూడా ఏమాత్రం తగ్గలేదు. మహిళల డబుల్స్‌లో నేహాతో కలిసి స్వర్ణ పతకం సాధించడంతో పాటు, మహిళల సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించారు. కోర్టులో ఆమె చూపిన చురుకుదనం, స్మాష్‌లు, డిఫెన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇద్దరు కలిసి ఆడిన డబుల్స్ ఫైనల్‌లో ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా గెలుపును సొంతం చేసుకున్నారు.

అకాడమీ డైరెక్టర్ అభినందన

అహ్మదాబాద్ నుంచి పతకాలతో తిరిగి వచ్చిన ఈ ఇద్దరు అధికారులను తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీమతి అభిలాష బిస్ట్, ఐపీఎస్ ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు పోలీసు అధికారుల్లో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా కేవలం చట్టాలు, నేర పరిశోధన మాత్రమే కాదు, శారీరక, మానసిక దృఢత్వం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, యువతకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు ఉద్యోగం అంటే ఒత్తిడి, సవాళ్లు ఎక్కువ. అలాంటి వృత్తిలో క్రీడలు మానసిక ప్రశాంతతను ఇస్తాయని, ఫిట్‌నెస్‌ను కాపాడుతాయని అభిలాష బిస్ట్ అన్నారు. నేహా, లతీఫాలు తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణమని, వారిని చూసి మిగిలిన ట్రైనీలు కూడా క్రీడల వైపు ఆకర్షితులు కావాలని ఆకాంక్షించారు.

సన్మాన కార్యక్రమంలో...

ఈ సన్మాన కార్యక్రమంలో అకాడమీ అకడమిక్ కన్సల్టెంట్, రిటైర్డ్ అదనపు ఎస్పీ జి. వెంకటరావు, ఎస్పీ (అడ్మిన్) కె.ఆర్.కె. ప్రసాద్ పాల్గొన్నారు. వారు కూడా విజేతలను అభినందిస్తూ, అకాడమీలో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. ట్రైనీ అధికారులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా అకాడమీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

మహిళా అధికారులకు స్ఫూర్తి

ఒకప్పుడు పోలీసు శాఖ అంటే పురుషులదే అనే భావన ఉండేది. ఇప్పుడు మహిళా అధికారులు అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తున్నారు. నేహా, లతీఫాల విజయం తెలంగాణలో పోలీసు ఉద్యోగానికి సిద్ధమవుతున్న వేలాది మంది యువతులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. శిక్షణలో ఉండగానే జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తుంది. మొత్తంగా, అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ పోలీస్ అకాడమీ పేరు మరోసారి మారుమోగింది. ఐదు పతకాలతో తిరిగి వచ్చిన ఈ ఇద్దరు మహిళా డీఎస్పీలు ఇకపై ఫీల్డ్‌లోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తారని అందరూ ఆశిస్తున్నారు.

తమ్ముడూ వంశీకృష్ణ.. ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి

గుర్తు చేశారు. శ్రీధర్ బాబు ఎంతో మందికి రాజకీయ జీవితాన్ని ఇచ్చారని, కష్టకాలంలో అందరినీ ఆదుకున్న నాయకుడని ఆయన కొనియాడారు. అలాంటి నాయకుడి గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదని, అది పార్టీ సంస్కృతి కాదని ఆయన అన్నారు. శ్రీధర్ బాబు మంథని నుంచి ఎన్నో సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారని, ఆయన అనుభవం, సేవలను గుర్తించాలని మంత్రి అన్నారు.

మేము అందరం కష్టపడి తమ్ముడు వంశీకృష్ణను పెద్దపల్లి నుండి ఎంపీగా గెలిపించామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో వంశీకృష్ణ గెలుపు కోసం పార్టీ శ్రేణులు, నాయకులు అందరూ కలిసి పనిచేశారని, గ్రామ గ్రామాన తిరిగి ప్రచారం చేశారని ఆయన గుర్తు చేశారు. శ్రీధర్ బాబు, తాను సహా అందరూ కష్టపడితేనే ఆయన ఎంపీ అయ్యారని ఆయన అన్నారు. ఈరోజు అతనే మా మీద తిరగబడితే ఎలా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గెలిపించిన వారినే విమర్శించడం సరికాదని, కృతజ్ఞతతో ఉండాలని ఆయన హితవు పలికారు.

పెద్దపల్లి జిల్లా రాజకీయాల్లో ఈ వివాదం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే పలు జిల్లాల్లో నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయని చెబుతున్న సమయంలో, పెద్దపల్లిలో కూడా ఇదే పరిస్థితి రావడం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు ఎంపీ వంశీకృష్ణ తనకు ప్రోటోకాల్ దక్కడం లేదని, తన నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో తనను పిలవడం లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం ఎంపీకి అన్ని విషయాలు తెలుస్తూనే ఉన్నాయని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల సమాచారం అందకపోవచ్చని, దానిని పెద్ద వివాదంగా చేయకూడదని అంటున్నారు.

ప్రోటోకాల్ అంశం తెలంగాణ రాజకీయాల్లో ఎప్పుడూ చర్చనీయాంశమే. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి, జిల్లా పరిషత్ చైర్మన్, స్థానిక నాయకుల మధ్య ప్రోటోకాల్ విషయంలో తరచూ గొడవలు జరుగుతూ ఉంటాయి. అధికారిక కార్యక్రమాల్లో ఎవరి పేరు ముందు ఉండాలి, ఎవరిని వేదికపైకి పిలవాలి, ఎవరికి ఆహ్వానం పంపాలి అనే అంశాలపై విభేదాలు వస్తుంటాయి. అయితే వాటిని అధికారులతో, పార్టీ పెద్దలతో మాట్లాడి పరిష్కరించుకోవాలని, మీడియా ముందు మాట్లాడి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయకూడదని సీనియర్ నాయకులు చెబుతున్నారు.

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అందరినీ కలుపుకుని పోయే పార్టీ అని, దళిత, బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసే పార్టీ అని అన్నారు. తన లాంటి దళిత నాయకులను ఈ స్థాయికి తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ, శ్రీధర్ బాబు లాంటి నాయకులేనని ఆయన అన్నారు. అందుకే పార్టీలో అందరూ ఐక్యంగా ఉండాలని, చిన్న చిన్న విభేదాలను పక్కన పెట్టి ప్రజా సేవపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ప్రజలు తమకు అధికారం ఇచ్చింది గొడవలు పడటానికి కాదు, అభివృద్ధి చేయడానికి అని ఆయన గుర్తు చేశారు.

వంశీకృష్ణకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని, ఆయనకు ఏ సమస్య ఉన్నా తన దగ్గరకు వచ్చి చెబితే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. తమ్ముడిగా భావించే వంశీకృష్ణతో తనకు ఎలాంటి విభేదాలు లేవని, ఆయన అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధి కోసం ఎంపీ, మంత్రి, ఎమ్మెల్యేలు అందరూ కలిసి పనిచేస్తేనే ఫలితం ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులు, కొత్త ప్రాజెక్టులు, ఉద్యోగ అవకాశాలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

ఈ వివాదంపై పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలని రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పెద్దపల్లి వివాదం పెద్దది కాకుండా ముందే సర్దుబాటు చేయాలని పార్టీ పెద్దలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరువురిని కూర్చోబెట్టి మాట్లాడించే ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. మొత్తంగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలు పెద్దపల్లి రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

గెజిట్ నెం. 176/2026 నాగర్‌కర్నూల్ బుధవారం తేదీ: 04.11.2026.

నెం. జి2/767/2026

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం – VII

(డిక్లరేషన్) రూడీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా **తెల్కపల్లి** మండలంలోని **పెద్దూర్** గ్రామము వద్ద **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్** నిర్మాణ నిమిత్తము **పెద్దూర్** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ. **4.21** గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్** నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి** నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు **4.21** గుం|| భూమి **అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: పెద్దూర్ మండలం: తెల్కపల్లి జిల్లా: నాగర్‌కర్నూల్

క్ర.సం.	సర్వే నెం./ ఎస్.డి. నెం.	పట్టా/ ఖాసా ఇ.టి.సి.,	భూవర్గీకరణ మెట్ట / తరి	భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు / ఎ. గుంటలు	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఎప్పిన హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు				చెట్లు		నిర్మాణములు	
						ఉ	ద	తూ	ప	చెట్ల పేర్లు	చెట్ల సంఖ్య	వర్గము	విస్తీర్ణము
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	114	పట్టా	మెట్ట	4.04	కొట్టె భగవంతు తండ్రి లక్ష్మయ్య (0.28) కొట్టె బాల్‌రాం తండ్రి లక్ష్మయ్య (0.08) కొట్టె విష్ణు తండ్రి బాలస్వామి (0.08) కొట్టె మందయ్య తండ్రి లక్ష్మయ్య (0.28) కొట్టె బాబు తండ్రి ఎల్లయ్య (0.34) కొట్టె వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య (0.34) కొట్టె రాజు తండ్రి రాఘవయ్య (0.18) రోడ్ (0.06)	వి.బి.	116	వి.బి.	113	లేవు	లేవు	లేవు	లేవు
2	116	పట్టా	మెట్ట	0.17	కొట్టె బాల్ రాజు తండ్రి చంద్రయ్య (0.09) కొట్టె అంజనేయులు తండ్రి చంద్రయ్య (0.08) కొట్టె మందయ్య తండ్రి లక్ష్మయ్య కొట్టె ఎల్లయ్య తండ్రి లక్ష్మయ్య కొట్టె లక్ష్మమ్మ భర్త వెంకటయ్య కొట్టె సల్లమ్మ భర్త భగవంతు బాత్క బాలయ్య తండ్రి రాములు కొట్టె జ్యోతి భర్త విష్ణు	114	123	వి.బి.	117	లేవు	లేవు	లేవు	లేవు
			మొత్తము	4.21									

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15(1) అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ నిర్వాసితులుగా మారడం గాని మరియు భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే), యూనిట్ –I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

సం/- అదనపు కలెక్టరు నాగర్‌కర్నూల్

సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO NO 1191-LA/PP/ADVT/PUB/2026-27 తేదీ 27-11-2026

వాళ్లు ఇచ్చిన 420 హామీలపై ప్రశ్నించొద్దా?

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

వాళ్లు ఇచ్చిన 420 హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించొద్దా? అని బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అదే టేబుల్ మీద అదే హోటల్లో ఇచ్చిన హామీని వాళ్లకి గుర్తు చేశామని, మేము అక్కడ ఏమీ దాడులు చేయడానికి వెళ్లలేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం నిరుద్యోగుల తరఫున ప్రశ్నించడానికే వచ్చామని ఆయన అన్నారు. మా మీద దాడి చేయడానికి ఒక రాజ్యసభ ఎంపీ, ఎంపీ తమ్ముడు, యూత్ కాంగ్రెస్ నాయకులు రావడం ఏంటి? అని ఆయన నిలదీశారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన ఘటనపై బీఆర్ఎస్ నాయకులు మన్నె క్రిశాంక్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు తమపై దాడి చేశారని, ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారని వారు ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని వారు మండిపడ్డారు. మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అందులో నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ వంటి ఎన్నో హామీలు ఉన్నాయని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ స్వయంగా హైదరాబాద్‌లోని అదే హోటల్‌లో, అదే టేబుల్ మీద



కూర్చొని నిరుద్యోగులకు హామీలు ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ హామీలను నెరవేర్చాలని అడగడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం తప్పు కాదని, ప్రతిపక్షంగా తమ బాధ్యతను నిర్వర్తిస్తున్నామని ఆయన అన్నారు. మేము అక్కడ ఏమీ దాడులు చేయడానికి వెళ్లలేదని క్రిశాంక్ స్పష్టం చేశారు. కేవలం నిరుద్యోగుల తరఫున ప్రశ్నించడానికే వచ్చామని, శాంతియుతంగా నిరసన తెలపడానికి వచ్చామని ఆయన అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు తమపై దాడికి దిగారని ఆయన ఆరోపించారు. ఒక రాజ్యసభ ఎంపీ, ఎంపీ తమ్ముడు, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి తమపై దాడి చేయడానికి రావడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులుగా ఉండి, ఇలా గూండాల్లా ప్రవర్తించడం సరికాదని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. ూ× సమ

సంపాదకీయం

రాజ్యంగ సవరణ ఫిక్స్

"చరిత్ర ఎప్పుడూ పాత గణాంకాల వద్ద ఆగిపోదు. పెరిగిన ప్రజల ఆశయాలకు తగ్గట్లుగా ప్రజాస్వామ్య వేదికను విస్తరించడమే నిజమైన రాజనీతిజ్ఞత."1971 నాటి జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించిన 543 లోక్‌సభ స్థానాలతోనే నేటికీ దేశం నడుస్తుండటం పార్లమెంటరీ వ్యవస్థలోని అసమతుల్యతకు నిదర్శనం. అప్పటికీ ఇప్పటికీ దేశ జనాభా దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహించే ఓటర్ల సంఖ్య లక్షల నుంచి కోట్ల స్థాయికి చేరింది. ఇలాంటి పరిస్థితుల్లో పెరిగిన జనాభాకు న్యాయం చేయాలని, ప్రాతినిధ్య ప్రాతిపదికను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కాంగ్రెస్ సహా విపక్షాలు మాత్రం పాత పల్లవినే అందుకుంటున్నాయి. "ఉన్న సీట్లను అలాగే ఉంచండి.. పునర్విభజన వద్దు" అంటూ అవి చేస్తున్న వాదనలో ప్రజాస్వామ్య స్పృహ, పరిపాలనా సంస్కరణల కంటే రాజకీయ స్వార్థం, అభద్రతాభావమే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అనలు నియోజకవర్గాల పునర్విభజన ఎందుకు అత్యవసరమో పరిశీలిస్తే, పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే దీని ప్రధాన ఉద్దేశం. జనాభా విపరీతంగా పెరిగిన చోట ఒకే ప్రజాప్రతినిధిపై పనిభారం పెరిగి, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోంది. ఇక 'ప్రో-రేటా' విధానం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేకుండా అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడవచ్చు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయాన్ని శిక్షగా మార్చకుండా, ఆయా రాష్ట్రాల ప్రస్తుత సీట్ల వాటా తగ్గకుండా నిష్పత్తి ప్రకారం సీట్లను పెంచే సమతూక విధానంతో దక్షిణాది ప్రయోజనాలను పూర్తిగా కాపాడవచ్చు. నిజానికి, ఏ విధానపరమైన చర్చా లేకుండానే డీలిమిటేషన్‌పై దక్షిణాదిలో భయాందోళనలు రేకెత్తించాలని విపక్షాలు చేస్తున్న ప్రయత్నాల్లోని డొల్లతనం ఇట్టే బయటపడుతోంది. గతంలో జనాభా నియంత్రణను ప్రోత్సహించేందుకు రాజ్యాంగ సవరణల ద్వారా పునర్విభజనను వాయిదా వేసిన మాట వాస్తవమే అయినా, శాశ్వతంగా జనాభా వాస్తవాలను విస్మరించడం ప్రజాస్వామ్యానికి శ్రేయస్కరం కాదు. నూతన పార్లమెంటు భవనం విస్తృత ప్రాతినిధ్యానికి వీలుగా నిర్మితమైనందున ,పారదర్శకతతో కూడిన, అన్ని రాష్ట్రాలకు న్యాయం చేసే డీలిమిటేషన్ ప్రక్రియపై నిర్మాణాత్మక చర్చ జరగాల్సిన సమయం ఆసన్నమైంది.ఒకసారి గణాంకాలను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. 1971 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 54.8 కోట్లు. అప్పుడు సగటున 10 లక్షల మంది పౌరులకు ఒక లోక్‌సభ సభ్యుడు ప్రాతినిధ్యం వహించేవారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా జనాభా నియంత్రణను ప్రోత్సహించే ఉద్దేశంతో సీట్ల సంఖ్యను 543 వద్ద స్తంభింపజేశారు. ఆ తర్వాత 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆ గడువును 2026 తర్వాత జరిగే మొదటి జనగణన వరకు పొడిగించారు. నేడు 2026 నాటికి భారతదేశ జనాభా 145 కోట్ల మార్కును దాటేసింది. అంటే 1971 నాటి జనాభాకు, నేటి జనాభాకు ఏమైనా సంబంధం ఉందా? అస్సలు లేదు! నేడు ఒక లోక్‌సభ ఎంపీ సగటున 26 లక్షల నుంచి 30 లక్షల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహించాల్సి వస్తోంది. కొన్ని నగర నియోజకవర్గాల్లో ఉదాహరణకు మల్కాజిగిరి లేదా బెంగళూరు నార్త్ వంటి చోట్ల ఓటర్ల సంఖ్యే 30 లక్షలకు పైగా ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో, ఒక ఎంపీ ఇంత భారీ జనాభా సమస్యలను పార్లమెంటులో ఎలా వినిపించగలరు? అమెరికా కాంగ్రెస్‌లో ప్రతి 7.8 లక్షల మందికి ఒక ప్రతినిధి ఉంటే, మనం మాత్రం 30 లక్షల మందికి ఒక ఎంపీని ఇచ్చి చేతులు దులుపుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. కనీసం కౌన్సిలర్లు, కార్పొరేటర్ల సంఖ్యను పెంచుతున్న మనం, చట్టసభల సభ్యుల సంఖ్యను 55 ఏళ్లుగా పెంచకపోవడం ఏ రకమైన న్యాయం?నియోజకవర్గాల పునర్విభజన అనగానే విపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్, డీఎంకే వంటి పార్టీలు ప్రధానంగా లేవనెత్తుతున్న భయం జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుంది అన్నది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం కేవలం ప్రస్తుత జనాభా నిష్పత్తిలోనే సీట్లు విభజిస్తే ఆ ఆందోళనలో కొంత అర్థం ఉండేది.ఒకవేళ 543 సీట్లను నేటి జనాభా ప్రకారం పంచితే, దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతం నుంచి 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని కార్నెగీ ఎండోమెంట్, పీఆర్ఎస్ వంటి సంస్థలు విశ్లేషించాయి. కానీ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం అది కాదు! కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా, బహిరంగ వేదికల మీదా స్పష్టమైన హామీ ఇచ్చారు?"ప్రో-రేటా పద్ధతిలో సీట్లను పెంచుతాం. ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రం కూడా తనకున్న ఒక్క సీటును గానీ, తన ప్రస్తుత ప్రాతినిధ్య శాతాన్ని గానీ కోల్పోదు" అని. తెలుగు రాష్ట్రాల విషయానికే వస్తే, ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ సీట్లు 25 నుంచి 38కి పెరుగుతాయి . పార్లమెంటులో వాటా 4.60% నుంచి 4.65%కి చేరుతుంది. అలాగే తెలంగాణ సీట్లు 17 నుంచి 26కి పెరుగుతాయి . వాటా 3.13% నుంచి 3.18%కి ఎగబాకుతుంది . పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో సీట్లు 39 నుంచి 59కి, కర్ణాటకలో 28 నుంచి 42కి చేరుకుంటాయి. మొత్తంగా చూస్తే, దక్షిణాది రాష్ట్రాల మొత్తం లోక్‌సభ సీట్లు 129 నుంచి 195కి పెరగడమే కాకుండా, మొత్తం సభలో దక్షిణాది వాటా 23.76 శాతం నుంచి 23.87 శాతానికి స్వల్పంగా పెరుగుతుంది తప్ప ఏమాత్రం తగ్గదు. . దేశంలో 33 శాతం మహిళా రిజర్వేషన్ల బిల్లు నారీ శక్తి వందన్ అధినేయం అమలు కావాలన్నా, కొత్త నాయకత్వం ఎదగాలన్నా డీలిమిటేషన్ అనివార్యం. పాత నియోజకవర్గాల భౌగోళిక సరిహద్దులను అలాగే ఉంచడం వల్ల?దశాబ్దాలుగా కొన్ని కుటుంబాలు, కొందరు పాత నేతలు తమ గుప్పిట్లో పెట్టుకున్న 'సేఫ్ సీట్లు' చెక్కుచెదరకుండా ఉంటాయన్నది కాంగ్రెస్ ఆలోచన. అంతేకాదు, 2002?2008 మధ్య యూపీఏ హయాంలో 2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల లోపల నియోజకవర్గాల సరిహద్దులు మార్చినప్పుడు లేని అభ్యంతరం, ఇప్పుడు సీట్ల సంఖ్య పెంచుతామంటే ఎందుకు వస్తోంది?ప్రజాస్వామ్యంలో గడియారపు ముల్లును వెనక్కి తిప్పడం సాధ్యం కాదు. మారుతున్న జనాభాకు అనుగుణంగా ప్రాతినిధుల సంఖ్య పెరగకపోతే, ప్రజల గొంతుక పార్లమెంటు గడప దాటలేక మూగబోతుంది. 1971 నాటి పాత లెక్కల చొక్కాను 2026 నాటి యువ భారతానికి తొడగాలనుకోవడం అవివేకం. నిష్పత్తి తగ్గకుండా, ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'ప్రో-రేటా' డీలిమిటేషన్ విధానం దేశ సమైక్యతకు, ప్రజాస్వామ్య పరిణతికి నిదర్శనం. అపోహల పొగమంచును తొలగించి, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలను పక్కనపెట్టి?కొత్త తరం అవసరాలకు తగ్గట్టుగా చట్టసభలను విస్తరించుకోవడం నేడు ప్రతి భారతీయుడి బాధ్యత. డీలిమిటేషన్ అనేది ఏ ఒక్క పార్టీకో, ఏ ఒక్క ప్రాంతానికో చెందింది

భూ రీ సర్వేతో భూ వివాదానికి శాశ్వత పరిష్కారం



నాంపల్లి, నవంబర్, 27(విజన్ ఆంధ్ర):మండల పరిధిలోని బ్రాహ్మణ గౌరారం గ్రామంలో ఇద్దరు సోదరుల మధ్య నెలకొన్న భూవివాదాన్ని రీ సర్వే ద్వారా పరిష్కరించినట్లు నాంపల్లి తహసీల్దార్ అంబటి అంజనేయులు తెలిపారు. గ్రామంలోని సర్వే నంబర్లు 19, 20కు సంబంధించి ఇద్దరు సోదరుల మధ్య భూమి హద్దులు, సర్వే విషయంలో వివాదం నెలకొనగా, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత రైతులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో 57 మంది అధిక వడ్డీ, చిట్టీ వ్యాపారుల ఇళ్లలో విస్తృత తనిఖీలు

16 కేసుల నమోదు, 102 ప్రామిసరీ నోట్లు, 63 ఖాళీ చెక్ బుక్స్ స్వాధీనం -- జిల్లా ఎస్పీ అక్రమ వడ్డీ వ్యాపారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు -- జిల్లా ఎస్పీ నితికా పంత్,

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర)ప్రస్తుత ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షపాతం లోటు, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో రైతులు మరియు ప్రజలు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులను ఆసరాగా చేసుకుని కొందరు అధిక వడ్డీ వ్యాపారులు, అక్రమ చిట్టీ నిర్వాహకులు రైతులు మరియు అమాయక ప్రజలకు అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా ఇచ్చి, వారిని ఆర్థికంగా వేధిస్తూ, చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారనే ప్రజల ఫిర్యాదులు, విజ్ఞప్తుల మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా వ్యాప్తంగా 57 మంది అధిక వడ్డీ, చిట్టీ వ్యాపారుల ఇళ్లలో ఏకకాలంలో మెరుపు సోదాలు నిర్వహించారు.ఈరోజు ఉదయం నుంచి ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 57 మంది అధిక వడ్డీ, చిట్టీ వ్యాపారులకు సంబంధించిన



ఇళ్లలో జిల్లా పోలీసులు ఏకకాలంలో మెరుపు సోదాలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో వడ్డీ లావాదేవీలు సంబంధించిన పత్రాలు, చిట్టీ రికార్డులు, ప్రామిసరీ నోట్లు, చెక్ బుక్స్ మరియు ఇతర కీలక డాక్యుమెంట్లను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 16 కేసులు నమోదు చేసి, 102 ప్రామిసరీ నోట్లు, 63 ఖాళీ చెక్ బుక్స్ స్వాధీనం చేసుకున్నారు. అధిక వడ్డీ, చిట్టీ వ్యాపారాలకు సంబంధించిన లావాదేవీలపై పోలీసులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..అధిక వడ్డీల పేరుతో అమాయక ప్రజలను, రైతులను ఆర్థికంగా వేధించడం, బెదిరింపులకు పాల్పడటం, చట్టవిరుద్ధమైన ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం వంటి చర్యలను పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఇష్టారాజ్యంగా వడ్డీలు వసూలు చేస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు అధిక వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురైతే భయపడకుండా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని, బాధితులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.లిజిల్లా ప్రజలకు విజ్ఞప్తిలి : మీ ప్రాంతాల్లో అధిక వడ్డీ వ్యాపారులు, అక్రమ చిట్టీ నిర్వాహకుల కార్యకలాపాలు లేదా ప్రజలను వేధించే ఘటనలు మీ దృష్టికి వస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించండి. సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని జిల్లా పోలీస్ శాఖ భరోసా ఇస్తోంది.ప్రజల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించడమే లక్ష్యంగా అధిక వడ్డీ, చిట్టీ నిర్వాహకులపై పోలీసుల నిఘా, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ స్పష్టం చేశారు.ఈ ప్రత్యేక తనిఖీల కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, జిల్లా పోలీసు అధికారులు మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

వీడి పెండింగ్ పనులు పూర్తి చేయాలి



ఆసిఫాబాద్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు పాల్గొని, సిర్పూర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులపై దిశా కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. పనుల అమలులో అలసత్వం వహించకుండా ప్రజలకు అందాల్సిన అభివృద్ధి ఫలాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని ఉన్నతాధికారులు లేదా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కే. హరిత, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మట్, డేవిడ్, సబ్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, డీఆర్‌డీఓ దత్తరావు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

లాభాల్లో ఉన్న డీసీఎంఎస్.. విలీనంతో నిర్వీర్యం

దశాబ్దాలుగా రైతన్నలకు సేవలందిస్తున్నసంస్థలను రద్దు చేసే ప్రయత్నాలపై వెల్లువెత్తుతున్న తీవ్ర ఆందోళన..
లాభాల్లో కొనసాగుతున్న సంస్థలను విలీనం చేయడం ఎందుకని ప్రశ్నిస్తున్న రైతులు, ఉద్యోగులు..
ప్రభుత్వం పునరాలోచన చేయాలని విన్నపం



వికారాబాద్ జిల్లా బ్యూరో, (విజన్ ఆంధ్ర): విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరా చేస్తూ దశాబ్దాలుగా సేవలందించడమే కాకుండా ధాన్యం కొనుగోలులో ప్రత్యేక పాత్రను పోషిస్తున్న జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) లాభాల బాటలో కొనసాగుతోంది. కానీ ఈసంస్థను విలీనం చేసే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోందన్న విషయం తెలయడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రైతన్నల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. లాభాల బాటలో నడుస్తున్న డీసీఎంఎస్ సంస్థను వేల కోట్ల నష్టాల్లో ఉన్న మార్క్ ఫెడ్ లో విలీనం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనపై రైతన్నలు, సహకార ప్రతినిధులు, ఉద్యోగులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నష్టాలలో కొనసాగుతున్న సంస్థలను బలోపేతం చేయాల్సిన దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సింది పోయి.. విలీనం పేరుతో లాభాల్లో కొనసాగుతున్న డీసీఎంఎస్ సంస్థను నిర్వీర్యం చేయడమేంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంపై పునరాలోచన చేయాలని వారు కోరుతున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ సంస్థలో ప్రస్తుతం పనిచేస్తున్న 20 మంది ఉద్యోగుల్లో గుబులు నెలకొంది. ఎప్పటిలా రైతులకు సేవలందించేదుకు సంస్థను విలీనం చేయొద్దని విన్నపిస్తున్నారు.జిల్లాలో శాఖలు..లాభాలుఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డీసీఎంఎస్ సంస్థకు 8 శాలుండగా.. ప్రతీ శాఖ పరిధిలో కోట్లాది రూపాయల విలువ చేసే దుకాణా సదుపాయాలు, గోదాములు (స్తిరాస్తులు) అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీ ఏటా రూ. 1.56 కోట్ల రాబడి వస్తోంది.ధాన్యం కొనుగోలుతో..రూ. 2.50 కోట్ల ఆదాయం..వరిధాన్యం కొనుగోలు కోసం 53 కేంద్రాలు కొనసాగించగా రెండు సీజన్ లకు కలిపి సంస్థకు సుమారు రూ. 2.50 కోట్లు ఆదాయం వస్తోంది.రైస్ మిల్లులతో..రైతులు పండించిన ధాన్యాన్నినమ్మకంగా సంస్థ రైస్ మిల్లులలో ఆడించడంతో ప్రతీ ఏటా సుమారు రూ. 20 లక్షల ఆదాయం చేకూరుతోంది.

ఎరువుల విక్రయం నిలిపేయడంతోఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా డీసీఎంఎస్ సంస్థ పరిధిలో 57 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలున్నాయి. ఈ సంస్థద్వారా 37 రైతు సేవా కేంద్రాలు కొనసాగుతున్నాయి. గత రెండేళ్లుగా సంస్థకు పాలకవర్గాన్ని ఎన్నిక చేయలేదు. కారణంగా చెల్లింపులు చేయు అధికారం లేక పరిగి, తాండూరు, వికారాబాద్, శంకర్పల్లి, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో ఉన్న డీసీఎంఎస్ సంస్థ ఎరువుల విక్రయ కేంద్రాలు మూసివేశారు. దీంతో రైతులు ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో అధిక రేట్లకు డీఏపి, యూరియా కొనుగోలు చేస్తూ నష్టాలను చవిచూస్తున్నారు.

ప్రభుత్వం పునరాలోచన చేయాలి..మార్క్ ఫెడ్ లో డీసీఎంఎస్ ను విలీనం చేయాలన్న ప్రతి పాధనను ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. రైతులకు సేవలందిస్తూ సంస్థకు లాభాలను చేకూర్చే అవకాశాన్ని కల్పించాలని వారుకోరుతున్నారు.

పనుల పురోగతి ఏడీబీ బ్యాంకు సంతృప్తి

అమరావతి, నవంబరు 26,ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనులు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ప్రశంసలు అందుకుంటున్నాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు , ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల బృందం అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేసింది. ప్రాజెక్టుల అమలు తీరు, నిధుల వినియోగం, భవిష్యత్ కార్యాచరణపై సీఆర్డీఏ , ఏడీసీఎల్ ఉన్నతాధికారులతో బృందం సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాజధాని నిర్మాణ ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతుండటంపై ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధులు రాజధానిలోని పలు కీలక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.

సిక్కోలులో ఎవరి వ్యూహం వర్క్ అవుతుందో

శ్రీకాకుళం, నవంబరు 27, దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత శ్రీకాకుళం నగరపాలక సంస్థ తొలిసారిగా ప్రత్యక్ష మేయర్ ఎన్నికలకు సిద్ధమైంది. మొత్తం 60 డివిజన్లు కలిగిన ఈ కార్పొరేషన్‌లో 30న ఫలితాలు వెలువడనున్నాయి. మహిళలకు కేటాయించిన ఈ మేయర్ పీఠం కోసం ఎన్డీయే కూటమి తరఫున జనసేన అభ్యర్థిగా డాక్టర్ దానేటి రాధారాణి, వైసీపీ తరఫున మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ప్రధానంగా తలపడుతున్నారు. ఇక్కడ అభ్యర్థుల మధ్య పోటీ కంటే, జిల్లా రాజకీయాలను నాలుగు దశాబ్దాలుగా శాసిస్తున్న కింజరాపు అచ్చెన్నాయుడు, ధర్మాన ప్రసాదరావుల రాజకీయ ప్రతిష్ఠకు ఇది అసలు సిసలు పరీక్షగా మారింది.వైసీపీ అభ్యర్థి గుండ లక్ష్మీదేవికి శ్రీకాకుళం నగర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. మాజీ మంత్రి దివంగత గుండ అప్పలసూర్యనారాయణ సతీమణిగా, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం,నగరంలోని ప్రతి గల్లీలో ఉన్న పరిచయాలు ఆమెకు ప్రధాన బలం. ముఖ్యంగా యాదవ, శ్రీశయన, వైశ్య సామాజిక వర్గాల్లో గుండ కుటుంబానికి ఉన్న పట్టు కలిసివచ్చే అంశం. మరోవైపు, కూటమి అభ్యర్థి దానేటి రాధారాణి జిల్లాలో ప్రముఖ వైద్యురాలిగా పేరున్న జనసేన నేత డాక్టర్ దానేటి శ్రీధర్ సతీమణి. విద్యావంతురాలైన వైద్యురాలిగా క్లీన్ ఇమేజ్, కాళింగ సామాజిక వర్గ ఓటు బ్యాంకు ఆమెకు బలంగా ఉన్నప్పటికీ, ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాలకు ఆమె పూర్తిగా కొత్త కావడం, నగరంలో జనసేనకు సొంత క్యాడర్ పరిమితంగా ఉండటం ఆమె ముందున్న ప్రధాన సవాళ్లు. సిటీలో టీడీపీకి సంప్రదాయబద్ధంగా బలమైన క్యాడర్, ఓటు బ్యాంకు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ ఎమ్మెల్యే గొండు శంకర్‌కు పట్టణంలో మంచి పట్టుంది. అయితే,పొత్తులో భాగంగా ఈ మేయర్ సీటును జనసేనకు కేటాయించడంతో ప్రారంభంలో టీడీపీ ఆశావహుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఇదే అదునుగా భావిస్తున్న వైసీపీ?టీడీపీలోని అసంతృప్త వర్గాలను తమవైపు తిప్పుకోవడంతో పాటు, గతంలో పార్టీ మారినప్పటికీ గుండ కుటుంబంతో సత్సంబంధాలు ఉన్న నేతల మద్దతు కూడగట్టుకుని జిల్లా కేంద్రంలో పాగా వేయాలని పక్కా లెక్కలతో ముందుకు వెళ్తోంది.ప్రచార పర్వంలో ఇరు శిబిరాల ముఖ్యనేతలు తమ సర్వశక్తులూ ఒడ్డారు. ఒకవైపు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, టీడీపీ?జనసేన?బీజేపీ నేతల మధ్య పూర్తి సమన్వయం కుదిర్చేందుకు క్షేత్రస్థాయిలో వ్యూహాలు రచించారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ సైతం పాత విభేదాలను పక్కనపెట్టి రాధారాణి గెలుపు బాధ్యతను తన భుజాన వేసుకుని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మరోవైపు, వైసీపీ తరఫున మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నీ తానై వ్యవహరిస్తూ, వరుస సమావేశాలతో క్యాడర్‌ను ఉత్సాహపరుస్తూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారాన్ని హోరెత్తించారు.ప్రస్తుతం ఇరు పార్టీల మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నప్పటికీ, కూటమి అభ్యర్థి దానేటి రాధారాణికి స్వల్ప ఎడ్జ్ కనిపిస్తోంది

నాంపల్లి లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సమావేశం

నాంపల్లి, నవంబర్, 27(విజన్ ఆంధ్ర):మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏరెడ్ల నారాయణరెడ్డి, కలకొండ దుర్గయ్య, అంగిరేకుల పాండు, వీరమల్ల సందీప్, గుండాల అంజయ్య, పానగంటి వెంకటయ్య గౌడ్, దామెర యాదగిరి, ఎరుకల నాగయ్య, మాజీ సర్పంచ్ కోరే యాదయ్య, సుధాకర్, వడ్లకొండ రమేష్ యాదవ్, మేకల రమేష్, సుధాకర్ రెడ్డి, కోరే కిషన్ అడ్వకేట్, సర్పంచ్ బొమ్ము చంద్రశేఖర్, మహిళా నాయకురాళ్లు బిరుదు యాదమ్మ, సబి అరుణ, దూదిమెట్ల యాదగిరి, జక్కుల రాజు, జడల బిక్షం అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, సోషల్ మీడియా కన్వీనర్లు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర)జిల్లాలో వీధి కుక్కల సంచారాన్ని తగ్గించి, వాటికి ఏర్పాటు చేసే ఆశ్రయాలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో సంచరించే వీధి కుక్కల సంఖ్యను నిర్ధారించి, వాటికి ఏర్పాటు చేసే ఆశ్రయానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రజల భద్రత, ప్రజా ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామ శివారులో ఆశ్రయాలను ఏర్పాటు చేసే విధంగా అంచనాలను రూపొందించాలని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా సముదాయాలలో వీధి కుక్కల సంచారాన్ని నియంత్రించాలని వీధి కుక్కలను షెల్టర్ కు తరలించిన వాటికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి షెల్టర్ లో అవసరమైన సిబ్బంది ఉండేలా ప్రతిపాదనలు రూపొందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగేంద్ర, జిల్లా విద్యాధికారి సచ్చిదానంద చారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, పంచాయతీ రాజ్, పశుసంవర్ధక శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లాలో (ఎయిడెడ్ లిప్రాడక్టివ్ టెక్నాలజీ) క్లినిక్‌లను తనిఖీ చేసిన రాష్ట్ర స్థాయి ప్రత్యేక అధికారి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిర్వహిస్తున్న ఏ ఆర్ టి క్లినిక్‌లను రాష్ట్ర స్థాయి ప్రత్యేక తనిఖీ అధికారి, నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ బి. ప్రేమ్ కుమార్ , డేటా అనాలసిస్ సాయి కుమార్ శుక్రవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా జిల్లాలోని క్రింది ప్రైవేట్ ఆసుపత్రులు, ఏ ఆర్ టి క్లినిక్‌లను సందర్శించారు.1. సద్గురు హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- ఓయసిస్ ఫెర్టిలిటీ2. నోవా హెల్త్ కేర్.3. ఫర్టీ నైన్ ఫెర్టిలిటీ సెంటర్.4.ఒరిజిన్ ఏ ఆర్ టి క్లినిక్5. బేబీ లైఫ్ హాస్పిటల్.ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లోని ఏ ఆర్ టి క్లినిక్‌లకు సంబంధించిన రికార్డులు, అన్ని రకాల అనుమతి పత్రాలు,నిర్వహణ విధానాలు మరియు సంబంధిత పత్రాలను పరిశీలించారు. క్లినిక్‌ల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, రికార్డుల నిర్వహణ, సేవల నాణ్యతకు సంబంధించి సంబంధిత నిర్వాహకులకు తగిన సూచనలు, సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి , డా " అనిల్ కుమార్, సి హెచ్ ఓ మాధవ రెడ్డి , డీపీవో రుక్మిద్దిన్ డేటా మేనేజర్ ప్రవీణ్ ,వినోద్,సందీప్ , ఇతర సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల రహిత దేశంగా తీర్చిదిద్దాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 27 విజన్ ఆంధ్రబాల్య వివాహాల రహిత భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సౌజన్యంతో బాల్య వివాహాలు నిరోధంపై ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాలు చేయరాదని, ఒకవేళ చేసినట్లయితే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని తెలిపారు. బాల్య వివాహం చేసిన వారికి, వివాహానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి చట్టపరంగా శిక్షించపడుతుందని తెలిపారు. బాల్య వివాహము చేసినట్లయితే 1 లక్ష రూపాయలు జరిమానా, 2 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనపై డ్రీమ్ ప్రాజెక్టు సొసైటీ కృషి అభినందనీయమని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ బాల్యవివాహానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ, కార్మిక, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు, పోషణ అభియాన్, చైల్డ్ హెల్ప్ లైన్, బాలల పరిరక్షణ శాఖ, మహిళా సాధికారిత శాఖ, డ్రీమ్ సొసైటీ ప్రతినిధి సంతోష్ , డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటేశ్వర్లు, సమన్వయకర్తలు సుజాత, నాగేష్ పాల్గొన్నారు.

జిల్లాలో 3 రోజుల జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

జిల్లా విద్యాధికారి సచ్చిదానంద చారి

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర)విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో జిల్లాలో 3 రోజుల ఉమ్మడి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి డి. సచ్చిదానంద చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్.ఎస్.బి.వి.పి 2026-27లో భాగంగా డి.ఎల్.బి.వి.పి, ఇన్స్పైర్ అవార్డ్ -- మానక్ (2025-26)లో భాగంగా డి.ఎల్.ఇ.పి.సి, పి.ఎం. శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ (2026-27)లను కలిపి ఈ ఉమ్మడి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 30వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఆసిఫాబాద్ మండలం జనకపూర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, నూతన ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శిస్తారని, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ఈ ప్రదర్శన ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.

అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను అందజేయాలి

పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి, కొత్తకొండ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం, పల్లె దావఖాన, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి, కొత్తకొండ గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం, పల్లె దావఖాన, సీ సీ రోడ్లు, డ్రైనేజిలు, ఇతర అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చంటయ్యపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం భవనం, వీవో భవనం నిర్మాణానికి అనువైన స్థలాలు అందుబాటులో ఉంటే నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు సూచించారు. గ్రామపరిధిలోని తండాలోనూ జిల్లా కలెక్టర్ పర్యటించి స్థానిక పరిస్థితులను పరిశీలించారు. తండాలో నెలకొన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఏఈని ఆదేశించారు. అనంతరం కొత్తకొండ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకునేందుకు పాఠ్యాంశాలను చదివించి పరిశీలించారు. విద్యార్థుల చదువుల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యతగా విద్యార్థులకు అందించాలన్నారు. పల్లె దావఖానాను సందర్శించిఅక్కడ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. భూ రీసర్వే వేగవంతానికి చర్యలు చేపట్టాలి మండలంలోని గ్రామాలలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తహసిల్దార్, ఇతర అధికారులను ఆదేశించారు.భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి భూముల రీ సర్వే ప్రక్రియ పురోగతిని, భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను పరిశీలించారు. భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంటయ్యపల్లి, కొత్తకొండ గ్రామాల సర్పంచులు భూక్య సునీత, సిద్దమల్ల రమ, జెడ్పి డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు , మండల ప్రత్యేక అధికారి కమలాకర్ రెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ శంకర్, పంచాయతీ రాజ్ డీఈ శిరీష, ఏఈ వినయ్ రెడ్డి, పలువురు వార్డు సభ్యులు, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల నిర్వహణకు జిల్లాకు రూ.1ది లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల్ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)క్రైస్తవ మైనారిటీల సంక్షేమం, క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026 క్రిస్మస్ వేడుకల కోసం జోగులాంబ గద్వాల జిల్లాకు మొత్తం రూ.19 లక్షల నిధులను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గద్వాల, అలంపూర్ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో క్రిస్మస్ వేడుకల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో రెండు ప్రదేశాల చొప్పున మొత్తం నాలుగు ప్రదేశాలను గుర్తించి క్రిస్మస్ విందు నిర్వహించనునట్లు తెలిపారు. ఒక్కో ప్రదేశానికి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.4 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే ఒక్కో ప్రదేశంలో 350 చొప్పున మొత్తం 1,400 మంది క్రైస్తవులకు దుస్తుల బహుమతి ప్యాకెట్లను పంపిణీ చేయనునట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గరిష్ఠంగా 25 చర్చిల చొప్పున రెండు నియోజకవర్గాల్లో మొత్తం 50 అర్హత కలిగిన రిజిస్టర్డ్ చర్చిలను గుర్తించి వాటిలో తెల్లరంగు వేయడం, విద్యుత్ దీపాలంకరణ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక్కో చర్చికి రూ.30 వేల చొప్పున మొత్తం రూ.15 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.ఈ విధంగా క్రిస్మస్ విందు, దుస్తుల బహుమతి ప్యాకెట్ల పంపిణీకి రూ.4 లక్షలు, చర్చిల్లో తెల్లరంగు, విద్యుత్ దీపాలంకరణ పనులకు రూ.15 లక్షలు కలిపి జిల్లాకు మొత్తం రూ.19 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులు, చర్చి ప్రతినిధుల సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కేటాయించిన నిధులను నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగిస్తూ, ఖర్చులకు సంబంధించిన బిల్లులు, వోచర్లు, ఫొటోలు, వినియోగ ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం సమర్పించాలని తెలిపారు.క్రిస్మస్ వేడుకలు సజావుగా, ఘనంగా నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

టస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు చదరంగం డ్రాయింగ్ పోటీలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) :'విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ట్రస్మా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎం. నాగయ్య అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రగతి హై స్కూల్లో ట్రస్మా వికారాబాద్ నియోజకవర్గ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వృత్తలేఖనము, చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారుగా 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎం. నాగయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఒత్తిడి నుంచి బయటపడడానికి దోహదపడతాయని తెలిపారు. చదరంగం వలన మేధాశక్తి ఎక్కువగా పెరుగుతుందని, ఆలోచన శక్తిని పెంచుతుందని ఆయన తెలిపారు. డ్రాయింగ్ వల్లన విద్యార్థుల్లో ఉన్న కళలను బయటకు తీసి భవిష్యత్తులో వాళ్లను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరంవికారాబాద్ జిల్లా ట్రాస్మా అధ్యక్షుడు ఎన్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ తత్వాన్ని అలవర్చడం జరుగుతుందని, దాని వలన భవిష్యత్తులో మంచి మేధావులుగా ఎదగడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రాస్మా పట్టణ అధ్యక్షుడు సి. చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి సుధీర్ లు విజయవంతంగా నిర్వహించినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గం లోని వికారాబాద్, మోమిన్ పెట్, నవపేట్, ధరూర్, బంటారం లోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు గౌస్ పటేల్, తిరుమలయ్య, విక్రమ్ రెడ్డి, బ్రహ్మం, తహసిన్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

దండేపల్లి 27నవంబర్ (విజన్ ఆంధ్ర)జిల్లా కలెక్టర్ కుమారదీపక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తూకం, రికార్డుల నిర్వహణ, గన్నీ బ్యాగుల లభ్యత తదితర అంశాలను పకడ్బందీగా చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని తెలిపారు. ధాన్యం గ్రేడ్ ఏ రకానికి 2 వేల 461 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 441 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని లింగాపూర్‌లో గల శ్రీకృష్ణ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును సందర్శించి మిల్లులో ధాన్యం నిల్వలు, బియ్యం నాణ్యత, మిల్లింగ్ ప్రక్రియ, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అనుగుణంగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.దండేపల్లి మండల కేంద్రంలోని రైస్ మిల్లును మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, జన్నారం మండలం మోర్రిగూడలోని రాఘవేంద్ర, రాజరాజేశ్వరి రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం నిల్వ సామర్థ్యం, రికార్డులను తనిఖీ చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. కర్ణపేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి, భోజనం, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యా సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని సౌకర్యాలు సక్రమంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు జిల్లా విద్యారంగంలో ముందంజలో ఉండేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్‌ను కలిసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన ఇన్‌చార్జ్ బి.ఎం. సందీప్ ని ఈరోజు గాంధీభవన్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యం తదితర అంశాలను బి.ఎం. సందీప్ దృష్టికి తీసుకెళ్లారు.

మూడేళ్లయినా నిర్మాణానికి నోచుకొని బీటీ రోడ్డు

గుంతల మయంగా చిట్టెంపాడు-దామెర రహదారి

2023లో రూ. 2.20కోట్లతో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



నాంపల్లి, నవంబర్, 27(విజన్ ఆంధ్ర):మండల పరిధిలోని చిట్టెంపాడు నుంచి దామెర వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 2023లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణం కోసం రూ.2 కోట్ల 20 లక్షల బడ్జెట్‌ను సైతం కేటాయించారు. అయితే శంకుస్థాపన జరిగి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ నేటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంపై స్థానికులు, వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల కారణంగా ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలవడంతో రహదారిపై ప్రయాణించడం మరింత కష్టంగా మారుతోందని వాపోతున్నారు.ప్రజల రాకపోకలకు ఎంతో కీలకమైన ఈ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి, శంకుస్థాపన చేసినప్పటికీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి, ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని చిట్టెంపాడు, దామెర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత సూపర్వైజర్ జ్యోతి



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 27 విజన్ ఆంధ్ర బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాల్య, బలవంతపు వివాహాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని రాంనగర్ సెక్టార్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్--3 అంగన్‌వాడీ కేంద్రంలో సి.డి.పి.ఓ. తో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జ్యోతి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, మానసిక వికాసం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సి.డి.పి.ఓ. మాట్లాడుతూ బాలికలకు నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, భద్రతతో పాటు సమాన హక్కులు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.పి.ఎస్. లు సత్యయ్య, ప్రేమ్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగాలి నియామక పత్రాన్ని అందచేసిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 విజన్ ఆంధ్రకొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గూడెం నాగేష్ మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు లిద్దోని శ్రీశైలం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న ఇగురపు సంజీవ్ (న్యాయవాది)లిఅనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారుభవిష్యత్తులో ఇలాంటి మరిన్ని పదవులు చేపట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు లిడాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌లి బిజెపి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి లికొట్నాక విజయ్ కుమార్‌లి ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు లిభోనగిరి సతీష్ బాబులి జిల్లా నాయకులు షేర్ల మురళి, రాథోడ్ రవీందర్, వెంకట్ నాయక్, బిక్కు, తదితరులు అభినందించారు.

మడిగాల విజయభాస్కర్ రెడ్డికి సేవారత్న పురస్కారం



హైదరాబాద్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : గత 25 ఏళ్లుగా మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, జాతీయ సమైక్యత, మతసామరస్యం, పేదలకు వైద్య, విద్యా సహాయం తదితర సేవలు అందిస్తున్న మలక్‌పేట ఆస్మాన్‌ఘాట్‌కు చెందిన మడిగాల విజయభాస్కర్ రెడ్డికి సేవారత్న పురస్కారం–2026 ప్రదానం చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.రజిని, ఫోరం అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, ఓయూ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ అక్తర్ అలీ, విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ప్రొ.ఇటికల పురుషోత్తం, ప్రొ.శ్రీరామ్ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇట్టా ఉదయశ్రీ, ప్రొ.షకిలా పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు. గతంలో ఆయన సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ ఐక్యత అవార్డు, మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శాంతి పురస్కారంతో పాటు పలు అవార్డులు అందుకున్నారు.

రాష్ట్ర నూతన ఇంచార్జిని కలిసిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



వికారాబాద్ జిల్లా బ్యూరో, నవంబరు 27(విజన్ ఆంధ్ర):తెలగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా నూతనంగా నియమితులైన బి.ఎం.సందీప్ ను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ కు వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంతోపాటు పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు గురించి కొద్ది సమయం చర్చించుకున్నట్లు ఎమ్మెల్యే ఓప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లే పలు అంశాలపై మాట్లాడినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వెల్లడించినట్లు వివరించారు.

మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర)కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల పాలనాధికారి చాంబర్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సొసైటీ ప్రతినిధులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు ఆరోగ్యంగా, ఆర్థికంగా క్షీణించి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, యువత మత్తు బారిన పడకుండా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మత్తు పదార్థాలు, మద్యం, పొగాకు వంటి వాటికీ యువత దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు

డిజిపి సీవీ ఆనంద్ కు స్వాగతం పలికిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో నవంబర్ 26(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలోకామారెడ్డికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్‌కు జిల్లా కలెక్టర్ ఘన స్వాగతంకామారెడ్డి జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సి.వి. ఆనంద్ కు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సైతం మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆలంపూర్ ప్రాంత అభివృద్ధికి కృషి

విబి జీరాంజీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఆనందరావు స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడాలి
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి సీతక్క



అయిజ నవంబర్ 27(విజన్ ఆంధ్ర బ్యూరో)ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తున్నారని, అందులో భాగంగా ఆలంపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క తెలిపారుశుక్రవారం అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి సీతక్క గ్రామంలో పర్యటించారు. ముందుగా మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే విజయుడు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, తదితరులు కలిసి అయిజ రహదారిలోని సిటి పాడు జంక్షన్ వద్ద రూ.3.56 కోట్ల నిధులతో అయిజ మండలం చిన్న తాండ్రపాడు నుంచి పెద్ద ధన్వాడ గ్రామానికి నిర్మించనున్న బిటి రహదారికి శంకుస్థాపన చేశారు. అలాగే వేణి సోంపురం వయా సిటీపాడు వరకు రూ.2.50 కోట్ల నిధులతో నిర్మించనున్న పిడబ్ల్యుడి రహదారికి కూడా శంకుస్థాపన చేశారుఅనంతరం చిన్న తాండ్రపాడు గ్రామానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు అభిమానులు ఘనంగా స్వాగతం పలకగా సామాజికవేత్త ఆనందరావు విగ్రహాన్ని అతిధులు ప్రారంభించారు. అలాగే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్న సందర్భంగా గ్రామ నడిబొడ్డున గ్రామానికి చెందిన ఆనాటి ఉద్యమకారులు కరణం సీతారామారావు, కరణం సుబ్బారావు, పెద్ద సుంకన్న గౌడ్ ఫోటోలతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసి, ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు ఆనందరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించి అనంతరం జరిగిన బహిరంగ సభలో వక్తలు ప్రసంగించారుమంత్రి సీతక్క మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో ఒక్క రోజునే రూ.135 కోట్లకు పైగా నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి మేరకు చిన్న తాండ్రపాడు అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామన్నారు. పెన్షన్లు రాని వారికి మరో విడత మంజూరు చేస్తామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు వలస పోయే పరిస్థితులు ఉండకుండా వివి జీరాంజీలో ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాజికవేత్త ఆనందరావు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకొని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. ఇలాంటి వ్యక్తులను తామంతా స్ఫూర్తిగా తీసుకొని జనం హృదయాల్లో నిలిచిపోయేలా ప్రజాసేవకు అంకితం కావడం జరిగిందన్నారు. ఆనందరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంపత్ కుమార్ ను, వారి కుటుంబ సభ్యులను మంత్రి అభినందించారు.రాష్ట్ర పాడి, పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామంలో పలువురు మహనీయులు జన్మించారని, వారిని ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలన్నారు. సమాజంలో మనకంటూ గుర్తింపు రావాలంటే నిస్వార్థంగా అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆనందరావు ఆలోచన విధానాన్ని ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమానికి ఆనందరావు కృషి చేశారని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సంపత్ కుమార్ ప్రజాసేవలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. వాల్మీకి బోయ సామాజిక వర్గమును ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, బోయ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, పిసిసి జనరల్ సెక్రెటరీ వినోద్ కుమార్, డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు ప్రజా సంఘాల నేతలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రూ.14.22 కోట్లతో చేపట్టాల్సిన నాలుగు రహదారి పనులపై విజ్ఞప్తి
నియోజకవర్గంలో పెండింగ్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి
తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో మంజూరైన రహదారి నిర్మాణ, మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కోరుతూ ఆలంపూర్ నియోజకవర్గం లో అయిజ పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కి అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలంపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారుల అధ్వాన పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లు దెబ్బతినడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ కొన్ని పనులు ఇంకా ప్రారంభం కాలేదని వివరించారు.ఈ సందర్భంగా వెంకటాపూర్ స్టేజ్ నుంచి తనగల, మాన్ దొడ్డి మీదుగా పెద్ద ధన్వాడ గ్రామం వరకు రూ.2.68 కోట్లతో, జక్కిరెడ్డిపల్లి నుంచి కొంకల, ముండ్లదిన్నె, పెద్ద తాండ్రపాడు మీదుగా తుమ్మిళ్ల వరకు రూ.2.56 కోట్లతో, పుర్దూర్ ఆర్.అండ్.బీ రోడ్డు నుంచి సుల్తాన్‌పూర్ మీదుగా జిలెల్లపాడు వరకు రూ.3.98 కోట్లతో, పచ్చర్ల నుంచి పెద్ద తాండ్రపాడు వరకు రూ.5 కోట్లతో చేపట్టాల్సిన రహదారి పనులను వినతిపత్రంలో ప్రస్తావించారు. మొత్తం రూ.14.22 కోట్ల అంచనా వ్యయంతో ఉన్న ఈ నాలుగు రహదారి పనులపై సమీక్షించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజయుడు మంత్రి సీతక్క ని కోరారు.ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్,ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి-జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర)జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ఆహార భద్రత చట్టం అమలుపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత బలహీనవర్గాల వారికి ఆహార భద్రతా కార్డు ఒక వరమని తెలిపారు. ప్రతి పేదవారికి ఆహార భద్రతను కల్పించడమే లక్ష్యంగా రూపొందించిన జాతీయ ఆహార భద్రత చట్టాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు విజిలెన్స్ కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఆహార భద్రత కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యం సన్న రకం నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకులాలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం నిర్ణీత గడువులోగా అందించాలని తెలిపారు. రాయితీ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని, డివిజన్, మండల స్థాయిలో జాతీయ ఆహార భద్రత చట్టంపై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించి, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీవో అధికారిపై ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆగ్రహం
గద్వాల డీటీవో కార్యాలయం ఎదుట లారీ యజమానుల నిరసన



గద్వాల నవంబర్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా రవాణా శాఖ (డీటీవో) కార్యాలయం ఎదుట లారీ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఆందోళనకు దిగారు. తమ లారీలను కార్యాలయం ముందు నిలిపివేసి అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.లారీలకు ట్యాక్స్ గడువు ముగిసిందన్న కారణంతో రవాణా శాఖ అధికారులు భారీగా చలాన్లు విధిస్తుండటం, అధిక వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలతో లారీ యజమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక కౌన్సిలర్‌కు చెందిన వ్యక్తి లారీ అని చెప్పినప్పటికీ అధికారులు వదలకపోవడంతో వివాదం మరింత ముదిరింది. ఈ విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆర్టీవో కార్యాలయానికి చేరుకుని లారీ యజమానులకు మద్దతుగా నిలిచారు. వాహనదారుల్లో పేదవారు ఉంటారని, వారి పరిస్థితిని అర్థం చేసుకుని జరిమానాలు విధించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ప్రతి విషయానికి కఠినంగా చట్టం ప్రకారం కాకుండా, కొన్నిసార్లు చూసీచూడనట్లు వ్యవహరించాలని ఇన్‌ఛార్జ్ డీటీవోకు విన్నవించారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక నిబంధన ఉంటే, గద్వాలలో మాత్రం మరో రకంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఇన్‌ఛార్జ్ డీటీవోపై మండిపడ్డారురోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలను ఆపి ఇష్టారాజ్యంగా ఫైన్లు వేయడంపై ఎమ్మెల్యే, వాహనదారులు అధికారి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు.ఈ ఘటనతో డీటీవో కార్యాలయ ప్రాంగణంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది

మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

అయిజ లో చేయూత పెన్షన్లు, బీమా పథకం, ఇందిరమ్మ చీరల పంపిణీ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శాఖల మంత్రి సీతక్క



అయిజ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)మహిళల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ చీరలు ప్రతీకగా నిలుస్తాయని, వడ్డీ లేని రుణాలతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఇందిర మహిళా శక్తి ప్రభుత్వ సంక్షేమ పథకాల సంబరాల పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.212 కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రతి గ్రామంలో గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు ఒక్కో సంఘానికి గరిష్టంగా రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడంతో వివిధ వ్యాపారాలు, వృత్తులు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం జరుగుతుందన్నారు. మహిళలకు బస్సులు ఇవ్వడమే కాక సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, తదితర నిర్వహించుకునేందుకు సహకారం అందిస్తున్నామన్నారు. కరువు పరిస్థితుల్లో వలస పోయే పరిస్థితి రాకుండా గ్రామాల్లోనే వివిధ పనులు చేసుకునేందుకు వివి జీరాంజీ పథకంలో ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. మహిళల పేరిటే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, అమ్మాయిలను బాగా చదివిస్తే జీవితంలో స్థిరపడతారన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహ వ్యతిరేక దినమును పురస్కరించుకొని మంత్రి ప్రతిజ్ఞ చేయించారు.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఈనెల 26న అచ్చంపేటలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఆడపిల్లలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలను అందజేసి సహకరిస్తుందన్నారు. జిల్లాలో 9,000 మందికి చేయూత పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందని, బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున అర్హులైన వారికి చేయూత పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగి సంతోషంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు ఇస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్నగా పుట్టింటి కానుకగా ఆడపడుచులందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళలు ఎక్కడైతే సంతోషంగా ఉంటారో ఆ కుటుంబాలు సుభిక్షంగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం ముఖ్య అతిథులు పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. పలు మహిళా సంఘాలకు రూ.15.89 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కును ప్రజా ప్రతినిధులు అందజేశారు. బాల్య వివాహ ముక్త్ భారత్ అభియాన్ పై ముద్రించిన గోడ పత్రికలను విడుదల చేశారు. బాల్య వివాహాల నిర్మూలన కృషి చేసిన ఐదుగురికి జ్ఞాపికలను అందజేశారు. చేయూత పెన్షన్లకు ఎంపికైన పలువురికి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు, వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసులు, అయిజ పట్టణ మున్సిపల్ చైర్మన్ సురేష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, అదనపు కలెక్టర్లు మధుమోహన్, కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ప్రభావతమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బూరుగూడలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర)కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బూరుగూడ గ్రామంలోని బీసీ కాలనీలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కోవా లక్ష్మి భూమిపూజ నిర్వహించారు. గత సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, సర్పంచ్ అభ్యర్థి ఓటమి పాలైనప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి రూ. 3 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామదేవత అయిన పోచమ్మ ఆలయం ఉండాలని అన్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, గ్రామంలో జరిగే ప్రతి ముఖ్యమైన కార్యక్రమంలో గ్రామదేవతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని, పోచమ్మ తల్లి గ్రామాన్ని కాపాడే రక్షణ దేవతగా ప్రజలు భావిస్తారని తెలిపారు.అనంతరం జాతీయ రహదారికి సంబంధించి బోర్‌వెల్లు, ఇందిరానగర్‌తో పాటు పలు గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. వాహనదారులు, ప్రజల భద్రత దృష్ట్యా సర్వీస్ రోడ్ల నిర్మాణంతో పాటు ప్రమాదాల నివారణకు అవసరమైన రక్షణ చర్యలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం మానుకో హరీష్ రావుదరిపల్లి చంద్రం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 27మా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటు కౌంటర్ సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రంసిద్దిపేట నియోజకవర్గ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ప్రభుత్వాన్ని చులకన చేస్తూ మాట్లాడటం సరైన పద్ధతికాదు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, వాస్తవాలను తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం బాధ్యతాయుతమైన నాయకుడి లక్షణం కాదు. అలాగేపిల్లలభవిష్యత్తును తీర్చి దిదే గురువులను చులకన చేసి మాట్లాడడం వాడు వీడు అనడం నీకు సరికాదు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు షూస్ ఇవ్వడం లేదని, మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని ఆరోపణలు చేయడం వాస్తవాలనువక్రీకరించడమే. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను పక్కనపెట్టి, లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం?ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, యూనిఫాంల పంపిణీ వంటి అంశాలపై నిర్మాణాత్మకంగా సూచనలు చేయాలి కానీ, రాజకీయ లబ్ధి కోసం అసత్య ప్రచారం చేయకూడదు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు విద్యారంగానికి మీరు చేసిన పనులేమిటో కూడా ప్రజలకు వివరించాలి. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందువాస్తవాలను పరిశీలించి మాట్లాడాలని హరీష్ రావు గారికి సూచిస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు స్వస్తి పలికి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం. లేనియెడల మేమే దగ్గరుండి మిమ్మల్ని హాస్పిటల్ లో చూపించాల్సి వస్తుంది ఇకనైనా మాట్లాడే ముందు ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడండి

భారతదేశాన్ని బాల్య వివాహాల రహిత దేశంగా చేయాలి

బాల్య వివాహ ముక్తుభారత్ కార్యక్రమం జిల్లా లీగల్ సెల్ డిఫెన్స్ కౌన్సిల్ : శ్రీరామ్ ఆర్య



నాగర్ కర్నూల్, జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): నవంబర్ 26,భారతదేశాన్ని బాల్య వివాహాల రహిత దేశంగా చేయాలి అని నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు లీగల్ సెల్ డిఫెన్స్ కౌన్సిల్ : శ్రీరామ్ ఆర్య అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని నాగనూలు కేజీబీవీ లో యాక్సిస్ టు జస్టిస్, కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలోజిల్లా కోర్టు లీగల్ సెల్ డిఫెన్స్ కౌన్సిల్ :శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు , మగ పిల్లలు 21 సంవత్సరాలు ఎండిన తర్వాతనే పెళ్లిళ్లు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు గొప్ప చదువులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడి ఉన్నప్పుడే మంచి పెళ్లి సంబంధం చూసి పెళ్లి చేసుకోవాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకుంటే మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురవుతారని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ విష్ణు మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా మొబైల్ ఫోన్లకు అలవాటు పడి ఫేస్‌బుక్, ఇంస్టాగ్రామ్ మరియు వాట్సాప్ ద్వారా పిల్లలు చాటింగ్ చేయడం వల్ల అదేవిధంగా సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా చెడిపోతున్నారు అన్నారు. కాబట్టి పిల్లలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్లు జాకీర్, శ్రీనివాసులు అదేవిధంగా వెంకటయ్య షీ టీం హెడ్ కానిస్టేబుల్, శ్రీలత భరోసా సెంటర్ కౌన్సిలర్, సుదర్శన్ డిసిపియు, యశ్వంత్ చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్, సరిత సఖి సెంటర్ అడ్వకేట్, సుమిత్ర కేజీబీవీ ఇంచార్జ్ మరియు టీచర్లు పాల్గొన్నారు.

బెజ్జంకి గ్రామ ప్రజలు రోడ్డును ఆక్రమించకండి

సిద్దిపేటజిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 28ఆక్రమణలకు గురవుతున్న మన గ్రామ రోడ్లు ప్రజల హక్కులు, అధికారుల బాధ్యతబెజ్జంకి గ్రామ ప్రజలందరికీ నమస్కారంమన గ్రామంలో రోజురోజుకూ రోడ్లు ఆక్రమణలకు గురై ఇరుకుగామారుతున్నాయి. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సమస్యపై ఇప్పటికే 21.11.2026 తేదీన గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.రోడ్డు అందరి హక్కు: మనం కొనుగోలు చేసిన స్థలం వరకే మన హక్కు. రోడ్డు స్థలాన్ని ఆక్రమించే అధికారం ఎవరికీ లేదు. ప్రధాన రోడ్ల పరిస్థితి: కరీంనగర్, సిద్దిపేట, బేగంపేట రోడ్ల అసలు వెడల్పు ఎంత? ఇప్పుడు ఎంత ఉంది? మెట్లు, ర్యాంపులు, దుకాణాల ఆక్రమణలపై అధికారులు తక్షణమే సర్వే నిర్వహించి నిజాలు బయటపెట్టాలిఆక్రమ అనుమతులు చెల్లవు: ఎలాంటి మార్గాల్లో అనుమతులు తెచ్చుకున్నా, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం అవి ఆక్రమణలని తేలితే సొంత ఖర్చులతో నిర్మించుకున్న కట్టడాలను కూల్చివేయక తప్పదు.ఎందుకు ఈ మౌనం?: సమస్యను చూస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు మౌనంగా ఉండటం తగదు. పత్రికా మిత్రుల కళ్లముందే తప్పులు జరుగుతుంటే చూస్తూ చూడనట్లు ఉండటం ఎంతవరకు సమంజసం? “కత్తి బలం కంటే కలం బలం గొప్పది” అనేనానుడినిమరచిపోతే ఎలా? ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం. పత్రికా మిత్రులు తమ కలం బలంతో ప్రజల పక్షాన నిలవాలిరేపటి ప్రమాదం: ఇలాగే వదిలేస్తే భవిష్యత్తులో అత్యవసర సమయాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్ కూడా వీధుల్లోకి రాలేని పరిస్థితివస్తుంది .మాడిమాండ్లు:గ్రామంలోని అన్ని రోడ్లపై వెంటనే అధికారిక సర్వే నిర్వహించాలి.రికార్డుల ప్రకారం రోడ్డు వెడల్పును నిర్ధారించి, నోటీసులు ఇచ్చి ఆక్రమణలు తొలగించాలి.పేద, ధనిక, రాజకీయ పలుకుబడి తేడా లేకుండా అందరికీ ఒకే చట్టం అమలు చేయాలి.పై విషయాలపై పత్రికా మిత్రులు ఆలోచించినప్పుడే ప్రజలకు నిజమైన న్యాయం జరుగుతుంది. “ఈ రోజు మనం ప్రశ్నించకపోతే, రేపు ప్రశ్నించడానికి రోడ్డు కూడా మిగలకపోవచ్చు!”మన గ్రామం కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ స్పందించండి.

భూ భారతి సర్వేపక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 27 నవంబర్ (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా కేంద్రంలో గజ్వేల్ మండలం కోమటిబండ గ్రామం మరియు వర్గల్ మండలం సింగాయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రీ – సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దాదాపు 100 సంవత్సరాల క్రితం భూముల సర్వే జరిగిందని మారుతున్న కాలంతో పాటు జనాభా పెరగడం వలన భూములు వాటి సర్వే నంబర్ బై నంబర్లు, హద్దులు గొడవలు, సాంకేతిక సమస్యలు ఇలా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని భూముల భూ భారతి రీ సర్వే ప్రక్రియను చేపట్టిందని తెలిపారు.మీమండలానికి ఒక గ్రామం ఎంపిక చేసుకుని ముందుగా ప్రభుత్వ, అటవీ, ఇరిగేషన్, రైల్వే స్థలాలు సర్వే చేశాకే పట్టా స్థలాలు సర్వే చెయ్యాలని, ప్రతి గ్రామంలో సర్వే నిర్వహణ ముందు రోజున గ్రామసభ లో గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రైతులకు సర్వే నిర్వహణ, వారికి ఉన్న సందేహాలు నివృత్తి చెయ్యాలనిఅధికారులను ఆదేశించారు. అటవీ, ఇరిగేషన్, రైల్వే ఇతరత్ర శాఖల స్థలాలు సర్వే చేశాక ఆయా శాఖల అధికారులతో సంతకం తీసుకోవాలని సర్వే మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు సర్వే నిర్వహణ సమాచారాన్ని రైతులకు రెండు రోజుల ముందుగానే సమాచారం అందించి తప్పనిసరిగా సర్వే జరుగుతున్నపుడు మీ యొక్క భూమి వద్దకు వచ్చేలగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోజువారీగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం జిపిఓ, సర్వే, రెవెన్యూ అధికారులు అధునాతన యంత్రం రోవర్ సహాయంతో ఖచ్చితత్వం పారదర్శకంగా సర్వే చేయాలనిఆదేశించారురైతులతో మాట్లాడుతూ భూములకు శాశ్వత పరిష్కారం అందించడం జరుగుతుందని, మీ భూమి సర్వే చేశాక ఎలాంటి సందేశాలు ఉన్న వెంటనే అధికారులకు తెలిపి మళ్ళీ వెరిఫికేషన్ చేయించుకోవాలని, ప్రతి ఒక్కరు సర్వే నిర్వహణ అధికారులకు సహకరించాలని సూచించారు. అలాగే ఎల్ నీ నో నేపద్యంలో నీటి కొరత చాలా అదికంగా ఉంటుందని రబీ లో వరి కాకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా మండల తహశీల్దార్లు, సర్వేయర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ ప్రతిష్ట మొదటి రోజు హోమము పూజలు కార్యక్రమం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగాపురం 9వ వార్డు లో శివాలయ ప్రతిష్ట మొదటి రోజు హోమము పూజలు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది నీ ఆలయ కమిటీ తెలపడం జరిగింది. భక్తులు అత్యధికంగా వచ్చి వారు దేవుని యొక్క ఆశీస్సులు పొందినారని తెలిపారు మొదటి రోజు హోమం కార్యక్రమంలో 21 జంటలు హోమములో కూర్చుని పూజలు చేయడం జరిగింది. శివాలయంలో శివ పార్వతి ఉత్సాహ మూర్తులు నాగాభరణం కలశం దీపం ప్రమిదలు దార పాత్ర గంట హారతి శివునికి సమర్పించుకున్నారు మొదటగా శివపార్వతుల ఉత్సవ మూర్తులు సన్నాయి మేళంతో ఊరేగింపు త్రికూట ఆలయమునకు చేరుకోవడం జరిగింది. ఈరోజు ఉదయము సుప్రభాతము సేవా గణపతి పూజ పుణ్యా వచనం యాగశాల ప్రవేశం సర్వతో భద్ర మండపం ఆరాధన యంత్రాలకు ప్రత్యేక పూజలు చేయడం హోమం చేయడం జరిగింది. రెండవ రోజు 28/11/2026 న ఉదయం 7గంటలధ్వజస్తంభ ప్రత్యేక యంత్ర పూజలు హోమములు ఉదయం 8 గంటలకు ప్రతి ఇంటి నుండి రాగి చెంబు తోటి రాగి బిందతోటి నీళ్లతో అభిషేకం శివలింగం ధ్వజస్తంభం నంది విగ్రహాలకు నవగ్రహాలకు జలాభిషేకం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు ఊరేగింపు స్వామివారి సేవ ఆరు గంటలకు యంత్ర పూజా కార్యక్రమంలో కలవని ఆలయ కమిటీ తెలపడం జరిగింది. 29వ తారీకు రోజున శివలింగ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం కలదు తదనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం కలదని ఆలయ కమిటీ సభ్యులు తెలియచేయ జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లోజు శ్రీనివాస చారి వేద పండితుల బృందం వార్డ్ కౌన్సిలర్ కందుకూరి సుధామోహన్ మాజీ సర్పంచ్ గుగులోత్ రాజు నాయక్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ శెట్టి వీరేందర్ కోశాధికారి చిట్టిమల్ల శ్రీను ప్రధాన కార్యదర్శి పద్మ ఉపేంద్రమ్మ ఆర్గనైజేషన్ సెక్రటరీ వేల్పుల విష్ణువర్ధన్ శివాలయ నిర్మాణదాత కందుకూరి వెంకన్న స్వర్ణ దంపతులు ఉపాధ్యక్షులు పద్మం చిన్న బిక్షపతి ఉపాధ్యక్షుగంగాధరి యమునా ఆరే అరుణ ఉపాధ్యక్షులు గుగులోతు లక్ష్మణ్ చిట్టిమల్ల వెంకటాద్రి కుసుమ రవీందర్ రెడ్డి చిట్టిమల్ల చిన్న వెంకన్న చిట్టిమల్ల సైదులు మరిపాల చంద్రయ్య దుద్దేల కొమురమ్మ కుసుమ మనోజ్ రెడ్డి వీరమల్ల వంశీ కందుకూరి సుమన్ భక్తులు అత్యధికంగా పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు మహిళా సంఘాలు సమష్టిగా కృషి చేయాలి

బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక



నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) బాల్య వివాహాల నిర్మూలనకు మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో శుక్రవారం జరిగిన బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాల్య వివాహాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి తల్లి దండ్రి తమబాల్య వివాహాల వల్ల ఆడపిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని, వారి విద్య, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని తెలిపారు.ప్రస్తుత సమాజంలో మహిళా సంఘాలు అత్యంత శక్తివంతమైన వ్యవస్థలని, మహిళా సంఘాల సభ్యుల్లో ఉన్న ఐక్యత, నిబద్ధత, సామాజిక బాధ్యత మరే ఇతర వ్యవస్థల్లోనూ అంత సులభంగా కనిపించవని అన్నారు. మహిళా సంఘాలపై ప్రభుత్వం, బ్యాంకులు నమ్మకంతో ఎలాంటి పూచీకత్తు లేకుండానే రుణాలు అందిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో కూడా బాల్య వివాహాలు కొనసాగడం సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు.గతంలో మన పెద్దలకు చిన్న వయసులోనే వివాహాలు జరిగాయని అదే సంప్రదాయాన్ని కొనసాగించకూడదని సూచించారు. కాలం మారుతున్న కొద్దీ పరిస్థితులు, జీవన విధానాలు మారుతున్నాయని, నేటి ఆడపిల్లలకు విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు, సాంకేతిక రంగాల్లో ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం వంటి చట్టాలు సమాజంలోని పిల్లల రక్షణ, భద్రత కోసం రూపొందించబడ్డాయని, వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం చట్టవిరుద్ధమని, బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన ఒక్క అధికారితోనో, ఒక్క శాఖతోనో సాధ్యం కాదని, ప్రతి గ్రామం, పట్టణం, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ ‘ 1098 ‘ కు ఫోన్ చేసి తెలియజేయాలని, సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు, పోలీసు, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖల బృందాలు స్పందించి బాల్య వివాహాన్ని అడ్డుకుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శంకర్, డీఎంహెచ్ ఓ జైచంద్ర మోహన్, డీసీపీయూ సభ్యులు తిరుపతయ్య, కరిష్మా, మిషన్ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఫీల్డ్ లెవల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, డాక్టర్ భాగ్యపతి మల్లేష్ 11 వార్డ్ కౌన్సిలర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్ష్మట్టిపేట్ నవంబర్, 27(విజన్ ఆంధ్ర)జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడంతో పాటు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుంచి ధాన్యం సేకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్ష్మిట్టిపేట మండలం అంకతిపల్లి గ్రామంలో జై హనుమాన్ గ్రామ సంఘం, ఇటిక్యాల గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫలాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తూకం, రికార్డుల నిర్వహణ, గన్నీ బ్యాగుల లభ్యత తదితర అంశాలను పకడ్బందీగా చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని తెలిపారు. ధాన్యం గ్రేడ్ ఏ రకానికి 2 వేల 461 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 441 రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి



రామకృష్ణాపూర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట ఆడుతున్న స్థావరంపై నార్కోటిక్,టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం అర్ధరాత్రి దాడి చేశారు. స్థానిక రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కల గుట్ట సిరామిక్ ఫ్యాక్టరీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. పట్టుబడిన వారిలో నాతడి రామ మహేందర్,మల్ల కేదారి,తూడి శ్రీనివాస్,తాండ్ర సుధాకర్,షేక్ చాంద్ పాషా,గన్నవేని సుధాకర్ ఉన్నారు. వారి నుంచి ఆరు సెల్ ఫోన్లు,25,890 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం రామకృష్ణాపూర్ ఎస్సై జాడి శ్రీధర్ కు అప్పగించారు.

శ్రీ శ్రీ జోగులాంబ అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర మంత్రులు, ఎంపీ ప్రత్యేక పూజలు



ఆలంపూర్ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో)శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ఆలయాల్లో శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి సీతక్క, ఎంపీ మల్లు రవి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంకు చేరుకున్న అతిథులకు అర్చకులు పూర్ణకుంభంతో, మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించిన అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ విశిష్టతను గురించి ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి, స్వామివారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు.అంతకుముందు హరిత హోటల్ వద్ద అతిథులకు పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఆలంపూర్ మండలం బైరంపల్లి గ్రామానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు మంత్రులు సీతక్క, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి ఇండ్ల స్థలాల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు పల సమస్యలపై ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు మధుమోహన్, కృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 5న భారత వైమానిక దళంలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం,

ఇంటర్ నుంచి డిగ్రీ వరకు చదువుతున్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): నవంబర్ 27 భారత వైమానిక దళంలో యువతకు అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు డిసెంబరు 5న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా భారత వైమానిక దళంలో అగ్నివీర్ వాయు, ఎయిర్‌మెన్ తదితర ఉద్యోగ అవకాశాలు, వాటికి అవసరమైన విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక ప్రక్రియ, ఉద్యోగంలో చేరేందుకు అనుసరించాల్సిన విధానాలపై యువతకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి ఈ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ నుంచి డిగ్రీ వరకు చదువుతున్న 16 సంవత్సరాలు పైబడిన అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు కార్యక్రమం గురించి ముందస్తుగా సమాచారం అందించి, వారు పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.భారత వైమానిక దళంలో చేరి దేశ రక్షణలో భాగస్వాములు కావాలనే ఆసక్తి ఉన్న యువతకు ఈ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పిలుపునిచ్చారు.

‘నెవర్ కాంప్రమైజ్’ ప్రచారం ప్రారంభించిన టాటా

హైదరాబాద్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : టాటా టీ చక్ర గోల్డ్ జెమిని ‘మీకు నచ్చిన టీ విషయంలో రాజీ పడొద్దు’ అనే సందేశంతో సరికొత్త ‘నెవర్ కాంప్రమైజ్’ ప్రచారాన్ని ప్రారంభించింది. తెలుగు కుటుంబాల టీ అభిరుచులను ప్రతిబింబిస్తూ, బలమైన రుచి, గాఢమైన సువాసన, స్వచ్ఛతను చాటిచెప్పేలా ‘గజబలం’ కాన్సెప్ట్‌తో ప్రచార చిత్రాన్ని రూపొందించినట్లు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రెసిడెంట్, ప్యాకేజ్డ్ బేవరేజెస్ అండ్ ఆర్గానిక్ ఇండియా శరత్ వర్మ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీమ్ ఆడాసియస్ తోకలసి ఆయన మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన టీని అందించడమే తమ లక్ష్యమని అన్నారు. తెలుగు సినిమా శైలి, అడవి నేపథ్యం, ఏనుగుల సన్నివేశాలతో జెమిని ‘గజబలం’ భావనను ఆకట్టుకునేలా ఆవిష్కరించినట్లు తెలిపారు.
</trans

బాల్య వివాహాలకు స్వస్తి పలకాలి

- బాలల భవిష్యత్తును కాపాడాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : బాల్య వివాహాలు సమాజానికి పెను శాపమని, వాటిని పూర్తిగా నిర్మూలించి బాలల బంగారు భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు పేర్కొన్నారు. అంతర్జాతీయ బాల్య, ముందస్తు మరియు బలవంతపు వివాహాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు శుక్రవారం వనపర్తి పట్టణంలోని మామ్స్ విజన్ స్కూల్‌లో ప్రత్యేక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ?ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల బాలికలు విద్యకు దూరమవడమే కాకుండా, తీవ్రమైన శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను ఆయన విద్యార్థులకు వివరంగా బోధించారు. బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేస్తూ, 'బాల్య వివాహాల నిరోధక చట్టం'లోని కఠిన నిబంధనలు, శిక్షల గురించి అవగాహన కల్పించారు. బాలికల హక్కులను పరిరక్షించడంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చైతన్యవంతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు లేదా 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్)కు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లా గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఇక భయం లేదు..

- "ఈపీఎఫ్" తో బీమా," ఈఎస్ఐ" తో ఉచిత వైద్యం



ములుగు నవంబర్ 27, విజన్ ఆంధ్ర ప్రతినిధి : పారిశుద్ధ్య, కాంట్రాక్ట్ కార్మికులకు "ఈపీఎఫ్", "ఈఎస్ఐ " హక్కులపై ములుగులోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ప్రతిపక్ష కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. మున్సిపాలిటీకి చెందిన 80 మందికి పైగా, ఇతర సంస్థల 60 మందికి పైగా కార్మికులు హాజరయ్యారు.కార్మికుడి వేతనం నుంచి 12 శాతం, యాజమాన్యం నుంచి అంతే మొత్తం "ఈపీఎఫ్" ఖాతాలో జమ అవుతుంది. దీంతో భవిష్యత్తులో భారీ పొదుపు సమకూరుతుంది. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే " ఈ డి ఎల్ ఐ" పథకం కింద కుటుంబానికి రూ.2.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుంది. అత్యవసరంలో పాక్షిక ఉపసంహరణకు అవకాశం ఉంది. "ఈ ఎస్ ఐ " కార్డుతో కార్మికుడితో పాటు కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ ఉచిత వైద్యం, అనారోగ్య సెలవుల్లో వేతన భృతి, ప్రసూతి ప్రయోజనాలు లభిస్తాయి. మున్సిపాలిటీగా మారిన తర్వాత పని భారం పెరిగిందని, దానికి తగ్గ వేతన పెంపు కోసం కార్మికులంతా యు ఏ ఎన్ పొంది, సంఘటితంగా పోరాడాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కౌన్సిలర్లు బైకాని సునీత, గంద్రకోట వాణి కుమార్, పద్మ వేణుగోపాల్ చారి, అనూష సాగర్, సీనియర్ సిటిజన్ భాసాని రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు వద్దు.. చదువే ముద్దు

- ప్రేమలత, ఓంకార్



ములుగు, నవంబర్ 27 : విజన్ ఆంధ్ర ప్రతినిధి : బాల్యవివాహాలు లేని సమాజం కోసం అందరూ కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, కోనేరు సంస్థ ప్రతినిధి ఓంకార్ పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు లేని భారతదేశ నిర్మాణం లక్ష్యంగా జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ములుగు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో, కోనేరు స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించారు. బండారుపల్లి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిప్రేమలతలి మాట్లాడుతూ, బాల్యవివాహాలు బాలల హక్కులకు భంగం కలిగించడమే కాకుండా చదువు, ఆరోగ్యం, భవిష్యత్తును దెబ్బతీస్తాయని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అందరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. అత్యవసరంలో బాలల సహాయ కేంద్ర సంఖ్య 1098, 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. లిఓంకార్‌లి మాట్లాడుతూ, చిన్న వయసులో పెళ్లి కాదు, చదువే పిల్లల భవిష్యత్తుకు బాట అని, ప్రతి విద్యార్థి తన తోటి విద్యార్థులకు ఈ విషయాన్ని తెలియజేసి బాల్యవివాహాలు జరగకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. శిశు అభివృద్ధి పథక అధికారి శిరీష, జిల్లా ప్రధాన న్యాయ సహాయ అధికారి మేకల మహేందర్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగ ఉప నిరీక్షకుడు సత్తయ్య, కోనేరు సంస్థ నిర్దేశకుడు సలీం మాట్లాడుతూ, బాల్యవివాహం చట్టరీత్యా నేరమని, సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు దేవకీ, నర్మదా బాయి, రక్షణ అధికారి హరికృష్ణ, సఖి కేంద్ర నిర్వాహకురాలు లావణ్య, సలహాదారుడు నరేష్, కౌన్సిలర్ సంధ్య, కోనేరు సంస్థ ప్రతినిధులు నితిన్, రమేష్, రాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూడలేని కబోదులు బీఆర్ఎస్ నేతలు

- ముష్మేపల్లి కుమార్ గౌడ్ సర్పంచుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు



ములుగు నవంబర్ 27 , విజన్ ఆంధ్ర ప్రతినిధి: మంత్రి సీతక్క చేసిన అభివృద్ధిని చూడలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముశ్మిపెల్లి కుమార్ గౌడ్ అన్నారు. మల్క రమేష్ ను బహిరంగ చర్చకు ఆహ్వానించారు. ములుగు పట్టణానికి రూ.60 కోట్లు, విలీన గ్రామాలకు రూ.8.50 కోట్లు, రూ.143 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్, సాగునీటికి రూ.200 కోట్లు, నియోజకవర్గానికి 5 వేలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు, రామప్ప అభివృద్ధికి రూ.13 కోట్లు తీసుకొచ్చిన ఘనత సీతక్కదేనని చెప్పారు. మేడారం, రామప్ప, లక్నవరం టూరిజం అభివృద్ధి, డిసెంబర్ 1 నుంచి గ్రామీణ అభివృద్ధి డ్రైవ్, వెంకటాపురంలో రూ.99 లక్షల పనులు, మహిళా సంఘాలకు ఉపాధి, ఉచిత బస్సు, సన్న బియ్యం వంటి పథకాలే అభివృద్ధికి నిదర్శనమని అన్నారు. విమర్శించే ముందు బహిరంగ చర్చకు వచ్చి ప్రజా కోర్టులో తేల్చుకోవాలని, మంత్రికి, ప్రజలకు క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా రావాలని శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

- కేసు నమోదు చేసుకొని విచారిస్తున్న పోలీసులు



భూపాలపల్లి జిల్లా (మహాముత్తారం) 27 నవంబర్ విజన్ ఆంధ్ర : భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యనమనపల్లికి గ్రామానికి చెందిన అట్టెం సారయ్య (40) గుర్తు తెలియని వాహనం ఢీ కొనుడుతో అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితే సమ్మక్క వెంకటయ్య దంపతుల ఐదుగురు సంతానం కాగా అందులో ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు వీరిలో అందరికన్నా పెద్ద కుమారుడు అట్టెం సారయ్య కుల వృత్తి దృశ్య చెరుకు వెళ్లి చాపలు పట్టి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడని స్థానికులు తెలిపారు, ఈ ఘటనతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సారయ్యకు భార్య ఒక కూతురు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి వివరాలు తెలుసుకుంటున్నారు. మృతి చెందిన సారయ్యను భూపాలపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రికి తరలించారు.

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు..!

- పారిశుద్ధ్య మహిళా కార్మికులకు సుమారు 1000 చీరల పంపిణీ..!

- సేవాభావంతో వేడుకలు నిర్వహించిన సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి దంపతులు..!



కాప్రా/ఓ.యు, నవంబర్ 27, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కుషాయిగూడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. శుక్రవారం కుషాయిగూడలోని సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలు ఉత్సాహ భరిత వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డితో కలిసి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలకు కేక్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం.ఎం.సీ) కాప్రా సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సుమారు 1000 చీరలను పంపిణీ చేశారు. నిత్యం ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా కార్మికులను గుర్తించి వారికి చీరలు అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమంగా నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా కుషాయిగూడ పోలీసులు, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ యజమానులు, కాప్రా పాత్రికేయ మిత్రులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, నాయకులు, కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు కొండంత బలమని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు అందిస్తున్న సేవలు, నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజలకు సేవ చేసే నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, గొల్లూరి అంజయ్య, కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి, మురళి పంతులు, బేతాళ బాలరాజు, గంప కృష్ణ గుప్తా, విక్రమ్, షేర్ మణెమ్మ, శిరీష రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రమేష్ యాదవ్, కనకయ్య, బాలాజీ, దొంతం చంద్రశేఖర్, యాదగిరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వేడుకలను విజయవంతం చేశారు.

దోమల నివారణకు ఐదు సూత్రాలు

- ప్రత్యేక కార్యాచరణకు ఎంఎంసీ శ్రీకారం

- ఎం ఎం సి కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు..!

- డిసి రవీందర్ సాగర్ నేతృత్వంలో ఫ్రైడే ఫ్రైడే

- కాప్రా జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు అవగాహనలి కార్యక్రమం..!



కాప్రా/ఓ.యు,నవంబర్ 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి) :

వానాకాలం ముగిసినా దోమల బెడద తగ్గడం లేదు.ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉండే నీరు,పనికి రాని వస్తువులు దోమల పెరుగుదలకు కారణమవుతున్నాయి. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టేందు కు మల్కాజిగిరి నగర పాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణ
ప్రారంభించింది.దోమలనివారణకు 'చెక్-5' పేరుతో ప్రజలకు అవగాహన కల్పిస్తోంది.ప్రతి ఇంటి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించవచ్చని
సూచిస్తోంది.అధికారులు,మూడు జోన్ల ఎంటమాలజీ సిబ్బందికి శిక్షణఇస్తున్నారు.

పత్రాలివే..!

నీటిని నిల్వ చేసే పాత్రలు:
బకెట్లు,డ్రమ్ములు,నీటి తొట్టెలు,కుండలు వంటి వాటిలో నీరు నిల్వ ఉంచకుండా చూడాలి.
పాత్రలనుఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలి.
పూల కుండీల కింద ట్రేలు:
పూల కుండీల కింద నీరు నిల్వ ఉండే ట్రేలను తరచూ శుభ్రం చేయాలి.నిల్వ నీరు దోమలకు ఆవాసంగా మారకుండా జాగ్రత్త పడాలి.
కూలర్లు,ఎయిర్ కూలర్లు:
కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి,వాటిని శుభ్రంగా ఉంచాలి. నీరునిలిచే ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంద కుండా చర్యలు తీసుకోవాలి.
పాత టైర్లు:
ఉపయోగంలో లేని పాత టైర్లలో వర్షపు నీరు నిల్వ లేకుండాచూడాలి.
వాటిని ఇంటి పరిసరాల్లో పడేయకుండా తొలగించాలి.
ఇతర నీటి నిల్వ వస్తువులు:
కొబ్బరిచిప్పలు,పాతబాటిళ్లు,ప్లాస్టిక్ వస్తువులు, పగిలిన కుండలు
తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్త పడాలి.
మూడు పనులు..!
దోమల నివారణకు 'క్లియర్ - క్లీన్ కవర్' అ మూడు సూత్రాలను పాటించాలని ఎంఎంసీ ప్రజలకు అవగాహన కలిగిస్తోంది.
ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలి. ఐదు సూత్రాల గోడపత్రిక ఆవిష్కరించిన
క్లీన్ :
నీటి పాత్రలు,కూలర్లు పూలకుండీలను తరచూ శుభ్రం చేయాలి.
కవర్:
నీటి నిల్వ పాత్రలను మూతలతో కప్పి ఉంచాలి.



ప్రజల భాగస్వామ్యం అవసరం:
వినయ్ కృష్ణారెడ్డి, కమిషనర్,ఎంఎంసీ
దోమల నివారణ కేవలం మలేరియా సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని,ప్రతి కుటుంబం తమ పరిసరాలను పరిశు భ్రంగాఉంచుకోవాల్సిన అవసరం ఉంది.
ప్రజలు తమ ఇళ్లల్లో కాకుండా ఖాళీ స్థలాలు,కాలనీ పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి. ప్రజలందరి భాగస్వామ్యంతోనే దోమల హిత, ఆరోగ్యకరమైన మల్కాజిగిరిని నిర్మించుకోవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈ ఎస్ డబ్ల్యూ ఎం రవి కుమార్, ఎంటమాలజీ ఏఈ డి. రమేష్,పంపుగూడ డివిజన్ ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ కె.విజయ్ కుమార్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విదేశాలలో ఉద్యోగ అవకాశాల కోసం టామ్ కామ్ ద్వారా ఉచిత శిక్షణ

- ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

- అవగాహన సదస్సులో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 27 :(విజన్ ఆంధ్ర) విదేశాలలో ఆకర్షణీయమైన వేతనాలతో కూడిన ఉద్యోగాలు పొందేందుకు వీలుగా అర్హులైన యువతీ, యువకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టామ్ కామ్ ద్వారా ఉచితంగా అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. టామ్ కామ్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, శిక్షణ తరగతులపై పాలిటెక్నిక్, ఐ.టీ.ఐ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాల ఆడిటోరియం హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, విదేశాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వీలుగా టామ్ కామ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి తెలియజేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇప్పటికే అనేక మంది జర్మనీ, ఆస్ట్రేలియా, జపాన్, ఐర్లాండ్, ఇజ్రాయెల్, యూ.కే, యూరప్, సౌదీ అరేబియా, ఫిజీ వంటి అనేక దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందారని అన్నారు. విదేశాలలో ఆకర్షణీయమైన వేతనాలతో కొలువులు పొందిన అభ్యర్థులు వీడియో క్లిప్ ల ద్వారా తమ అనుభవాలను పంచుకోగా, ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. టామ్ కామ్ ద్వారా శిక్షణ అందించి తమకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా పరిపూర్ణమైన ఉద్యోగ భద్రతతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామని వారు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. జర్మనీ తదితర దేశాల్లో నర్సింగ్, కార్పెంటర్, ఫిజియోథెరపి వంటి అనేక రంగాలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉండడంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశాలతో ఉద్యోగాల కల్పన కోసం ఒప్పందం చేసుకుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. అభ్యర్థులకు ఉచితంగా జర్మనీ తదితర భాషలలో శిక్షణ అందించేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. శిక్షణ అందించిన మీదట, ఉత్తీర్ణులు అయిన వారికి వీసాను సమకూర్చి విదేశాలలో ఆకర్షణీయమైన వేతనంపై ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థిని విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థులకు అవసరమైన అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, తాము పని చేసే ఉద్యోగాలలో రాణించాలంటే భాషపై పట్టు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే విధుల్లో రాణించగల్గుతారని అన్నారు. కెరీర్ లో చక్కటి ఎదుగుదలకు భాషా ప్రావీణ్యం ఎంతో దోహదపడుతుందని, మానసిక వృద్ధికి కూడా ఉపకరిస్తుందని పేర్కొన్నారు. కలెక్టర్ గా ఈ ప్రాంత ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలనే తపనతో తాను కూడా ఎంతో ఇష్టంతో తెలుగు నేర్చుకున్నానని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇతోధిక తోడ్పాటును అందిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టామ్ కామ్ ద్వారా అందించే శిక్షణ తరగతులు, వివిధ కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు వీలుగా పాలిటెక్నిక్ కాలేజీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్ భుజంగరావు, నుడా చైర్మన్ కేశవేణు, తెలంగాణ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు సీహెచ్.రజనీకాంత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా ఉపాధి కల్పన, శిక్షణ అధికారిణి విజేత, జర్మనీ భాషా బోధకుడు ధీరజ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ కళాశాలల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ ఆర్చ్ నిర్మాణానికి సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అండ!

- జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతర్

- ఆర్చ్ నిర్మాణం ఆపేదెవరు?

- సర్పంచ్ వ్యాఖ్యలతో కలకలం

- నోటీసులు జారీ చేయమన్న జిల్లా అధికారులు..

- పట్టించుకోని కార్యదర్శి!



కొండాపూర్ (విజన్ ఆంధ్ర): నవంబర్ 27 : కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామ శివారులో శ్రీనిధి రఘునాథ్ డెవలపర్స్ వెంచర్లలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన పంచాయతీ అధికారులే వాటికి అండగా నిలుస్తున్నారు. శ్రీనిధి రఘునాథ్ డెవలపర్స్ వెంచర్లో జరుగుతున్న ఆర్చ్ నిర్మాణ పనుల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నిర్మాణ పనులను నిలిపివేయాల్సిన గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతర్!

వెంచర్లో జరుగుతున్న ఆర్చ్ నిర్మాణ పనులపై జిల్లా అధికారులు స్పందించి, సంబంధిత పంచాయతీ కార్యదర్శికి రెండు, మూడు నోటీసులు జారీ చేయాలని ఆదేశించినట్లు సమాచారం. అయినప్పటికీ నోటీసుల జారీలో కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారుల ఆదేశాలనే అమలు చేయకపోవడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఆర్చ్ నిర్మాణం ఆపేదెవరు?

ఆర్చ్ నిర్మాణ పనులను ఆపడానికి ఎవరు వస్తారో చూస్తానంటూ గ్రామ సర్పంచ్ వ్యాఖ్యానించినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ వ్యాఖ్యలు నిజమైతే, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిధి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వెంచర్ డెవలపర్స్‌కు పంచాయతీ అండదండలు

శ్రీనిధి రఘునాథ్ డెవలపర్స్ వెంచర్లో ఆర్చ్ నిర్మాణ పనుల విషయంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయంటే, వెంచర్ నిర్వాహకులకు పంచాయతీ స్థాయిలో సహకారం అందుతోందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి!

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గ్రామాల్లో నిబంధనలకు విలువ లేకుండా పోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, ఆర్చ్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులను పరిశీలించాలని, నోటీసుల జారీలో జరిగిన జాప్యంపై విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే జిల్లా అధికారుల ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శితో పాటు, నిర్మాణ పనులకు మద్దతు తెలిపినట్లు వస్తున్న అంశాలపై గ్రామ సర్పంచ్ పాత్రను కూడా పరిశీలించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశాలు అమలవుతాయా? అక్రమ ఆర్చ్ నిర్మాణానికి అడ్డుకట్ట పడుతుందా? లేక వెంచర్ నిర్వాహకులకు పంచాయతీ అండదండలు కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

కరువు ప్రకటించడంతోనే ప్రభుత్వ బాధ్యత ముగిసిపోయిందా!

నాంపల్లి, నవంబర్, 27(విజన్ ఆంధ్ర):నల్గొండ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని బీజేపీఎం నాయకుడు నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు. కరువు ప్రకటించడంతోనే ప్రభుత్వ బాధ్యత ముగిసిపోయిందా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో నల్గొండ జిల్లాలో కరువు పరిస్థితులు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు, బావుల్లో నీటిమట్టం తగ్గి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోతూ రైతులు పెట్టుబడులు కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం స్పందిస్తున్న తీరు ఏమాత్రం సంతృప్తికరంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాలను సమగ్రంగా అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, తాగునీటి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రకటనలకే పరిమితం కాకుండా కరువు బాధిత రైతులను ఆదుకునేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని నాంపల్లి సతీష్ ప్రభుత్వాన్ని కోరారు.

రాజంపేట గ్రామపంచాయతీలో డిప్యూటీ కమిషనర్ పర్యటన



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర) : పంచాయతీరాజ్ కమిషనర్, సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ సుధాకర్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రాజంపేట నూతన గ్రామపంచాయతీలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజంపేటలోని జూబ్లీ మార్కెట్‌లో చికెన్, మటన్, ఫిష్ మార్కెట్లను, ఇంకుడు గుంతలను పరిశీలించారు. అలాగే ప్రధాన రహదారి డివైడర్లను, గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాలను కాలినడకన పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన VB G RAM G (ఉపాధి హామీ పథకం) పనులను కూడా పరిశీలించారు. ఈ పర్యటనలో రాజంపేట సర్పంచ్ బుర్సా పోచయ్య, ZPCEO లక్ష్మీనారాయణ , DPO భిక్షపతి గౌడ్ , DLPO ఉమర్ హుస్సేన్ , MPDO శ్రీనివాస్, MPO మౌనిక , వార్డు సభ్యుల జిల్లా అధ్యక్షుడు గులాం జావిద్, కొమరం వేణు, జబరి కిషోర్, తిరుసుల నానయ, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, బిల్ కలెక్టర్ నాగేందర్ మరియు గ్రామపంచాయతీ MPW వర్కర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 27 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి, వారి చదువు, అవగాహన స్థాయి, నేర్చుకునే సామర్థ్యాలు, వారికి కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. గ్రామంలో భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించడం, వర్షపు నీటిని సంరక్షించడం లక్ష్యంగా చేపడుతున్న వాటర్ రీఛార్జ్ స్ట్రక్చర్ నిర్మాణ పనులను ప్రారంభించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇటువంటి నిర్మాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని, పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు అందే ప్రయోజనాలను వివరించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, ఎ.పి.ఓ. బాలయ్య, ఎ.పి.ఎం. సంతోష్, గ్రామ సర్పంచ్ జాడి లక్ష్మి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27(విజన్ ఆంధ్ర) : రాంజీగూడ గ్రామస్తులకు ధనోరా గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న పునరావాస కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని కెరమెరి మండలం ధనోరా గ్రామ శివారులో ఏర్పాటుచేసిన పునరావాస ప్రదేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమరం భీమ్ ప్రాజెక్టు నిర్మాణంలో బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన రాంజీగూడా గ్రామస్తులకు ధనోరా గ్రామం వద్ద పునరావాసం కల్పించడం జరిగిందని, గ్రామస్తులను పునరావాస కాలనీకి తరలించేందుకు కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెట్ల పొదలు చదును చేసి ప్లాట్లు చేయాలని, సి.సి. రహదారులు, మురుగు కాలువలు, విద్యుత్ లైన్, మిషన్ భగీరథ త్రాగునీరు అందించేందుకు ట్యాంకు నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. పనులను చేపట్టి నిర్దిష్ట గడువులోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఉత్తం జాడే, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. వినయ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డా. కొత్తపల్లి శ్రీనివాస్‌కు ఘన సన్మానం గోశాల ఉపాధ్యక్షుడిగా నియామకం.. డొనేషన్ డబ్బాల ఆవిష్కరణ



కాగజ్‌నగర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్‌పై ఉన్న శ్రీకృష్ణ గోశాల కమిటీలో ఉపాధ్యక్షుడిగా నియమితులైన డా. కొత్తపల్లి శ్రీనివాస్‌ను గోశాల అధ్యక్షుడు సుర పరమేశ్వర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీలో నూతనంగా ఎన్నికైన ఇతర సభ్యులను కూడా సత్కరించారు. గోశాల కమిటీలో జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన ప్లోలోజు శ్రీనివాస్‌తో పాటు సభ్యులుగా ఎన్నికైన ఠాక్రే జైపాల్, దరని రవిని కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రధాన కార్యదర్శి పోతురాజుల లక్ష్మణ్, కోశాధికారి బంకట్ అసావా, కమిటీ సభ్యులు, గో సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోశాల నిర్వహణ, గో సేవా కార్యక్రమాలకు ప్రజల సహకారం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన డొనేషన్ డబ్బాలను ఆవిష్కరించారు. గోశాల అభివృద్ధికి దాతలు, గో సేవకులు ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పవిత్రమైన గో సేవా కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసిన గోశాల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గోశాల అభివృద్ధికి, గో సేవా కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 27 విజన్ ఆంధ్ర : పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత విధివిధానాలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు, పెండింగ్ దరఖాస్తులు, వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించి, వివిధ రెవెన్యూ అంశాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. హైకోర్టు కేసులకు సంబంధించి సి.సి.ఎం.ఎస్. స్థితిగతులు, ఎ.ఎస్.డి.డి. రోజువారీ నివేదికల పరిష్కారం, భూభారతి పాత, కొత్త పెండింగ్ దరఖాస్తులు, జీ.ఓ.ఎం.ఎస్. నం. 58, 59 క్రింద భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తులు, భూదాన్ భూములు, మీ-సేవ ధృవీకరణ పత్రాల పెండింగ్ దరఖాస్తులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి కరుణాకర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, డి.సి.ఎం.ఎస్. లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేసి, కొనుగోలు ప్రక్రియ సజావుగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహాలు లేని జిల్లాగా వరంగల్‌ను తీర్చిదిద్దాలి

- బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27(విజన్ ఆంధ్ర) ;
వరంగల్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు బాల రక్షా భవన్ ఆధ్వర్యంలో "బాల వివాహ ముక్త్ భారత్" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్య ప్రోత్సాహం, బాలల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. బాలికలు చిన్న వయసులోనే వివాహ బంధంలోకి వెళ్లకుండా, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల విద్యకు ప్రాధాన్యతనిస్తూ, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, వివాహం చేసుకునే వ్యక్తులకు శారీరక, మానసిక పరిపక్వతతో పాటు బాధ్యతలను స్వీకరించే సామర్థ్యం అవసరమని తెలిపారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలల ఆరోగ్యం, విద్య, మానసిక వికాసం తీవ్రంగా ప్రభావితమవుతాయని పేర్కొన్నారు. బాల్యంలోనే వివాహం చేయడం ద్వారా పిల్లల బాల్యాన్ని, స్వేచ్ఛను, భవిష్యత్తును మనమే దూరం చేసిన వారమవుతామని అన్నారు.బాల్య వివాహం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, అది బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు సమాజ అభివృద్ధికి సంబంధించిన తీవ్రమైన సామాజిక సమస్య అని కలెక్టర్ వివరించారు. బాలికలు చదువుకొని ఆత్మవిశ్వాసంతో, ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతోపాటు, గ్రామస్థాయిలో నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు.వరంగల్ జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువత మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వంచనగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినులు బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బాలికల విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రదర్శించిన నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థినులు అందించిన సందేశం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ కె. వసుధ, సభ్యులు షాహిదా బేగం, డిసిపిఓ కళ్యాణి, షేర్ ఎన్జీవో సిబ్బంది జన్ను ప్రభాకర్, కల్పన, ప్రశాంతి , బాల రక్షా భవన్ సిబ్బంది రాజుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సహాయక ఉపకరణాలు అందించేందుకు చర్యలు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో అలింకో సహకారంలో ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అర్హులైన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచిత సహాయక ఉపకరణాలు అందించేందుకు నిర్ధారణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు.శుక్రవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని సాయి గార్డెన్స్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అలింకో సంస్థ సహకారంతో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. నిర్ధారణ శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి శిబిరానికి వచ్చిన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులకు వివిధ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన సహాయక ఉపకరణాల కోసం అర్హులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్ధారణ పరీక్షల అనంతరం అర్హులుగా గుర్తించిన వారికి త్వరలోనే అవసరమైన సహాయక ఉపకరణాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.శిబిరానికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసి పరీక్షల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, మండల ప్రత్యేక అధికారి కమలాకర్ రెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, సిడిపివోలు స్వరూప, సింధు రాణి, ఎఫ్ఆర్ వో రవికృష్ణ, ఇతర అధికారులు, అలింకో ప్రతినిధులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్ల కదలికల పై కామారెడ్డి పోలీస్ నజర్...

- కామారెడ్డి ఎస్పీ కార్యాలయం లో నేరాలు, డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై రివ్యూ

- ఆపరేషన్ కవచ్ నిర్వహణపై ఎస్పీ రాజేష్ చంద్ర ను అభినందించిన - డిజిపి సివి ఆనంద్

- కామారెడ్డి జిల్లా పోలీసుల పనితీరుపై రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు ప్రశంసలు





కామారెడ్డి బ్యూరో నవంబర్ 26 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా పోలీసుల పనితీరు బాగుందని అభినందిస్తూనే.. నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని డిజిపి సివి ఆనంద్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కామారెడ్డి జిల్లాలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. డ్రగ్స్ నిర్మూలన, ఆన్‌లైన్ బెట్టింగ్ కట్టడి, పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది కొరతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గతంలో నక్సలైట్ ప్రభావంతో అల్లకల్లోలంగా ఉన్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా.. ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన పోలీస్ శాఖ ప్రధాన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత, విధుల సర్దుబాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. బాన్సువాడ రూరల్, కామారెడ్డి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. కొత్త జిల్లాల్లో మహిళా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని అభిప్రాయపడ్డారు.ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ వ్యసనాలకు బానిసలవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని.. రెండోసారి పట్టుబడితే వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖలో అవినీతికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భూ వివాదాల విషయంలో ఇరువర్గాలను ఒకేసారి విచారించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పోలీసులకు సూచించారు.రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఇంకుడు గుంతలను త్వరగా పూర్తి చేయాలి: ఎంపీడీవో



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 27(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పాఠశాలలో జలసిరి కార్యక్రమం లో భాగంగా.. స్థానిక ఎంపిడిఓ మాలోతు శంకర్ స్థానిక పాఠశాల లో నిర్మిస్తున్న. ఇంకుడు గుంతను పరిశీలించారు... మంజూరైన ఇంకుడు గుంతలను త్వరగా పూర్తిచేయాలని.. స్థానిక సర్పంచ్ చీదురు శంకర్. పంచాయతీ కార్యదర్శి రఘు కు సూచించారు..ఈ కార్యక్రమంలో ఎంఈఓ భిక్షపతి , హెచ్ఎం వెంకట్రామ్ రెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మిషన్ భగీరథ కార్మికుల నిరవధిక సమ్మె ఏజెన్సీల శ్రమదోపిడీని అరికట్టాలి

- వేతన బకాయిలు చెల్లించాలి..

- పూర్తి వేతనంపై ఈపీఎఫ్, ఈఎస్ఐ జమ చేయాలి



కాగజ్ నగర్ నవంబర్ 27 (.విజన్ ఆంధ్ర) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మిషన్ భగీరథ కార్మికులు శుక్రవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. గురువారం మాణిక్‌గూడ డబ్ల్యూటీపీ వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం సమర్పించినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ తెలిపారు. ఎల్ అండ్ టీ, రాఘవ, మెగా, సురక్ష, స్టాండర్డ్ ఇన్‌ఫ్రా తదితర ఏజెన్సీలు కార్మికులను శ్రమదోపిడీకి గురిచేస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎస్ఎస్ఆర్ ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని, పూర్తి వేతనంపై ఈపీఎఫ్, ఈఎస్ఐ జమ చేయడం లేదని ఆరోపించారు. కార్మికులకు జీతం స్లిప్పులు అందించడం లేదని, గత నెలల నుంచి వేతన బకాయిలు కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ సెగ్మెంట్ పరిధిలోని అన్ని ఏజెన్సీల్లో ఇదే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తాగునీటి పరిస్థితి తీవ్రంగా ఉందని, సమ్మె కారణంగా ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలిగే అవకాశం ఉందని కార్మికులు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిసినా, తమ సమస్యల పరిష్కారానికి మరో మార్గం లేక సమ్మెకు దిగాల్సి వచ్చిందని వివరించారు. ఎమ్మెల్సీ దండే విఠల్ జోక్యం చేసుకుని ఈఈ, ఎస్ఈ, సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరిస్తే వెంటనే సమ్మె విరమించి, ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందించేందుకు విధుల్లో చేరుతామని కార్మికులు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ దండే విఠల్ కార్మికుల సమస్యలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో యూనియన్ నాయకులు ఎమ్మెల్సీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కే జంషద్, జిల్లా కార్యదర్శి ఎస్‌కే షకీర్ తదితరులు పాల్గొన్నారు.

నజ్రుల్ నగర్‌లో సామూహిక మరుగుదొడ్ల ప్రారంభం

- నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు



కాగజ్‌నగర్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో రూ.3 లక్షల వ్యయంతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల కాంప్లెక్స్‌ను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి గ్రామ సర్పంచులు చొరవ తీసుకోవాల

ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 27:(విజన్ ఆంధ్ర) : 2026 సంవత్సరం ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన చోట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి లతో కలిసి జిల్లా పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, ఐ.కె.పి. అధికారులు, రైస్ మిల్లర్లతో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కొరకు అవసరమైన చోట ఐ.కె.పి., ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద మద్దతు ధర ఫ్లెక్సీలు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, డ్రయ్యర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో జాప్యం చేయకూడదని తెలిపారు. రైస్ మిల్లర్లు అగ్రిమెంట్లు, బ్యాంకు గ్యారంటీ వివరాలు త్వరగా సమర్పించాలని, గత రబీ సీజన్ సి.ఎం.ఆర్. బియ్యాన్ని త్వరగా అందించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిత్ అలీ, జిల్లా మేనేజర్ రజిత, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

చింత నెక్కొండలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం..

- పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం!



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 27(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లాలో పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ళీ) లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆశీస్సులతో, వర్ధన్నపేట నియోజకవర్గశాసనసభ్యులు లిశ్రీ కె.ఆర్ నాగరాజు చొరువతో చింత నెక్కొండ గ్రామానికి చెందిన తూర్పాటి రామక్కమహమ్మద్ సలీమా-గౌస్‌లి లకు మంజూరైన చెక్కులను పర్వతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి చౌటపల్లి చైర్మన్ అత్తి కుమారస్వామి ,చింత నెక్కొండ గ్రామ సర్పంచ్ గాడుదుల రమేష్ యాదవ్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దబ్బేట నర్సయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ఎంతో భరోసానిస్తుందన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ కి మరియు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పేరాల కవిత దేవేందర్‌రావు, పీఏసిఎస్ డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె పార్టీ గురువా రావు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

- మండల వ్యవసాయ అధికారి ఎండి జావిద్ ఖాన్



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 27(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యాసంగి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎండి జావిద్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండకపోవచ్చని, సాగునీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వరి పంటకు అధిక నీరు అవసరమవుతున్నందున యాసంగిలో వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండించే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా పెసర, ఃరీ,రీరీ 6కంది, జొన్న, రాగి, నువ్వులు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అదేవిధంగా వానాకాలం పంట కోత అనంతరం పొలాల్లో మిగిలిన పంట అవశేషాలను కాల్చవద్దని, వాటిని నేలలో కలియదున్నడం ద్వారా భూసారాన్ని, నేలలోని మిత్ర సూక్ష్మజీవులను కాపాడుకోవచ్చని వివరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు నేల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవికుమార్, దీక్షిత్ కుమార్ మరియు కల్లెడ గ్రామ రైతులు పాల్గొన్నారు.

జమాల్‌పురంలో ఘనంగా బాల్య వివాహ నిర్మూలన దినోత్సవం

- బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 27(విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ బాల్య వివాహ నిర్మూలన దినోత్సవం సందర్భంగా, భారత ప్రభుత్వం ప్రారంభించిన లిబాల్ వివాహ ముక్త్ భారత్ (డీఎవీడీ)లి కార్యక్రమంలో భాగంగా జమాల్‌పురం గ్రామంలో సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహ రహిత దేశంగా తీర్చిదిద్దడమే ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ జున్ను కనకయ్య యాదవ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, లి"బాల్య వివాహం వద్దు – బాలిక విద్య ముద్దు"లి అని పిలుపునిచ్చారు. బాల్య వివాహం అంటే ఒక బిడ్డ భవిష్యత్తును చిన్న వయసులోనే తుంచివేయడమేనని, ఆడబిడ్డ భారం కాదు, ఇంటి వెలుగు అని అన్నారు. బాల్య వివాహం వల్ల బిడ్డ చదువు ఆగిపోతుందని, ఆరోగ్యం దెబ్బతింటుందని, కలలు కల్లలుగానే మిగిలిపోతాయని, ఇది చట్టరీత్యా నేరం మాత్రమే కాదు, మానవ హక్కులకు భంగం కూడా అని వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ లిజమాల్‌పురం గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగాలి తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఎక్కడైనా బాల్య వివాహ ప్రయత్నం జరుగుతుందని తెలిస్తే వెంటనే తెలియజేయాలని కోరారు. అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని, ఇదే చట్టమని, ఇదే ధర్మమని ఆయన స్పష్టం చేశారు. బాల్య వివాహాలను అరికట్టి, ఆడబిడ్డలను చదివించి, వరకట్నం లేని సమాజాన్ని నిర్మించాలని ఈ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వాలంటీర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ మహిళలు, యువతీ యువకులు పెద్ద ఎత్తు న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలోపేతం చేయాలి: జగ్గారెడ్డి

- కిషన్ రెడ్డి పాదయాత్ర ఎన్నికల స్టంట్

-డ్రగ్స్‌పై సీఎం రేవంత్ ఉక్కుపాదం



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. ఇన్‌చార్జి బీఎం సందీప్‌ను కలిసిన ఆయన, తెలంగాణలో పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ప్రజలకు, కార్యకర్తలకు చేయాల్సిన పనుల్లో పెండింగ్ అంశాలను పరిశీలించి పరిష్కరించాలని సూచించినట్లు తెలిపారు. ఇన్‌చార్జి సందీప్‌తో రాజకీయ చర్చలు జరపలేదని, తనకు వ్యక్తిగతంగా ఎలాంటి ఫిర్యాదులు లేవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేత కిషన్ రెడ్డి పాదయాత్రపై విమర్శలు గుప్పిస్తూ, ఇది ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న ప్రచార యాత్ర మాత్రమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టారని, ఎంతటి వారైనా డ్రగ్స్ వ్యాపారంలో ఉంటే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారని అన్నారు. నార్కోటిక్స్, ఈగల్ టీమ్‌ల ద్వారా డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కాలేరంటూ బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదమని జగ్గారెడ్డి అన్నారు. పదవులు బీజేపీ నేతలకు కొత్త కావచ్చని, రాహుల్ గాంధీ కుటుంబానికి కాదని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సహా పార్టీ నాయకులంతా పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో 14 లేదా 20 ఎంపీ స్థానాలు గెలవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బీజేపీ శాసనసభాపక్ష నేతగా ముందుగా గుర్తింపు తెచ్చుకున్న తర్వాత సీఎం రేవంత్ రెడ్డిపై మాట్లాడాలని మహేశ్వర్ రెడ్డికి హితవు పలికారు.

పెసరికుంటలో రాజ్యాంగ దినోత్సవంపై నిర్లక్ష్యం ఆరోపణలు

- పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

- రెండో వార్డు సభ్యుడు కామెర తిరుపతి డిమాండ్



దహెగాం, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని పెసరికుంట గ్రామపంచాయతీలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపిస్తూ, పంచాయతీ కార్యదర్శి నితీష్ రావు, సర్పంచ్ కుమ్మరి సతీష్‌పై చర్యలు తీసుకోవాలని రెండో వార్డు సభ్యుడు కామెర తిరుపతి డిమాండ్ చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ స్థాయిలో కార్యక్రమం నిర్వహించకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించే విధంగా ప్రతి గ్రామపంచాయతీలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, పౌరుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులపై ఉందన్నారు. అలాంటి కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు సంబంధించిన ఘటనపై కూడా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని కామెర తిరుపతి పేర్కొన్నారు. అంబేద్కర్‌ను, భారత రాజ్యాంగాన్ని అవమానించే విధంగా ఏవైనా చర్యలు జరిగి ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను గుర్తించాలని డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీకి అనుమతి లేదనే కారణంతో పోలీసులు అడ్డుకున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలు తమ సమస్యలపై ప్రశ్నించినప్పుడు ఒత్తిడి, బెదిరింపులకు గురవుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. గ్రామపంచాయతీ పరిపాలనలో ప్రజలకు జవాబుదారీతనం ఉండాలని, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ తమపై వస్తున్న ఆరోపణలకు స్పష్టత ఇవ్వాలని కామెర తిరుపతి అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్, డీపీఓ, డీఎల్‌పీఓ, ఎంపీఓలు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. విచారణలో తప్పు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రత్నం తులసిరామ్, రామ్‌టెంకి శివరాం, కామెర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన భవనాల జాబితా సిద్ధం చేయండి

- ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

- అసంపూర్తి పనుల్లో వేగం పెంచాలి

- అధికారుల సమీక్షలో కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టి పూర్తి చేసిన అన్ని రకాల నిర్మాణ పనుల జాబితాను తక్షణమే సిద్ధం చేసి అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయండి

జిల్లాకు మంజూరైన 30 నూతన వైద్య ఉపకేంద్రాల (సబ్ సెంటర్ల) నిర్మాణ పనుల్లో 8 భవనాలు పూర్తిగా సిద్ధమై ప్రారంభోత్సవానికి వేచి ఉన్నాయని పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ్ కుమార్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. సబ్ సెంటర్లతో పాటు పూర్తయిన అంగన్‌వాడీ భవనాలు, వి.ఓ (వి.ఓ) బిల్డింగ్‌లు, గ్రామ పంచాయతీ భవనాల పూర్తి వివరాలతో కూడిన జాబితాను ఇవ్వాలని సూచించారు. నిర్మాణం పూర్తయిన సబ్ సెంటర్లలో వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి, పూర్తిస్థాయిలో సేవలు అందేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్‌ను ఆదేశించారు. సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యేలకు సమాచారం అందించి, తగిన సమయంలో ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలన్నారు.

స్థల సమస్యలను పరిష్కరించాలి

పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు సిద్ధం చేయాలని, పురోగతిలో ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఏఈ (ఏఈ) లను కలెక్టర్ ఆదేశించారు. తగిన స్థలం లేక ఇంకా గ్రౌండింగ్ (ప్రారంభం) కాని పనుల విషయంలో సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని, సమస్యలను పరిష్కరించి పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు.

వి.బి.జి రాంజీ పథకం పనులపై సమీక్ష

వి.బి.జి రాంజీ పథకం కింద జిల్లాలో మంజూరైన 166 వి.ఓ బిల్డింగ్‌లలో ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి, వాటి పురోగతి ఏమిటనే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరైన బాలబాలికల మరుగుదొడ్లు, ఆహార నిల్వ గోదాములు, కిచెన్ షెడ్లు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి సంబంధిత శాఖలకు, పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలన్నారు. అంగన్‌వాడీ భవనాల నిర్మాణం ఇంకా ప్రారంభించకపోవడంపై ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్, పంచాయతీరాజ్ ఈఈ విజయ్ కుమార్, డీఎంహెచ్ఓ డా. భాస్కర్ నాయక్, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, డీపీఓ రామ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను కడితేనే ఇందిరమ్మ బీమా..
క్షేత్రస్థాయిలో అధికారుల షరతులు!

- ఇందిరమ్మ బీమాకు ఇంటి పన్ను మెలిక పెట్టిన కార్యదర్శులు

- పన్ను చెల్లిస్తేనే ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్న వైనం

- ఒకే పంచాయతీలో రూ.లక్ష వరకు పన్ను వసూలు

- క్షేత్రస్థాయిలో నిలదీసిన స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు

- బీమాకు పన్నుతో సంబంధం లేదని స్పష్టం చేసిన ఎంపీడీవో



హైదరాబాద్ నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం' నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. బీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ పంచాయతీలకు వెళ్తున్న ప్రజలకు అధికారులు మెలికలు పెడుతున్నారు. పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పెడుతున్న వింత నిబంధనలతో సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి పన్ను చెల్లించిన వారి వివరాలను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ, పన్ను బకాయి ఉన్నవారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకానికి ఇంటి పన్నుతో లింకు పెట్టడం ఏంటని పలువురు ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బందిని బహిరంగంగానే నిలదీసినా అధికారుల తీరు మారలేదు. పన్ను కడితేనే ఆన్‌లైన్ చేస్తామంటూ భీష్మించుకు కూర్చున్నారు. ఈ పద్ధతి ద్వారా ఇప్పటికే ఒకే గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు ఏకంగా లక్ష రూపాయల వరకు ఇంటి పన్ను వసూలు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారం చివరకు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి సైతం వెళ్లిందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కాగా, ఈ నిబంధనపై పాలకుర్తి ఎంపీడీవో రమేశ్ స్పందించారు. ఇందిరమ్మ బీమా పథకం నమోదుకు, ఇంటి పన్ను వసూళ్లకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని, సంబంధిత గ్రామ పంచాయతీకి వెళ్లి పరిస్థితిని సమీక్షించినట్లు ఆయన వివరణ ఇచ్చారు.

లిక్కర్ ఫ్యాక్టరీకి కృష్ణా జలాల తరలింపు ఆపండి

- సీఎస్ సంజయ్ జాజుకు

రాచాల యుగంధర్ గౌడ్ వినతి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : కరువు పరిస్థితుల దృష్ట్యా వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్‌లోని ఏబీడీ (అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్) లిక్కర్ ఫ్యాక్టరీకి కృష్ణానది నుంచి జరుగుతున్న నీటి తరలింపును తక్షణమే నిలిపివేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజును కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ?అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినో పరిస్థితుల వల్ల ప్రభుత్వం పలు ప్రాజెక్టుల కింద క్రాప్ హాలిడే ప్రకటించి, తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. రైతులను ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచిస్తున్న అధికారులు, లిక్కర్ ఫ్యాక్టరీకి మాత్రం నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలించేందుకు సహకరిస్తున్నారని మండిపడ్డారు.

నిబంధనలకు విరుద్ధంగా తరలింపు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నదిలో కనీస వరద ప్రవాహం ఉన్నప్పుడు మాత్రమే రోజుకు 2,760 కేఎల్‌డీ నీటిని తీసుకునేందుకు కంపెనీకి అనుమతి ఉంది. కానీ ప్రస్తుతం నదిలో ప్రవాహం లేకపోయినా నదీగర్భంలో బోర్లు వేసి, 40 హెచ్‌పీ మోటార్లతో నీటిని తోడుతున్నారని ఆరోపించారు. పైగా ఫ్యాక్టరీ పక్కనే ప్రత్యేక చెరువు ఏర్పాటు చేసుకుని అక్రమంగా నీటిని నిల్వ చేస్తున్నా, నీటిపారుదల అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.

తాగునీటికే మొదటి ప్రాధాన్యత

నదీ జలాల పంపిణీలో మొదటి ప్రాధాన్యత తాగునీరు, ఆ తర్వాత సాగునీరు, హైడ్రోపవర్, జీవావరణ సమతుల్యతకు ఉండాలని.. పారిశ్రామిక అవసరాలు ఐదో ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. జూరాల ప్రాజెక్టులో ఉన్న కొద్దిపాటి నీటిని సైతం ఆయకట్టుకు వదలకుండా తాగునీటి కోసమే నిల్వ ఉంచుతున్న క్లిష్ట సమయంలో, లిక్కర్ ఫ్యాక్టరీకి నీటిని తరలించడం దారుణమన్నారు. ఈ వ్యవహారంపై తక్షణమే క్షేత్రస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఆధునిక వ్యవసాయంలో రైతులు ముందుండాలి

- పిజెటిపయును సందర్శించిన వనపర్తి రైతులు

- ఏఐ, రోబోటిక్స్, డ్రోన్ల వినియోగంపై అవగాహన

- తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రైతులు అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వనపర్తి ఆధ్వర్యంలో 15 మంది రైతుల బృందం శుక్రవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఈ విజ్ఞాన యాత్రలో భాగంగా రైతులు తొలుత ఎస్‌బీఐ అరిసా ల్యాబ్, అగ్‌హబ్ కేంద్రాలను సందర్శించారు. వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , వాతావరణ సమాచార కేంద్రాలు, డేటా ఆధారిత సేవల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ముఖ్యంగా డ్రోన్లు, రోబోటిక్ పరికరాల ద్వారా సాగు పనులను సులభతరం చేసుకునే విధానాలను రైతులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వరి పరిశోధనా కేంద్రాన్ని సందర్శించి, నూతన వంగడాల అభివృద్ధి, సంకరణ ప్రక్రియ, క్రాసింగ్ ఛాంబర్ పనితీరును తెలుసుకున్నారు. వివిధ వరి రకాల పంట కాలపరిమితి, దిగుబడి సామర్థ్యం, చీడపీడలను తట్టుకునే లక్షణాలపై అవగాహన పెంచుకున్నారు. అలాగే మొక్కజొన్న పరిశోధనా విభాగం (మైజ్ రీసెర్చ్ యూనిట్), మేత పంటల పరిశోధనా విభాగాలను (ఏఐసీఆర్ పీ ఆన్ ఫోరేజ్ క్రాప్స్ యూనిట్) సందర్శించి, నూతన సాగు పద్ధతులు, నాణ్యమైన పశుగ్రాసం ఉత్పత్తి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆధునిక యాంత్రీకరణలో భాగంగా రిమోట్ ఆధారిత వ్యవసాయ యంత్రాలు, రోబోటిక్

ఉధృతమౌతున్న రిలే నిరాహార దీక్షలు

- సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘాల నేతలు



జవహర్ నగర్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర : జవహర్ నగర్ లక్షలాది మంది ప్రజల ప్రాణాలకు కంటకంగా దాపురించిన రాంకీ చెత్త డంపింగ్ యార్డును వెంటనే తొలిగించాలని రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును పర్యా వరణ పరిరక్షణను కాపాడాలని గడిచిన ఆరు నెలలుగా ఈ ప్రాంతంలోని వివిధ విప్లవ,వామపక్ష,అఖిలపక్ష,దళిత,మహిళా సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీగా ఏర్ప డ్డ విషయం విదితమే. ఈ కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలనే ప్రధాన డిమాండ్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా భవన్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో,హెచ్ యండిఏ కార్యాలయంలో, స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ కు,ఎమ్మెల్యే మల్లారెడ్డికి,కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు అదేవిధంగా చుట్టు పక్కల గల ఎమ్మెల్యే లకు వినతి పత్రాలను సమర్పించడం జరిగింది.డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల బస్తీలల్లో పాద యాత్రలు నిర్వహించ టం,ధర్నాలు,ఆందోళన లు చేయటం కూడా జరిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి సరైన స్పందన రానందున విసికి వేసారి న ప్రజలు చెన్నాపూర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలకు పూనుకోవటం జరిగింది. అట్టి దీక్షలు నేటికీ ఆరోవ రోజుకు చేరుకున్నవి,నేడు జరిగిన ఈ రిలే నిరహార దీక్షలలో పాల్గొని,సంఘీభావం తెలిపిన వివిధ పార్టీలు ప్రజా సంఘాలకు చెందిన నాయకులు తమ ఓపికను పరీక్షించ వద్దని,డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తి వేయాలని లేని పక్షంలో రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో పాలక పార్టీల తలరాతలు మారి పోతాయని హెచ్చరించా రు. సిపిఎం వెంకన్న,సిపిఐ(యం.ఎల్) న్యూ డెమోక్రసి,సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉయ్యాల ఉమా,బీఎస్పీ బిర్రు యాక స్వామి,ఏఐఎఫ్ టీయూ వై.మల్లేష్,బి.వెంకటే శ్వర్లు,బహుజన సత్తా బండకింది సింగరయ్య గౌడ్,టీయూ జేఏసీ బి.రాజు,రాణి,డి.లలిత,కె నర్సన్న,కనకం అంజ నేయులు,సుజ్జి,తది తరులు,సంఘీభావం తెలిపిన వారు:సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం,పిఓడబ్ల్యూ డి స్వరూప,ఐఎఫ్ టీ యూ పి.శివబాబు,పిఓడబ్ల్యు వి.జయ సుధ,ఏఐఎఫ్ టీయూ వై.మల్లేష్,కొన్నేవేణు జర్నలిస్ట్,సీపీఐ దర్శనం యాదగిరి,న్యూ డెమోక్ర సి సురేందర్.తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కల్లెపు చంద్రన్న ప్రసాద్,టివివియు ఏ.కవిత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ప్రిలిమ్స్‌కు పకడ్బందీ బందోబస్తు!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర:

ఎస్సై ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది అభ్యర్థులకు కీలక వార్త. ఈ నెల 29వ తేదీన, ఆదివారం నిర్వహించనున్న ఎస్సై (గ్రూప్ గ×) పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రిలిమినరీ రాత పరీక్ష (గ్రూప్=దీ-2026) కోసం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా జరిగేలా జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేటీయూ), హైదరాబాద్ ఆధ్వర్యంలో నవంబర్ 29, 2026 ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష నిర్వహించబడనుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన 10,653 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో మొత్తం 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

25 పరీక్షా కేంద్రాలు ఎక్కడెక్కడ?

మహబూబ్‌నగర్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఈ 25 కేంద్రాలు ఉన్నాయి. ఎంవీఎస్ గవర్నమెంట్ ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్, ఎన్టీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, గవర్నమెంట్ బాయ్స్ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, గవర్నమెంట్ డైట్ కాలేజ్, జయప్రకాష్ నారాయణ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, శ్రీ వాసవి డిగ్రీ & పీజీ కాలేజ్, స్వామి వివేకానంద డిగ్రీ & పీజీ కాలేజ్, గెలాక్సీ హైస్కూల్, ప్రతిభ జూనియర్ కాలేజ్, ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజ్, రిషి జూనియర్ కాలేజ్, వాగ్దేవి జూనియర్ కాలేజ్, సరోజినీ రాములమ్మ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ప్రజ్ఞా హైస్కూల్, మహబూబ్‌నగర్ హైస్కూల్, ఫాతిమా విద్యాలయం, క్రీస్తు జ్యోతి విద్యాలయం, పంచవటి విద్యాలయం, పాలమూరు యూనివర్సిటీలోని యూనివర్సిటీ పీజీ కాలేజ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, దక్ష హైస్కూల్, మౌంట్ బాసిల్ హైస్కూల్‌లలో పరీక్ష జరగనుంది. అభ్యర్థులు తమ హాల్‌టికెట్‌లో పేర్కొన్న పరీక్షా కేంద్రాన్ని మాత్రమే నిర్ధారించుకుని, ముందురోజే కేంద్రాన్ని సందర్శించి చిరునామా తెలుసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. పరీక్ష రోజున ట్రాఫిక్, దారి తప్పడం వంటి ఇబ్బందులు రాకుండా ముందుగానే గూగుల్ మ్యాప్స్ లొకేషన్ చూసుకోవాలని చెబుతున్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ కింద నిషేధాజ్ఞలు

పరీక్షల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 163 బీఎన్ఎస్ కింద నిషేధాజ్ఞలు అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. అనుమతి లేకుండా గుమికూడటం, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని, ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో అనధికార వ్యక్తులు సంచరించకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నారు.

అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు

1. హాల్‌టికెట్‌పై పాస్‌పోర్ట్ సైజు ఫోటోను అతికించి, ఫోటో మరియు సంతకం స్పష్టంగా కనిపించేలా ప్రింట్ తీసుకురావాలి.
2. పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయానికి చేరుకోవాలి. గేట్లు మూసివేసిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదు.
3. మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు, ఇయర్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.
4. హాల్‌టికెట్, నలుపు లేదా నీలం రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే తీసుకురావాలి. అనుమతించిన గుర్తింపు పత్రాన్ని వెంట ఉంచుకోవాలి.
5. పరీక్ష సమయంలో ఫోటో, వేలిముద్రలు, సంతకాల సేకరణతో పాటు ఆధార్ ఫేషియల్ అథెంటికేషన్ నిర్వహిస్తారు. వేలిముద్రలకు ఆటంకం కలిగించే మెహందీ, తాత్కాలిక టాటూలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
6. ప్రశ్నపత్రం అందుకున్న వెంటనే మొత్తం 200 ప్రశ్నలు ఉన్నాయా, అన్ని పేజీలు సక్రమంగా ఉన్నాయా పరిశీలించుకోవాలి.
7. పరీక్ష 200 మార్కులకు, 200 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. తప్పు సమాధానాలకు నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
8. ఓవీ= షీట్‌లో ప్రశ్నపత్రం బుక్‌లెట్ నంబర్, కోడ్‌ను సరిగ్గా నమోదు చేసి బబుల్స్‌ను జాగ్రత్తగా నింపాలి. ఓవీ= షీట్‌పై అనవసర రాతలు, గుర్తులు వేయకూడదు. రఫ్ వర్క్‌ను ప్రశ్నపత్రంలోని నిర్దేశిత స్థలంలో మాత్రమే చేయాలి.
9. ఒక ప్రశ్నకు ఒక సమాధానాన్ని మాత్రమే గుర్తించాలి. సమాధానాలను మార్చడానికి ఎరేజర్ లేదా వైట్ ఫ్లూయిడ్ ఉపయోగించకూడదు.
10. పరీక్ష పూర్తయిన తర్వాత ఓవీ= ఆన్సర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అప్పగించాలి. అన్ని షీట్లు సేకరించి సీల్ చేసే వరకు హాలును విడిచిపెట్టకూడదు.
11. ఇతర అభ్యర్థులతో మాట్లాడటం, మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడటం, ఇతరుల తరఫున పరీక్ష రాయడం నిషేధం. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు భవిష్యత్తు పరీక్షలకు అనర్హత వేటు పడే అవకాశం ఉంటుంది.
12. నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్‌టికెట్‌ను భద్రపరచుకోవాలి. పర్సులు, బ్యాగులు, పెన్‌డ్రైవ్‌లు, కీలు వంటి అనవసర వస్తువులను తీసుకురావద్దు.

జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేత

పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, ఫోటోకాపీ కేంద్రాలను పరీక్షా సమయంలో మూసివేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. పరీక్ష నిర్వహణ అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులందరూ నిబంధనలు పాటించి, ప్రశాంతంగా పరీక్ష రాసి విజయం సాధించాలని జిల్లా పోలీస్ శాఖ ఆకాంక్షిస్తోంది.

అన్నం పరబ్రహ్మ స్వరూపం!

కల్వకుర్తిలో అన్నప్రసాద వితరణతో పుణ్య సందడి

- వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురు స్వామి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నిత్య అన్నప్రసాదం

- చంద్రశేఖర్ కుటుంబం ఆధ్వర్యంలో స్వాములకు భిక్ష





కల్వకుర్తి, నవంబర్ 27, విజన్ ఆంధ్ర: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పెద్దలు చెబుతారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప పుణ్యం మరొకటి లేదని మన సంస్కృతి చెబుతోంది. అదే స్ఫూర్తితో కల్వకుర్తి పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. గురు స్వామి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మీ అన్న ప్రసాద కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన ఫైనాన్స్ చంద్రశేఖర్, అతని కుమారుడు కిషోర్ కుటుంబ సభ్యులు స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి పట్టణంలోని శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

భక్తిభావంతో పూజలు

ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ముందుగా స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపారాధన చేసి, ధూప దీప నైవేద్యాలతో స్వామివారికి అర్పించి హారతులు ఇచ్చారు. మంత్రోచ్చారణలు, భజనలతో ఆలయం మారుమోగింది. అనంతరం స్వాములకు స్వయంగా అన్నం వడ్డించారు. దాత చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు స్వయంగా వడ్డనలో పాల్గొని, ప్రతి స్వామికి ప్రేమతో, భక్తితో భోజనం అందించారు. అన్నం, పప్పు, కూరలు, సాంబారు, పెరుగు, పాయసంతో కూడిన భోజనాన్ని స్వాములు తృప్తిగా స్వీకరించారు. భోజనం అనంతరం స్వాములకు పండ్లు అందించి, వారి ఆశీర్వాదం అందుకున్నారు. స్వాములు దాత కుటుంబాన్ని ఆశీర్వదిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని దీవించారు.

సేవే పరమ ధర్మం

ఈ సందర్భంగా గురు స్వామి ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, అన్నదానం అన్ని దానాల కంటే గొప్పదని అన్నారు. పట్టణంలో దీక్షలో ఉన్న స్వాములకు ప్రతిరోజూ అన్న ప్రసాదం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, దాతల సహకారంతో ఇది విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు అన్నదానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దాత చంద్రశేఖర్ మాట్లాడుతూ, తమ కుటుంబం తరపున స్వాములకు అన్నప్రసాదం అందించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, భగవంతుని కృపతో ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటామని చెప్పారు.

భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొనడం

ఈ కార్యక్రమంలో గురు స్వాములు, శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములకు భిక్ష వేయడం, వారికి సేవ చేయడం తమ జన్మ ధన్యమైందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. మొత్తంగా కల్వకుర్తిలో జరిగిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తి, సేవ, మానవత్వం కలబోసిన వేడుకగా నిలిచింది.

100 రోజుల్లో సోలార్ పంప్ సెట్ ఇస్తానన్న రేవంత్

- 6 నెలలైనా రైతుకు ఒక్క పంప్ కూడా ఇవ్వలేదు!

- సీఎం మీటింగ్ పెడితే ఎమ్మెల్యేలకు భయం

- ఏం మాట్లాడతారో, ఎవరిని తిడతారోనని విసుగు

- చివరకు చెడ్డపేరు మాకొస్తుందని ఆవేదన!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర: రేవంత్ రెడ్డి 6 నెలల క్రితం అచ్చంపేటకు వచ్చి 100 రోజుల్లో ప్రతి రైతుకు సోలార్ పంప్ సెట్ ఇస్తానని అన్నాడని, ఇవ్వకుంటే జిల్లా కలెక్టర్‌ను సస్పెండ్ చేస్తానని అన్నాడని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి గుర్తు చేశారు. 6 నెలలు అయిపోయింది, మళ్లీ నిన్న వచ్చాడు. రైతులకు సోలార్ పంప్ సెట్లు ఇచ్చాడా? అని ఆయన ప్రశ్నించారు. కొండారెడ్డిపల్లిలో ఒక ఇంటి మీద 4 సోలార్ ప్లేట్లు పెట్టి, 2 బిల్డింగ్‌లు కడితే అభివృద్ధి అయిపోదు రేవంత్ రెడ్డి అని ఆయన ఎద్దేవా చేశారు. అచ్చంపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడిన మర్రి జనార్ధన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి రైతులు 6 నెలలుగా ఎదురుచూస్తున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా సోలార్ పంప్ సెట్ రాలేదని ఆయన అన్నారు. హామీ ఇచ్చినప్పుడు ఎంతో గొప్పగా చెప్పారని, కలెక్టర్‌ను సస్పెండ్ చేస్తానని బెదిరించారని, కానీ ఇప్పుడు ఆ హామీ ఏమైందని ఆయన నిలదీశారు. మాట తప్పడం, మడమ తిప్పడం రేవంత్ రెడ్డికి అలవాటైపోయిందని ఆయన విమర్శించారు. రైతులకు సోలార్ పంప్ సెట్లు ఇస్తే, కరెంట్ బిల్లుల భారం తగ్గుతుందని, రైతులు రాత్రి పూట పొలాలకు వెళ్లి నీళ్లు పెట్టాల్సిన అవసరం ఉండదని, పగటిపూటే పంటలకు నీళ్లు పెట్టుకోవచ్చని రైతులు ఆశపడ్డారని మర్రి అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో వందలాది మంది రైతులు సోలార్ పంప్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, కానీ వారికి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదని ఆయన చెప్పారు. అధికారులను అడిగితే, ఇంకా ప్రక్రియ జరుగుతోందని, నిధులు రాలేదని చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 100 రోజుల్లోనే పంప్ సెట్లు ఇచ్చి ఉండాలని ఆయన అన్నారు. నిన్న ముఖ్యమంత్రి మళ్లీ అచ్చంపేటకు వచ్చినప్పుడు, రైతులకు సోలార్ పంప్ సెట్ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని మర్రి జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. పాత హామీలను మరిచిపోయి, కొత్త హామీలు ఇచ్చి వెళ్లిపోయారని ఆయన అన్నారు. కొండారెడ్డిపల్లిలో తన సొంత ఊరిలో ఒక ఇంటి మీద 4 సోలార్ ప్లేట్లు పెట్టి, 2 బిల్డింగ్‌లు కడితే అదే అభివృద్ధి అనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి అంటే సొంత ఊరిని, సొంత ఇంటిని అభివృద్ధి చేసుకోవడం కాదని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, ప్రతి రైతును అభివృద్ధి చేయడమని ఆయన అన్నారు. ఇదే సందర్భంలో మర్రి జనార్ధన్ రెడ్డి మరో సంచలన ఆరోపణ చేశారు. ఏ నియోజకవర్గంలో సీఎం మీటింగ్ పెడితే అక్కడి ఎమ్మెల్యేలు భయపడుతున్నారని ఆయన అన్నారు. సీఎం వస్తే ఏం మాట్లాడతారో, ఏం చెప్తారో, ఎవరిని తిడతారో తెలియక ఎమ్మెల్యేలు వణికిపోతున్నారని ఆయన ఆరోపించారు. సీఎం మీటింగ్ అంటేనే సొంత పార్టీ ఎమ్మెల్యేలకు టెన్షన్ మొదలవుతోందని, ఆయన మాటల వల్ల చివరకు చెడ్డపేరు మాకొస్తుందని ఎమ్మెల్యేలు విసుగు చెందుతున్నారని జనార్ధన్ రెడ్డి అన్నారు. సీఎం సభలో అధికారులను బహిరంగంగా తిట్టడం, ఎమ్మెల్యేలను నిలదీయడం, కాంట్రాక్టర్లను బెదిరించడం వల్ల ఆ నియోజకవర్గంలో పనిచేసే నాయకులకే ఇబ్బంది అవుతోందని ఆయన వివరించారు. సీఎం మాట్లాడి వెళ్లిపోతారని, కానీ ఆ తర్వాత ప్రజల మధ్య ఉండాల్సింది స్థానిక ఎమ్మెల్యేనేనని, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది ఎమ్మెల్యేనేనని ఆయన అన్నారు. సీఎం ఇచ్చిన హామీలు నెరవేరకపోతే ప్రజలు ఎమ్మెల్యేనే నిలదీస్తారని, సీఎం చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యేనే బాధ్యుడని అంటారని ఆయన అన్నారు. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం సీఎం తమ నియోజకవర్గానికి రావద్దని కోరుకుంటున్నారని, వస్తే ఏదో ఒక వివాదం అవుతుందని భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయని మర్రి గుర్తు చేశారు. సాగునీటి సమస్య, రోడ్ల సమస్య, తాగునీటి సమస్య, ఉపాధి సమస్య ఇంకా అలాగే ఉన్నాయని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా అందలేదని, రైతు భరోసా సరిగా రావడం లేదని, యువతకు ఉద్యోగాలు రావడం లేదని ఆయన చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కేవలం ప్రచార ఆర్భాటాల కోసమే జిల్లాకు వస్తున్నారని, ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇంకా పూర్తిగా అమలు కాలేదని, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, చేయూత వంటి పథకాల్లో కూడా ఎన్నో లోపాలు ఉన్నాయని మర్రి అన్నారు. ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పాలనపై విసిగిపోయారని, బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు భరోసా ఉండేదని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు సకాలంలో వచ్చేదని, 24 గంటల కరెంట్ ఉండేదని, పంటలకు నీళ్లు అందేవని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, రైతులు అప్పుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోలార్ పంప్ సెట్ల విషయంలో ముఖ్యమంత్రి వెంటనే స్పష్టత ఇవ్వాలని మర్రి జనార్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతమంది రైతులకు పంప్ సెట్లు ఇచ్చారు, ఎంతమందికి ఇంకా ఇవ్వాల్సి ఉంది, ఎప్పటిలోగా ఇస్తారు అనేది ప్రజల ముందు చెప్పాలని ఆయన అన్నారు. లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. రైతులను మోసం చేస్తే ఊరుకోమని, అచ్చంపేట రైతుల గొంతుకగా తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు అచ్చంపేట రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. కాంగ్రెస్ శ్రేణులు మాత్రం, సోలార్ పంప్ సెట్ల పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జరుగుతోందని, త్వరలోనే రైతులకు అందుతాయని చెబుతున్నారు. అయినా మర్రి చేసిన విమర్శలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

డీలిమిటేషన్ బిల్లుకు ఆమోదం రాకపోతే.. జనాభా ప్రకారమే సీట్ల పెంపు

ఉత్తరాది ప్రజలు జనాభా ఆధారంగా సీట్లు పెంచాలని ఆందోళన చేస్తే పరిస్థితి ఏమిటన్న లక్ష్మణ్

జీడీపీ ఆధారంగా సీట్ల పెంపు ఉండాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై అభ్యంతరం

సీట్లు పెరిగితే చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీల గొంతు మరింత పెరుగుతుందని వ్యాఖ్య



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర:
డీలిమిటేషన్ అంశంపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... రాబోయే డీలిమిటేషన్‌కు సంబంధించి పార్లమెంట్‌లో డిసెంబర్ నాటికి బిల్లు ఆమోదం పొందకపోతే, ఆ తర్వాత సీట్ల పెంపు ప్రక్రియను జనాభాకు అనుగుణంగానే చేపట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉత్తరాది ప్రజలు తమ జనాభా నిష్పత్తి ప్రకారమే డీలిమిటేషన్ చేయాలని ఆందోళనలు ప్రారంభిస్తే పరిస్థితి ఏంటని లక్ష్మణ్ ప్రశ్నించారు. ప్రస్తుతం కొందరు దక్షిణాది, ఉత్తరాది అంటూ ప్రాంతీయ విభేదాలు, తారతమ్యాలు సృష్టిస్తున్నారని ఆయన చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఒక్కో రాష్ట్రానికి ఒకే ఎంపీ ఉన్న పరిస్థితులను కూడా గమనించాలని సూచించారు. జీడీపీని ప్రాతిపదికగా తీసుకుని ఎంపీ సీట్లను పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రతిపాదనను లక్ష్మణ్ ప్రశ్నించారు. జీడీపీ అనేది ప్రతి ఏటా మారుతూ ఉంటుందని, అలాంటప్పుడు ఎంపీ సీట్లను కూడా ప్రతి సంవత్సరం పెంచడం లేదా తగ్గించడం సాధ్యమేనా అని నిలదీశారు. సాధారణంగా డీలిమిటేషన్ ప్రక్రియ ప్రతి పదేళ్లకు ఒకసారి జరుగుతుందని గుర్తుచేశారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా ప్రాతినిధ్యం, రిజర్వ్‌డ్ స్థానాలు పెరుగుతాయని... తద్వారా ఆయా వర్గాల గొంతు మరింత బలంగా వినిపిస్తుందని లక్ష్మణ్ వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో అడ్డుకున్న కాంగ్రెస్, వామపక్షాలు, మమతా బెనర్జీలకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం

60 కొత్త సీట్లు..

తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఆట!



సిట్టింగ్ ఉండటం వల్ల వారికి అవకాశం రాదు. ఇప్పుడు 60 కొత్త సీట్లు వస్తే, ఆ నాయకులందరికీ ఒకేసారి అవకాశం వస్తుంది. ఒక నియోజకవర్గం రెండుగా విడిపోతే, అక్కడ రెండు వర్గాలు ఏర్పడతాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే ఒక భాగంలో ఉంటే, ఆయన ప్రత్యర్థి వర్గం నాయకుడు మరో భాగంలో బలపడతాడు. ఇప్పటివరకు ఒకే నియోజకవర్గంలో ఒకే వర్గం ఆధిపత్యం చెలాయిస్తే, ఇప్పుడు రెండు వర్గాలకు రెండు అవకాశాలు వస్తాయి. దీంతో పార్టీలో అంతర్గత పోటీ పెరుగుతుంది, కానీ పార్టీకి బలం కూడా పెరుగుతుంది. కొత్త నాయకులు ఎదగడానికి, కొత్త ముఖాలు తెరపైకి రావడానికి ఇది మంచి అవకాశం. ఉదాహరణకు, ఒక పెద్ద నియోజకవర్గంలో ఎంపీపీ, జడ్పీటీసీ, మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, యువ నాయకుడు అందరూ టికెట్ కోసం పోటీ పడుతుంటారు. ఇప్పటివరకు వారిలో ఒక్కరికే అవకాశం వచ్చేది. ఇప్పుడు ఆ నియోజకవర్గం రెండు, మూడుగా విడిపోతే, వారిలో ఇద్దరికి, ముగ్గురికి అవకాశం వస్తుంది. దీంతో పార్టీని వీడి వెళ్లాలనుకునే నాయకులు కూడా ఆగిపోతారు. పార్టీలోనే ఉంటే తమకు టికెట్ వస్తుందనే నమ్మకం కలుగుతుంది.

జిల్లాల వారీగా అసెంబ్లీ స్థానాల అంచనాలు

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో భారీగా స్థానాలు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం 15 అసెంబ్లీ స్థానాలు ఉంటే, కొత్తగా అవి 49 స్థానాలకు పెరిగే అవకాశం ఉందని అంచనా. రంగారెడ్డి జిల్లాలో 8 నుంచి 25 స్థానాలకు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 5 నుంచి 16 స్థానాలకు పెరగనున్నాయి. ఈ మూడు జిల్లాల్లోనే దాదాపు 90 అసెంబ్లీ స్థానాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంటే రాష్ట్ర అసెంబ్లీలో సగం సీట్లు కేవలం ఈ మూడు జిల్లాల నుంచే వస్తాయి. ఈ మూడు జిల్లాల్లోనే పార్టీల్లో అత్యధిక వర్గాలు ఉన్నాయి. హైదరాబాద్‌లో ప్రతి నియోజకవర్గంలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలోనూ నాలుగైదు వర్గాలు ఉన్నాయి. కొత్త సీట్లు వస్తే ఆ వర్గాలన్నీ బలపడతాయి. కొత్తగా డివిజన్ అధ్యక్షులుగా, కార్పొరేటర్లుగా పనిచేసిన నాయకులు ఎమ్మెల్యేలు అయ్యే అవకాశం వస్తుంది. హైదరాబాద్ నగర జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఉద్యోగాల కోసం లక్షలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తున్నారు. దీంతో నగరంలో ఓటర్ల సంఖ్య కూడా భారీగా పెరిగింది. అందుకే డీలిమిటేషన్‌లో హైదరాబాద్‌కు అత్యధిక సీట్లు వస్తాయని భావిస్తున్నారు.

నగరాల రూపురేఖలు మారనున్నాయా?

మల్కాజిగిరి ప్రాంతం మూడు నియోజకవర్గాలుగా విడిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గాల్లో ఒకటి. దానిని విడగొట్టి కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. నిజామాబాద్ నగరం నార్త్, సౌత్ నియోజకవర్గాలుగా మారవచ్చు. కరీంనగర్‌లో అర్బన్, రూరల్ లేదా నార్త్, సౌత్ నియోజకవర్గాలు ఏర్పడవచ్చు. ములుగు జిల్లాలో ఒకటిగా ఉన్న అసెంబ్లీ స్థానం రెండుకు పెరిగే అవకాశం ఉంది. ఇలా ప్రతి జిల్లాలోనూ, ప్రతి పెద్ద నగరంలోనూ కొత్త నియోజకవర్గాలు ఏర్పడతాయి.

సిట్టింగ్‌లకు టెన్షన్, ఆశావహులకు ఉత్సాహం

డీలిమిటేషన్ వార్తతో నిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. తమ నియోజకవర్గం రిజర్వుడ్ అయిపోతుందా, తమ బలమైన గ్రామాలు వేరే నియోజకవర్గంలోకి వెళ్లిపోతాయా, తమ వర్గం బలహీనపడుతుందా అనే ఆందోళన వారిలో ఉంది. మరోవైపు టికెట్ ఆశిస్తున్న నాయకుల్లో ఉత్సాహం నెలకొంది. తమకు ఈసారి ఖచ్చితంగా అవకాశం వస్తుందని, తమ వర్గానికి ప్రాధాన్యత దక్కుతుందని వారు భావిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ కూడా అమలైతే, 179 సీట్లలో 59 సీట్లు మహిళలకు కేటాయించాల్సి వస్తుంది. దీంతో మహిళా నాయకులకు, మాజీ సర్పంచులు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లుగా పనిచేసిన మహిళలకు పెద్ద అవకాశం వస్తుంది. పార్టీల్లో మహిళా వర్గం కూడా బలపడుతుంది.

ఓటర్లకు కూడా మార్పులు!

ప్రస్తుతం తెలంగాణలో సుమారు 3.35 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గాల కొత్త సరిహద్దులు ఖరారైన తర్వాత ఓటర్లను కొత్త నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల పరిధిలోకి మార్చే అవకాశం ఉంటుంది. దీంతో ఓటు వేసే నియోజకవర్గం పేరు లేదా నంబర్ మారవచ్చు. ప్రజలు తమ ఓటు ఏ నియోజకవర్గంలో ఉందో మళ్లీ చెక్ చేసుకోవాల్సి వస్తుంది.

2029 ఎన్నికలపై ప్రభావం?

డీలిమిటేషన్ అమలైతే దశాబ్దాలుగా ఉన్న రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది. కొత్త నియోజకవర్గాలు, కొత్త సరిహద్దులు, రిజర్వేషన్ల మార్పులతో పలువురు రాజకీయ నాయకులు తమ రాజకీయ వ్యూహాలను మార్చుకోవాల్సి రావచ్చు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న నాయకుడి నియోజకవర్గం రిజర్వుడ్ అయిపోవచ్చు, లేదా రెండుగా విడిపోవచ్చు. కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు, మహిళలకు ఇది పెద్ద అవకాశం అవుతుంది. మొత్తంగా చూస్తే, డీలిమిటేషన్ కేవలం సీట్ల పెంపు మాత్రమే కాదు, తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని తయారు చేసే ప్రక్రియ. పార్టీల్లో ఉన్న వర్గాలకు, ఎదురుచూస్తున్న నాయకులకు, యువతకు, మహిళలకు ఇది చారిత్రక అవకాశం. అందుకే నవంబర్ 30 నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై రాష్ట్రంలోని ప్రతి నాయకుడు దృష్టి పెట్టాడు. అయితే ముఖ్య గమనిక ఏమిటంటే, 179 అసెంబ్లీ స్థానాలు, 25 లోక్‌సభ స్థానాలు అనేవి ప్రస్తుత వార్తలో పేర్కొన్న అంచనాలు మాత్రమే. డీలిమిటేషన్ మార్గదర్శకాలు, అధికారిక కేటాయింపులు, నియోజకవర్గాల తుది సరిహద్దులు ఇంకా ఖరారు కావాల్సి ఉంది. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు అవుతుంది. ఆ కమిషన్ సిఫార్సుల తర్వాతే తుది చిత్రం బయటకు వస్తుంది.

ఆయిల్ పామ్ రైతుల ఆశలు నేటి భేటీ పైనే

భారీ ఆశలు పెట్టుకున్నారు. గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అశ్వారావుపేట, ధమ్మపేట, సత్తుపల్లి ప్రాంతాలకే పరిమితమైన ఈ సాగు, నేడు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాలకు విస్తరించింది. ఒకప్పుడు కొద్దిమంది రైతులు మాత్రమే సాగు చేసిన ఆయిల్ పామ్, ఇప్పుడు వేలాది మంది రైతుల జీవనాధారంగా మారింది. ఈ క్రమంలో నేడు జరగనున్న భేటీ రైతుల భవిష్యత్తును నిర్ణయించే కీలక సమావేశంగా మారింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి రైతు ప్రతినిధులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు.

ఈ సమావేశంలో కేవలం పాత జిల్లాలకే పరిమితం కాకుండా, కొత్తగా సాగు చేపట్టిన అన్ని జిల్లాల రిజిస్టర్డ్ రైతు సంఘాల ప్రతినిధులకు మాట్లాడే అవకాశం కల్పిస్తేనే క్షేత్రస్థాయి కష్టాలు ప్రభుత్వం దృష్టికి వెళ్తాయని సాగుదారులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి జిల్లాలో సమస్యలు వేరు వేరుగా ఉన్నాయి. ఎక్కడో కొన్ని చోట్ల ఫ్యాక్టరీల సమస్య, మరికొన్ని చోట్ల ధరల సమస్య, మరికొన్ని చోట్ల ఎరువుల సమస్య, మరికొన్ని చోట్ల రవాణా సమస్య ఉంది. అన్ని జిల్లాల రైతులను వినకుండా తీసుకునే నిర్ణయం పూర్తి స్థాయిలో ఫలితాన్ని ఇవ్వదని రైతులు చెబుతున్నారు. మరోవైపు సమావేశానికి ఎవరు హాజరు కావాలనే విషయంపై రైతు సంఘాల్లో భిన్న స్వరాలు వినిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కొన్ని సంఘాలు తామే ప్రాతినిధ్యం వహిస్తామని చెబుతుంటే, మరికొన్ని సంఘాలు అందరికీ అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే ఎవరు హాజరైనా, రైతుల సమస్యలే ప్రధాన అజెండా కావాలని సాధారణ రైతులు కోరుకుంటున్నారు. ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర దక్కాలంటే గెలల ధర నిర్ణయంలో కీలకమైన ఓఈఆర్ లెక్కింపు అత్యంత పారదర్శకంగా జరగాలని సాగుదారులు కోరుతున్నారు. ఓఈఆర్ అంటే ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్. గెలల నుంచి ఎంత శాతం నూనె వస్తుందనే దానిపైనే రైతుకు వచ్చే ధర ఆధారపడి ఉంటుంది. ఈ లెక్కింపులో ఫ్యాక్టరీలు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయని, రైతులకు నష్టం జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీకి వెళ్లిన గెలలకు ఎంత ఓఈఆర్ వచ్చిందో రైతుకు తెలియడం లేదని, ఫ్యాక్టరీ చెప్పిందే వేదంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఓఈఆర్ లెక్కింపును పూర్తిగా పారదర్శకంగా, రైతుల సమక్షంలోనే చేయాలని, ప్రతి నెలా ఓఈఆర్ వివరాలను బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఓఈఆర్‌లో ఒక్క శాతం తేడా వచ్చినా రైతుకు వేల రూపాయల నష్టం వస్తుందని, అందుకే ఇందులో ఎలాంటి మోసాలకు తావు ఉండకూడదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

ప్రస్తుతం అమలులో ఉన్న 75:25 ఆదాయ వాటా స్థానంలో 80:20 ఫార్ములాను అమలు చేసి రైతులకు అదనపు లబ్ధి చేకూర్చాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం రైతుకు 75 శాతం, ఫ్యాక్టరీకి 25 శాతం వాటా ఉంటే, దానిని రైతుకు 80 శాతం, ఫ్యాక్టరీకి 20 శాతంగా మార్చాలని కోరుతున్నారు. దీని వల్ల ప్రతి టన్ను గెలలపైనా రైతుకు అదనపు ఆదాయం వస్తుందని, సాగు ఖర్చులు పెరిగిపోతున్న ఈ రోజుల్లో ఇది ఎంతో అవసరమని రైతులు చెబుతున్నారు. ఎరువుల ధరలు, కూలీల ఖర్చులు, రవాణా ఖర్చులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, కానీ గెలల ధర మాత్రం అదే స్థాయిలో పెరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 80:20 ఫార్ములా అమలైతే రైతు కుటుంబాలకు కొంత ఊరట లభిస్తుందని వారు ఆశిస్తున్నారు. రైతుల అంగీకారం లేకుండా నారాయణపేట జిల్లా జోన్‌ను ప్రభుత్వ సంస్థ అయిన టీజీ ఆయిల్‌ఫెడ్ నుంచి ప్రైవేటు కంపెనీకి అప్పగించడంపై సాగుదారుల్లో నెలల తరబడి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభుత్వ సంస్థ ఉంటే రైతులకు భరోసా ఉంటుందని, ప్రైవేటు సంస్థలు లాభాల కోసమే చూస్తాయని, రైతులను పట్టించుకోవని రైతులు ఆందోళన చెందుతున్నారు. నారాయణపేట రైతులు ఎన్నో ఏళ్లుగా ఆయిల్‌ఫెడ్‌తోనే సాగు చేస్తున్నారని, ఇప్పుడు హఠాత్తుగా ప్రైవేటు సంస్థకు అప్పగించడం వల్ల తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు చెబుతున్నారు. ప్రైవేటు సంస్థల ఏకపక్ష వైఖరికి అడ్డుకట్ట వేసి, నారాయణపేట రైతులకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలని కోరుతున్నారు. ఈ అంశంపై నేటి సమావేశంలో మంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి పామాయిల్ గెలలు తెలంగాణ ఫ్యాక్టరీలకు అక్రమంగా రాకుండా సరిహద్దుల్లో కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా స్థానిక రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. ఏపీ నుంచి గెలలు వస్తుండటంతో తెలంగాణ ఫ్యాక్టరీల్లో స్థానిక రైతుల గెలలకు స్థానం దొరకడం లేదని, ధరలు కూడా పడిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాల రైతులు ఈ సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు కఠినతరం చేయాలని, అక్రమ గెలలు తీసుకువచ్చే వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. గెలలు ఫ్యాక్టరీకి తీసుకువచ్చిన వెంటనే ప్రాసెసింగ్ జరిగేలా ఫ్యాక్టరీలు ఒక్కరోజు కూడా బంద్ కాకుండా నిరంతరాయంగా నడిపించాలని, రాష్ట్రవ్యాప్తంగా నమోదు కాని నకిలీ ఎరువుల విక్రయాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. గెలలు ఆలస్యమైతే బరువు తగ్గి, నూనె శాతం తగ్గి రైతుకు నష్టం వస్తుందని, అందుకే ఫ్యాక్టరీలు నిరంతరం నడవాలని చెబుతున్నారు. అలాగే నకిలీ ఎరువుల వల్ల పంట దిగుబడి తగ్గి, చెట్లు దెబ్బతింటున్నాయని, దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మొత్తంగా నేటి సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యలన్నింటిపై స్పష్టమైన హామీ ఇస్తారని, రైతులకు భరోసా కల్పిస్తారని 17 జిల్లాల ఆయిల్ పామ్ రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ సమావేశం రైతులకు కేవలం మాటలతో కాకుండా, చేతలతో ఫలితాన్నిచ్చే సమావేశంగా మారాలని, ఆయిల్ పామ్ రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని సాగుదారులు ఆకాంక్షిస్తున్నారు.

బాల్యానికి పెళ్లి బంధం వద్దు..

బాల్యం అనేది ప్రతి చిన్నారి జీవితంలో ఎంతో విలువైన దశ అని డాక్టర్ శ్రీ వాణి తెలిపారు. ఈ వయస్సులో పిల్లలు చదువుకోవాలి, ఆటపాటలతో ఆనందంగా గడపాలి, తమ కలలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయాలి. పుస్తకాలు పట్టుకోవాల్సిన చేతులతో వంట పాత్రలు పట్టుకోవడం, స్కూల్ బ్యాగ్ మోయాల్సిన వయస్సులో కుటుంబ బాధ్యతలు మోయడం ఏ చిన్నారికీ న్యాయం కాదని ఆమె అన్నారు. కానీ కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగించే అంశమని, వైద్యురాలిగా తాను ఎన్నో సందర్భాల్లో దీని పరిణామాలను ప్రత్యక్షంగా చూశానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

చిన్న వయస్సులోనే వివాహ బంధంలోకి నెట్టబడటం వల్ల బాలికల విద్యకు ఆటంకం కలగడమే కాకుండా, వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని డాక్టర్ శ్రీ వాణి హెచ్చరించారు. బాలిక శరీరం ఇంకా పూర్తిగా ఎదగక ముందే గర్భధారణ వస్తే, రక్తహీనత, అధిక రక్తపోటు, ప్రసవ సమయంలో తీవ్ర ఇబ్బందులు, ప్రసవం తర్వాత రక్తస్రావం వంటి ప్రాణాంతక సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమె తెలిపారు. చిన్న వయస్సులో తల్లి అయిన బాలికల్లో పుట్టే బిడ్డలు తక్కువ బరువుతో పుట్టడం, పోషకాహార లోపంతో బాధపడటం, చిన్న వయస్సులోనే మరణించడం వంటి ప్రమాదాలు ఎక్కువని ఆమె వివరించారు. బాల్య వివాహం వల్ల తల్లీ, బిడ్డ ఇద్దరి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఆమె స్పష్టం చేశారు.

బాల్య వివాహాలు బాలికల స్వేచ్ఛను, ఆత్మవిశ్వాసాన్ని, వ్యక్తిగత ఎదుగుదలను దెబ్బతీస్తాయని డాక్టర్ శ్రీ వాణి అన్నారు. చిన్న వయస్సులో కుటుంబ బాధ్యతలు మోయాల్సి రావడంతో వారి విద్యాభ్యాసం మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉందని, దానివల్ల వారు మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలకు గురవుతున్నారని ఆమె తెలిపారు. తన వద్దకు వచ్చే చాలా మంది చిన్న వయస్సులో పెళ్లి అయిన బాలికలు భయంతో, బాధతో, ఏమీ చెప్పుకోలేని స్థితిలో ఉంటున్నారని, వారికి సరైన వైద్య సలహా, మానసిక ధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.

ముఖ్యంగా పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక మూఢనమ్మకాలు, అవగాహన లోపం వంటి కారణాలు బాల్య వివాహాలకు దారితీస్తున్నాయని డాక్టర్ శ్రీ వాణి అన్నారు. ఆడపిల్ల భారమని భావించడం, చిన్న వయస్సులోనే పెళ్లి చేస్తే బాధ్యత తీరిపోతుందనే అపోహ, కట్నం భారం తగ్గుతుందనే ఆలోచన ఇప్పటికీ కొన్ని కుటుంబాల్లో ఉండటం బాధాకరమని ఆమె అన్నారు. అయితే బాలికను భారంగా కాకుండా, కుటుంబానికి, సమాజానికి ఆస్తిగా భావించినప్పుడే నిజమైన మార్పు వస్తుందని ఆమె చెప్పారు. చదువుకున్న ఆడపిల్ల తన ఆరోగ్యం గురించి, తన పిల్లల ఆరోగ్యం గురించి సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతుందని, ఆమె కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె వివరించారు. బాల్య వివాహాల నివారణకు సమాజం బాధ్యత తీసుకోవాలని డాక్టర్ శ్రీ వాణి పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం కంటే ఉన్నత విద్యను అందించి, స్వతంత్రంగా జీవించే అవకాశాలను కల్పించాలని ఆమె కోరారు. ఆడపిల్లకు విద్య ఇవ్వడం అంటే ఆమెకు జీవితాంతం అండగా నిలిచే ఆస్తిని ఇవ్వడమేనని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు బాల్య వివాహాలపై గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం చాలా అవసరమని ఆమె అన్నారు. భారతదేశంలో బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 అమల్లో ఉంది. ఈ చట్టం ప్రకారం బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం నిషేధం. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించి వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని డాక్టర్ శ్రీ వాణి గుర్తు చేశారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కు, లేదా పోలీసులకు, జిల్లా బాలల పరిరక్షణ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. ప్రతి బాలికకు చదువుకునే హక్కు ఉందని, తన జీవితంపై నిర్ణయం తీసుకునే హక్కు ఉందని, తన కలలను నిజం చేసుకునే అవకాశం ఉందని డాక్టర్ శ్రీమతి శ్రీ వాణి అన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, కుటుంబాలు, సమాజం, ప్రజాప్రతినిధులు, వైద్యులు ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. బాల్య వివాహాలకు స్వస్తి పలుకుదాం, బాలికల విద్యకు బాటలు వేద్దాం, సమాన హక్కులతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం. బాలిక చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఆడపిల్లను చదివిద్దాం, ఆమె కలలకు రెక్కలు తొడుగుదాం.

డీలిమిటేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర:



దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అమలు గడువు మార్పు బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 3 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల కోసం ఇవాళ సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఈ చారిత్రక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సేవా తీర్థలో మధ్యాహ్నం 1 గంటకు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ బిల్లుకు సంబంధించిన సవరణలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలోనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఎజెండా, బిల్లు స్వరూపంపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది.

కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన సవరించిన ప్రతిపాదన ప్రకారం, లోక్‌సభలోని అన్ని రాష్ట్రాల సీట్లను ఏకరీతిలో 50 శాతం పెంచనున్నారు. ప్రస్తుతం 543 స్థానాలు ఉన్న లోక్‌సభ బలం 50 శాతం పెరిగి 810 కి పైగా చేరుకోనుంది. రాజ్యాంగంలో లోక్‌సభ గరిష్ఠ బలాన్ని 550 నుంచి 850 కు పెంచే ప్రతిపాదన కూడా ఇందులో ఉంది. అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, రాష్ట్రాల మధ్య ప్రస్తుత ప్రాతినిధ్య నిష్పత్తిని 2051 వరకు అలాగే కొనసాగించాలని నిర్ణయించారు. అంటే ఏ రాష్ట్రం కూడా తన వాటాను కోల్పోదు, అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్లు పెరుగుతాయి. చిన్న రాష్ట్రం అయినా, పెద్ద రాష్ట్రం అయినా అందరికీ ఒకే ఫార్ములా వర్తిస్తుంది. ఇదే ఈ కొత్త బిల్లుకు అత్యంత బలమైన అంశంగా ప్రభుత్వం చెబుతోంది.

గతంలో ఏప్రిల్ నెలలో ప్రభుత్వం ఇదే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు అది ఆమోదం పొందలేకపోయింది. రాజ్యాంగ సవరణకు అవసరమైన ప్రత్యేక మెజారిటీ లభించకపోవడంతో బిల్లు వీగిపోయింది. ఆ సమయంలో దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. జనాభా లెక్కల ఆధారంగా సీట్లను మళ్లీ పంపిణీ చేస్తే, జనాభా నియంత్రణలో విజయం సాధించిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, ఉత్తరాది రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ కోసం ఎన్నో ఏళ్లు కష్టపడిన తమకు శిక్ష వేసినట్టు అవుతుందని దక్షిణాది ముఖ్యమంత్రులు, ప్రాంతీయ పార్టీలు గట్టిగా వాదించాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఇప్పుడు అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన కొత్త ఫార్ములాను తీసుకువచ్చింది. జనాభా ఆధారంగా కాకుండా, ప్రతి రాష్ట్రానికి 50 శాతం సమాన పెంపు ఇవ్వడం ద్వారా ఈ వివాదానికి తెరదించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది దక్షిణాది రాష్ట్రాల భయాలను తొలగిస్తుందని కేంద్రం ఆశిస్తోంది.

ఈ బిల్లు మహిళా రిజర్వేషన్ అమలుతో నేరుగా ముడిపడి ఉంది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నది ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్. 2023లో నారీ శక్తి వందన్ అధినియమ్ పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ, డీలిమిటేషన్ పూర్తయిన తర్వాతే అది అమల్లోకి వస్తుందని షరతు పెట్టారు. అందుకే డీలిమిటేషన్ పూర్తయ్యే వరకు మహిళా రిజర్వేషన్ అమలు కాలేదు. ఇప్పుడు కొత్త బిల్లు ఆమోదం పొందితే, డీలిమిటేషన్ ప్రక్రియ వేగవంతం అయ్యి, మహిళా రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమం అవుతుంది. దీనివల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం లభిస్తుంది. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు మహిళల భాగస్వామ్యం పెరుగుతుంది. మహిళా నాయకత్వం ముందుకు రావడానికి ఇది పెద్ద అవకాశం అవుతుంది.

నవంబర్ 30న లోక్‌సభ, డిసెంబర్ 2న రాజ్యసభ సమావేశం కానున్నాయి. డిసెంబర్ 3 వరకు ఈ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయి. ఇది వర్షాకాల సమావేశాల పొడిగింపుగానే భావిస్తున్నారు. ఆగస్టు 13న వాయిదా పడిన వర్షాకాల సమావేశాలు ప్రోరోగ్ కాకపోవడంతో, తక్కువ నోటీసుతోనే పార్లమెంట్‌ను తిరిగి సమావేశపరచడం సాధ్యమైంది. ఈ సమావేశాల్లోనే సవరించిన బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు ఇప్పటికే చాలా ముఖ్యమైన వ్యవహారాలు రాబోతున్నాయని సంకేతాలు ఇచ్చారు. అధికార బీజేపీ, మిత్రపక్షమైన శివసేన వంటి పార్టీలు తమ ఎంపీలందరూ తప్పనిసరిగా హాజరు కావాలని విప్ జారీ చేసినట్టు సమాచారం. ప్రతి ఓటు కీలకం కావడంతో అధికార, ప్రతిపక్షాలు రెండూ తమ సభ్యులను ఢిల్లీకి రప్పిస్తున్నాయి.

అయితే ఈ బిల్లు ఆమోదం పొందడం అంత సులభం కాదు. ఇది రాజ్యాంగ సవరణ బిల్లు కావడంతో, ఉభయ సభల్లోనూ ప్రత్యేక మెజారిటీ అవసరం. అంటే సభలో హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల మద్దతు, అలాగే సభ మొత్తం సభ్యుల్లో మెజారిటీ మద్దతు అవసరం. ప్రస్తుతం అధికార ఎన్డీఏ కూటమికి సొంతంగా ఆ సంఖ్య లేదు. అందుకే ప్రతిపక్ష పార్టీల మద్దతు కీలకం కానుంది. డీఎంకే, ఎన్సీపీ, బీఆర్ఎస్ వంటి పార్టీలు కొత్త ప్రతిపాదనకు మద్దతు ఇచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఇండియా కూటమి వ్యతిరేకిస్తోందని, శనివారం సమావేశమై వ్యూహం రచించనుందని సమాచారం. ప్రతిపక్షాలు డీలిమిటేషన్ ప్రక్రియలో పారదర్శకత, మహిళా కోటాను జనాభా లెక్కలతో ముడిపెట్టకుండా అమలు చేయడం వంటి అంశాలపై స్పష్టమైన హామీలు కోరుతున్నాయి.

డీలిమిటేషన్ అంటే ఏమిటి? లోక్‌సభ, శాసనసభ నియోజకవర్గాల సరిహద్దులను మళ్లీ గీయడం, సీట్లను పునఃపంపిణీ చేయడం. జనాభా పెరుగుదల, మార్పులకు అనుగుణంగా నియోజకవర్గాలను హేతుబద్ధం చేయడం దీని లక్ష్యం. 1971 జనాభా లెక్కల ఆధారంగా ఇప్పటివరకు సీట్ల పంపిణీ కొనసాగుతోంది. ఇప్పుడు



బువ్వ కోసం అవ్వ ఒంటరి పోరాటం..!

- పండువయసులో కన్నపేగు కరుణించలేదు..!
- 3ఏళ్లుగా న్యాయం కోసం అధికారుల చుట్టూ గిరిప్రదక్షిణ..!
- చివరికి పంచాయతీ మెట్లు ఎక్కిన 97 ఏళ్ల వృద్ధురాలు..!
- పస్తులుంటున్న పండుటాకు కన్నీటి గాధ పై
"విజన్ ఆంధ్ర" ప్రత్యేక కథనం..!.



హైదరాబాద్ డెస్క్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల జిల్లా పొలస గ్రామానికి చెందిన నరసవ్వ అనే 97 ఏళ్ల వృద్ధురాలు.. తన ముగ్గురు కొడుకులు ఆస్తులు తీసుకొని ఆరు సంవత్సరాలుగా తనను పట్టించుకోవడం లేదని కన్నీటిపర్యం తమవుతున్నారు. కనీసం తిండి కూడా పెట్టకుండా వదిలేశారని, తనకు న్యాయం చేయాలంటూ గత మూడేళ్లుగా ప్రభుత్వ అధికారులు, పోలీసుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలలుగా గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతూ తన గోడును వెళ్లబోసుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా తన రెండో కుమారుడు, కోడలు తరచూ తనను కొడుతున్నారని, పెద్ద మనవడు ముఖంపై కొట్టి దంతాలు విరగ్గొట్టాడని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వారానికి కేవలం రెండుసార్లు మాత్రమే కూతురు ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నానని, మిగిలిన రోజుల్లో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఆకలితోనే ఎక్కడ చనిపోతానోనని భయంగా ఉందంటూ తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఆస్తులు తీసుకున్న కొడుకులే కన్నతల్లిని పట్టించుకోకపోవడం ఎంతటి దారుణమో ఈ ఘటన అద్దం పడుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి 97 ఏళ్ల వృద్ధురాలు నరసవ్వకు తక్షణ ఆహారం, రక్షణ కల్పించడంతో పాటు ఆమెకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములు, కాలువల కబ్జాపై రియల్ మాఫియా కన్ను..!

- భూ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటున్న రైతులు...!





జగిత్యాల బ్యూరో, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూములు, సాగునీటి కాలువల ఆక్రమణలపై గ్రామస్తులు, రైతులు ఆందోళనకు దిగారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజకీయ అండదండలతో ప్రభుత్వ భూములు, కాలువలను ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఏళ్ల తరబడి ఉన్న వాగు ప్రవాహాన్ని సైతం దారి మళ్లించడంతో పాటు, వ్యవసాయానికి అందాల్సిన సాగునీటిని ఇతర మార్గాలకు మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, రైతులు ఒక్కచోట చేరి అక్రమంగా మళ్లించిన కాలువను తిరిగి పూర్తి చేసే పనులు చేపట్టి నిరసన తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు, కాలువల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి, వాగు పాత ప్రవాహ మార్గాన్ని పునరుద్ధరించి, తమ పంట పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్ర డీ.జీ.పీ కి ఘన స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ







నిజామాబాద్, నవంబర్ 27 :(విజన్ ఆంధ్ర) రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీ.వీ.ఆనంద్ శుక్రవారం సాయంత్రం నిజామాబాద్ పర్యటనకు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న డీజీపీని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఇతర అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కొద్దిసేపు ఆయనతో భేటీ అయ్యారు. అంతకు ముందు డీజీపీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. డీజీపీ వెంట తెలంగాణ రాష్ట్ర ఐజీపీ (స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్, పి&ఎల్) డాక్టర్ గజరావు భూపాల్, మల్టీ జోన్ ఐ.జీ.పీ కార్తికేయ, అదనపు డీసీపీ శుభం నగ్రాలే తదితరులు ఉన్నారు.

మన్సాన్పల్లిలో పడకేసిన పారిశుధ్యం..!

- ఆరు నెలలు గడవకముందే పగిలిన సీసీ రోడ్లు..
- డ్రైనేజీల్లో దుర్వాసన!
- నీటి తొట్టిలో నాచు.. ట్యాంకు నిండినా వృథాగా పోతున్న తాగునీరు!
- ప్రభుత్వ పాఠశాల చుట్టూ పిచ్చిమొక్కలు..
- మురుగుతో విద్యార్థులకు ఇబ్బందులు!



కొండాపూర్ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన పాలకవర్గం, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో మన్సాన్పల్లి గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఆరు నెలలు గడవకముందే సీసీ రోడ్లు పగుళ్లకు గురికావడం, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లడం, పశువులు తాగే నీటి తొట్టిలో నాచు పేరుకుపోవడం వంటి సమస్యలు గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లోనూ పరిశుభ్రత కొరవడటంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.

ఆరు నెలలకే పగుళ్లకు గురైన సీసీ రోడ్లు!

గ్రామంలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లు ఆరు నెలలు గడవకముందే పగుళ్లకు గురికావడం నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజాధనంతో నిర్మించిన రోడ్లు కొద్ది కాలానికే దెబ్బతింటే వాటి నాణ్యతను ఎవరు పరిశీలించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణ నాణ్యతను పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డ్రైనేజీల్లో మురుగు.. గ్రామస్తులకు దుర్వాసన కష్టాలు

గ్రామంలోని డ్రైనేజీలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన గ్రామ పంచాయతీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పశువుల నీటి తొట్టిలో నాచు.. మూడు నెలలుగా శుభ్రత కరువు!

పశువులు తాగేందుకు ఏర్పాటు చేసిన నీటి తొట్టిలో నాచు పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. మూడు నెలలైనా తొట్టిని శుభ్రం చేయకుండా వదిలేయడంతో పశువులకు తాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి తొట్టిని వెంటనే శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.





నీటిని అదా చేయాలని ప్రభుత్వం చెబుతుంటే.. ఇక్కడ వృథాగా పారుతున్న తాగునీరు!

ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం నీటిని ఆదా చేయాలని, తాగునీటిని వృథా చేయకుండా కాపాడుకోవాలని జిల్లా, మండల అధికారులతో పాటు గ్రామ సర్పంచ్‌లకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తోంది. మరోవైపు మన్సాన్పల్లి గ్రామంలో వాటర్ ట్యాంకు నిండిపోయి తాగునీరు మోరిలోకి వృథాగా పారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రజలకు తాగునీరు అందించాల్సిన నీరు ఇలా వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నీటి వృథాను అరికట్టి, ట్యాంకు నిండిన వెంటనే సరఫరాను నిలిపివేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో పిచ్చిమొక్కల బీభత్సం!

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పాఠశాల వెనుక మురుగు కాలువలో నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో విద్యార్థులు పాఠశాలలో చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ, పాఠశాల పరిసరాల నిర్వహణపై నిర్లక్ష్యం కనిపిస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా?

మన్సాన్పల్లి గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి వృథా, పగిలిన సీసీ రోడ్లు, పాఠశాల పరిసరాల సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు డ్రైనేజీలను శుభ్రం చేయించి, నీటి తొట్టిని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, తాగునీటి వృథాను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించి, పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తు, తాగునీటి సంరక్షణపై అధికారులు ఇప్పటికైనా దృష్టి సారిస్తారా? లేక మన్సాన్పల్లి గ్రామ సమస్యలు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

తాగుదామంటే నీరే లేని పాఠశాల..!!

- విద్యార్థుల గోస ను పట్టించుకునేవారే కరువు..!
- నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారిన లింగాపూర్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల యంత్రాంగం..
- వెంటనే చిన్నారుల నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్.!







లింగాపూర్ నవంబర్ 27 (విజన్ ఆంధ్ర) : లింగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు కనీస తాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు సరిపడా మంచినీరు అందుబాటులో లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ పాఠశాల యాజమాన్యం సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల మధ్యాహ్న భోజన పథకం (వీఎవీ) కింద నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో తాగునీటి సమస్యను ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లగా, 'నేను ఎక్కడి నుంచి నీళ్లు తెచ్చి ఇవ్వగలను?' అంటూ సమాధానం ఇచ్చినట్లు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. దీంతో పాఠశాల నిర్వహణ తీరుపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు నిధులు, గ్రాంట్లు మంజూరవుతున్నప్పటికీ విద్యార్థులకు కనీస తాగునీటి సౌకర్యం ఎందుకు కల్పించలేకపోతున్నారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాలకు అందుతున్న నిధులను ఏ విధంగా వినియోగిస్తున్నారు? విద్యార్థుల ప్రాథమిక అవసరాల పట్ల యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోంది? అనే అంశాలపై విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం కూడా బాధ్యతగా గుర్తించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తాగునీటి సమస్యకు గల కారణాలను గుర్తించాలని, పాఠశాలకు మంజూరైన నిధులు, గ్రాంట్ల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుని విద్యార్థులకు వెంటనే శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బ్యాంకింగ్ సేవలు పేదలకు, రైతులకు చేరువ కావాలి

- ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,



మెదక్, నవంబర్ 27 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : రైతులు, నిరుద్యోగ యువత స్వయం సహాయక సంఘాలకు, బ్యాంకులు ఉదారంగా రుణాలు అందించాలి అని ఎంపీ, రఘునందన్ రావు కోరారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ నందు డి సి సి, డి ఎల్ ఆర్ సి సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ , లీడ్ బ్యాంకు మేనేజర్ బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంకు మేనేజర్ తో ఎంపీ, రఘునందన్ రావు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,ఆర్బిఐ ప్రతినిధి హేమలత , నాబార్డ్ డీడీఎం కృష్ణ చైతన్య , వివిధ బ్యాంకులో ఏజీఎంలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గురుకులాల్లో దాగిన క్రీడా ప్రతిభను వెలికితీస్తాం

- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు మెరవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్
- డిసెంబర్ 11 నుంచి గ్రామగ్రామాన ఖేలో ఇండియా క్రీడా ఉత్సవాలు
- తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 27, విజన్ ఆంధ్ర: గురుకుల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థి జీవితంలో అంతర్భాగమని, క్రీడల పట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తుర్కపల్లి ప్రాంగణంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల & జూనియర్ కళాశాల (నాంపల్లి & జూబ్లీహిల్స్) లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒలింపిక్ జ్యోతిని వెలిగించి జాతీయస్థాయి క్రీడాకారులకు అందించారు. అనంతరం వాలీబాల్ పోటీలను ప్రారంభించి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి వాలీబాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. మంత్రి స్వయంగా కోర్టులోకి దిగి ఆడటంతో విద్యార్థుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది.

డిసెంబర్ 11 నుంచి ఖేలో ఇండియా ఉత్సవాలు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డిసెంబర్ 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామగ్రామాన 'ఖేలో ఇండియా' క్రీడా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వబోతోందని, తెలంగాణను దేశంలోనే ప్రముఖ క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలు వందల సంఖ్యలో బంగారు పతకాలు సాధిస్తున్నాయని, మన దేశ క్రీడాకారులు కూడా ఒలింపిక్స్, ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

గురుకులాలపై ప్రత్యేక దృష్టి

గురుకుల విద్యార్థుల చదువు, శారీరక దృఢత్వం, పౌష్టికాహారంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం పెంచామని తెలిపారు. గురుకులాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు గురుకులాలకు ప్రారంభంలోనే సొంత భవనాల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించి ఉంటే నేడు నెలకు రూ.20 నుంచి రూ.30 లక్షల వరకు అద్దెల భారం పడేది కాదని అన్నారు.

కలలు కనండి - శ్రమించండి

విద్యార్థులు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సూచించినట్లుగా గొప్ప కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఆలోచనలు, తెలివితేటలు ఎవరి సొత్తు కాదని, ప్రతి విద్యార్థి పరిశోధనాత్మక ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశ జీవితంలో మళ్లీ తిరిగిరాదని, ఈ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి గర్వకారణంగా నిలిచేలా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశ యువత చదువుతో పాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని, జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషలు నేర్చుకోవడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడల్లో విద్యార్థులు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే చదువుతో పాటు డీఎస్పీ వంటి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు కూడా ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలోని జ్యోతిబా ఫూలే గురుకులాల్లో సుమారు 1.70 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో అప్పగించిన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులపై ఉందన్నారు. 'ఆచార్య దేవోభవ' స్ఫూర్తితో ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని విద్యార్థులకు పంచుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి సైదులు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీషా రెడ్డి, వజ్రేష్ యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.